
# విశ్వాసమందు స్థిరపడిన సంఘము

"గనుక సంఘములు విశ్వాసమందు స్థిరపడి, అనుదినము లెక్కకు విస్తరించుచుండెను" అ.కా. 16:5

**- కైత్ పైపర్**






## క్రైస్తవులందరి కొరకు మౌలిక బైబిలు అధ్యయనాలు


### బైబిలు క్రైస్తవ్యంయొక్క మౌలిక సూత్రాలు నీకెంత బాగా తెలుసు?

"మన ప్రభువును రక్షకుడునైన యేసు క్రీస్తు అనుగ్రహించు కృపయందును జ్ఞానమందును అభివృద్ధి పొందుడి" (2 పేతురు 3:18).

"క్రొత్తగా జన్మించిన శిశువులను పోలినవారై, నిర్మలమైన వాక్యమను పాలవలన రక్షణ విషయములో ఎదుగు నిమిత్తము, ఆ పాలను అపేక్షించుడి" (1 పేతురు 2:2).









**ఆనందము, దీవెన రహస్యము**

**మొదట యేసు** (ఆయన మహిమార్థము)

**తరువాత ఇతరులు** (రక్షణ పొందాలని)

**చివరిగా నీవు** (బలమైన క్రైస్తవుడవు)




**రక్షింపబడినప్పుడు దేవుడు ఐ ని ఓ గా మార్చాలని కోరుచున్నాడు**

**పాపం దేవుని కుమారునిచే తీసుకోబడినప్పుడు మాత్రమే ఐ ఓ గా మారుతుంది.**

**ఇది క్రీస్తులో విజయం**

# (Sin - Son)

# ఈ పుస్తకం యొక్క గురి

1. బైబిలు ప్రాథమిక సత్యాలలోను, క్రైస్తవజీవన విధానంలోను నూతన క్రైస్తవులు స్థిరపడుటకు,
2. చాలా ఏండ్లుగా క్రైస్తవులైయుండి కూడా వీటిలో కొన్ని సత్యాలను ఎరుగక యున్న వారికి,
3. బైబిలులో స్థిరపడుటకు నూతన క్రైస్తవులకు సహాయపడాలని కోరుకునే వృద్ధ క్రైస్తవులకు. సరళమైనది అయినా, గూఢమైన బైబిలు సత్యాలను నేర్చుకొని, అన్వయించుకొని, బోధించుటకు సిద్ధంగా ఉండేలా ప్రజలను స్థిరపరచుటకు సరిపోయే విధంగా ఈ పుస్తకాన్ని రూపొందించడం జరిగింది.

జీవిత విషయాలన్నింటిని దేవుడెలా ఆలోచిస్తాడో ప్రజలు కూడా అలాగే ఆలోచించుటకు సహాయపడుటే ఈ పుస్తకంయొక్క గురి.

మీకు విస్తృతమైన బైబిలు అధ్యయనాలు కావాలంటే, కైత్ పైపర్ లిఖించిన **"answers"** అనే గ్రంథాన్ని పొందండి. ఈ గ్రంథం కావలసిన వారు, కైత్ పైపర్, పోస్ట్‌బాక్స్ 118, చెర్రీబ్రూక్, యన్‌యస్ డబ్లు, ఆస్ట్రేలియా, 2126, ఫోన్ 612-9875-4324. ఫాక్స్ 02-9980-7830

**website,www.answerbook.org: e- mail: piperkeith@yahoo.com.au**

అనువాదం : **డా॥ దేవకుమార్ సరిపెల్లి**

**ఈ పుస్తకం ప్రతుల కొరకు సంప్రదించాల్సిన చిరునామా :**

**గుడ్‌న్యూస్ బైబిల్ ట్రైనింగ్ కాలేజి,**

పోస్ట్‌బాక్స్ నెం. 1684, సికింద్రాబాద్ - 500 003

ఫోన్ : 040-27717973

## విషయ సూచిక

1. రక్షణ నిశ్చయత........1
2. విశ్వాసి భద్రత........3
3. యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొనుము........5
4. ఏడు కాలాల విభజనలు........6
5. క్రీస్తును రక్షకునిగా అంగీకరించిన యెడల దేవుడు మనకేమిస్తాడు?........6
6. సంఘము........8
7. నీకు తెలిసిన పాపాలన్నింటిని వెంటనే దేవునితో ఒప్పుకొనుము........10
8. బైబిలు పఠనం: దేవుని వాక్యాన్ని పఠించుటకు కారణాలు........11
9. క్రీస్తులో మన స్వీకృతం........11
10. ప్రార్థన........12
11. దేవుని స్వభావం: దేవుడెలా ఉంటాడు?........15
12. క్రైస్తవులు ఎందుకు ఆత్మలను సంపాదించాలి?........18
13. బహుమానాలు........20
14. బాప్తిస్మము........22
15. దైవికంగా బిడ్డలను పెంచుటకు 20 ఉద్దేశాలు........25
16. పరలోక రాజ్యం........26
17. దేవ దూతలు........29
18. శోధనలు........34
19. క్రైస్తవులపట్ల సాతాను వ్యతిరేకత........36
చార్ట్: పాత నిబంధన చారిత్రాత్మక నేపథ్యం
20. ప్రశ్నార్థకమైన నాలుగు అంశాలు........39
21. క్రీస్తు న్యాయ పీఠం: అది మన ప్రవర్తనను ఎలా మార్చగలదు?........43
22. మార్గదర్శకత: దేవుని చిత్తాన్ని ఎలా కనుక్కోవాలి?........46
23. పరిశుద్ధాత్మతో నింపబడుతూ ఉండాలి........49
24. కృపలో ఎదగాలి........55
25. లిబర్టి బాప్టిస్టు సంఘంయొక్క (స్వతంత్ర) విశ్వాస ప్రమాణ సూత్రం........62
26. యోహాను సువార్తలో క్రీస్తును గురించిన అధ్యయనాలు........71

ప్రశ్న 1: వీటిలో ఏ విషయాలు నీ కిష్టమైనవి?........................................

........................................

ప్రశ్న 2: రాబోవు రోజుల్లో మనం కలిసి వాటిని గురించి మాట్లాడుకొనుటకు సాధ్యమవుతుందా?

........................................

........................................

ప్రశ్న 3: ఎప్పుడు నీకు వీలవుతుంది?........................................

# 1. రక్షణ నిశ్చయత

పరలోకం వెళ్తామని మరియు ఆయన నిరంతర ప్రేమను, సన్నిధిని కలిగి వుంటామనే నిశ్చయత ప్రజలు కలిగి వుండాలని దేవుడు కోరుతున్నాడు. మన మరణానంతరం మన ప్రియులతో తిరిగి ఏకమవుతామని నిశ్చయంగా తెలుసుకొనుట మానవుని గొప్ప అవసరతలలో ఒకటి.

నిరీక్షణలేని ఇతరులవలె మనం "దుఃఖించుట" దేవునికి ఇష్టం ఉండదు. నిశ్చయత కలిగించే ముఖ్య వచనాలేవనగా:

i) "తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమునందు విశ్వాసముంచిన వారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను" (యోహాను 1:12)

ప్రశ్న: యేసు క్రీస్తును రక్షకునిగా స్వీకరిస్తే మనమేమవుతాము? -------------------------

ii) "ప్రభువు నామమునుబట్టి ప్రార్థన చేయువాడెవడో వాడు రక్షింపబడును" (రోమా 10:13).

ప్రశ్న: పాపాలనుండి రక్షించమని మనం యేసుక్రీస్తు ప్రభువుకు మొఱ్ఱపెడితే, మనకియ్యబడే వాగ్దానమేది? ....................................................................................................

iii) "ఆ సాక్ష్యమేమనగా - దేవుడు మనకు నిత్య జీవమును దయచేసెను; ఈ జీవము ఆయన కుమారునియందున్నది. దేవుని కుమారుని అంగీకరించువాడు జీవముగలవాడు; దేవుని కుమారుని అంగీకరింపనివాడు జీవము లేనివాడే. . . మీరు నిత్య జీవముగల వారని తెలిసికొనునట్లు . . . (1 యోహాను 5:11-13).

iv) అందుకు యేసు, "నీవు దేవుని వరమును, నాకు దాహమునకిమ్మని నిన్ను అడుగుచున్నవాడెవడో అదియు ఎరిగియుంటే నీవు ఆయనను అడుగుదువు, ఆయన నీకు జీవజలమిచ్చును" (యోహాను 4:10).

ప్రశ్న: నిత్య జీవాన్ని పొందుటకు మనం తెలిసికోవలసిన రెండు విషయాలేవి?

..........................................................................................................................

ప్రశ్న: నిత్య జీవాన్ని మనమెలా పొందగలం?.....................................................................

v) "నా యొద్దకు వచ్చువానిని నేనెంతమాత్రమును బయటికి త్రోసివేయను" (యోహాను 6:37).

ప్రశ్న: రక్షణ కొరకు తన యొద్దకు వచ్చు వారికి యేసు ఇచ్చిన వాగ్దానమేది? .........................

vi) "దప్పిగొనిన వానిని రానిమ్ము; ఇచ్ఛయించు వానిని జీవజలమును ఉచితముగా పుచ్చుకొననిమ్ము" (ప్రకటన 22:17).

vii) "భూదిగంత నివాసులారా, నా వైపు చూచి రక్షణపొందుడి.." (యెషయా 45:22).

అరణ్యములో పాముకాటుకు గురైన ఇశ్రాయేలీయులు ఎత్తబడిన ఇత్తడి సర్పాన్ని చూచుట ద్వారా బాగైనంత తేలికైనది రక్షింపబడుట (సంఖ్యా 21:5-9). ఇది రక్షించుమని పాపులు క్రీస్తును వేడుకొనుటకు (యోహాను 3:14, 15) మరియు తిరిగి జన్మించుటకు (యోహాను 3:3) సాదృశ్యంగా ఉన్నది.

viii) మనము దేవుని పిల్లలమని పిలువబడునట్లు తండ్రి మనకెట్టి ప్రేమ ననుగ్రహించెనో చూడుడి; మనము దేవుని పిల్లలమే, ఈ హేతువుచేత లోకము మనలను ఎరుగదు, ఏలయనగా అది ఆయనను ఎరుగలేదు. ప్రియులారా, యిప్పుడు మనము దేవుని పిల్లలమై యున్నాము. మనమిక ఏమవుదుమో అది ఇంక ప్రత్యక్షపరచబడలేదు గాని ఆయన ప్రత్యక్షమైనప్పుడు ఆయన యున్నట్లుగానే ఆయనను చూతుము గనుక ఆయనను పోలియుందుమని యెరుగుదుము" (1 యోహాను 3:1-3).

ప్రశ్న: యేసు క్రీస్తు తిరిగి వచ్చినప్పుడు మనకేమి సంభవిస్తుంది?

..........................................................................................................................

..........................................................................................................................

ప్రశ్న: మనమేమి చేయుటకు ఇది మనలను నడిపిస్తుంది?

..........................................................................................................................

..........................................................................................................................

ix) "మనము సహోదరులను ప్రేమించుచున్నాము గనుక మరణములో నుండి జీవములోనికి దాటియున్నామని యెరుగుదుము. ప్రేమలేనివాడు మరణమందు నిలిచియున్నాడు" (1 యోహాను 3:14).

ప్రశ్న: మరణంలో నుండి జీవములోనికి దాటియున్నామని మనమెలా ఎరుగుదుము?

..........................................................................................................................

..........................................................................................................................

x) "నా మాటవిని నన్ను పంపినవానియందు విశ్వాసముంచువాడు నిత్యజీవము గలవాడు; వాడు తీర్పులోనికి రాక మరణములో నుండి జీవములోనికి దాటియున్నాడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" (యోహాను 5:24).

ప్రశ్న : యేసు క్రీస్తు మాట విని, రక్షకునిగా స్వీకరించిన వారి విషయంలో ఏ మూడు విషయాలు (గతం, ప్రస్తుతం మరియు భవిష్యత్తు) సత్యమైనవి?

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

**మనం రక్షణను ఎలాగు పొందగలమో పాత నిబంధన రక్షణ చిత్రాలు చూపిస్తున్నాయి:**

i) క్రీస్తు రక్తబలి తనను రక్షిస్తుందనే **హేబేలు** నమ్మకాన్ని అతని రక్తబలి సూచిస్తుంది. దేవుడు హేబేలు అర్పణను అంగీకరించి, కయీను అర్పణను తిరస్కరించాడు (ఆది 4:1-5).

ii) ఐగుప్తులోని ఇశ్రాయేలీయులు **పస్కాపండుగ** రాత్రి నిర్దోషమైన ఒక గొఱ్ఱెపిల్లను వధించి ఆ రక్తాన్ని ద్వార బంధపు రెండు నిలువు పై కమ్మీల మీదను చల్లాలి. అలా చేయకపోతే, ప్రథమ సంలతానము మరణించును (నిర్గమ 12:1-13, 21-23). అలాగేమనలను రక్షించమని క్రీస్తును వేడుకుంటూ, మనం కూడా క్రీస్తు రక్తబలిని అన్వయించుకొంటాం.

iii) **పాము కాటుకు గురైన ఇశ్రాయేలీయులు** ఒక స్తంభంపై ఉంచబడిన ఇత్తడి సర్పాని చూచిన వెంటనే బాగుపడిరి (సంఖ్యా 21:5-9). అలాగే, ఏ పాపియైన క్రీస్తునొద్దకువచ్చి, రక్షించమని వేడుకుంటే రక్షింపబడతాడు.

## 2. విశ్వాసి భద్రత

ఎప్పుడైతే యేసుక్రీస్తును మనం రక్షకునిగా అంగీకరిస్తామో, ఆయన మనలను నిరంతరం రక్షింపబడిన వారిగా కాపాడుతాడు. గమనిక మనం రక్షింపబడుటకు నూటికి నూరు పాళ్లు ఆయనే కారణమైతే (మన సత్క్రియలద్వారాగాక లేదా మతాచారాలవలన గాక) రక్షణలో మనలను ఉంచుటకు కూడా ఆయనే బాధ్యుడు. ఈ పనిలో ఆయన ఎన్నడు విఫలం చెందడు. ఈ విషయాన్ని బోధించే వచనాలు:

i) "నేను వాటికి నిత్యజీవమునిచ్చుచున్నాను గనుక అవి ఎన్నటికిని నశింపవు" (యోహాను 10:28).

ప్రశ్న 1: "ఎన్నటికి నశింపవు" అనగా నేమి?..........................................................................

ii) "అక్షయమైనదియు, నిర్మలమైనదియు, వాడబారనిదియునైన...రక్షణ మీకు కలుగునట్లు విశ్వాసము ద్వారా దేవుని శక్తిచేత కాపాడబడు మీ కొరకు ఆ స్వాస్థ్యము పరలోకమందు భద్రపరచబడియున్నది" (1 పేతురు 1:4, 5).

ప్రశ్న 2: మనం ఎప్పటికి రక్షింపబడి ఉంటామని చెప్పుటకు 5 ముఖ్యమైన అంశాలను 1 పేతురు 1:4-5 నుండి పేర్కొనుము?

1)................................2)..................................................3).......................................

4)............................. 5)..............................................

iiii) "మరణమైనను జీవమైనను దేవదూతలైనను ప్రధానులైనను ఉన్నవియైనను రాబోవునవియైనను అధికారులైనను ఎత్తయినను లోతైనను సృష్టింపబడిన మరి ఏదైనను మన ప్రభువైన క్రీస్తుయేసునందలి దేవుని ప్రేమనుండి మనలను ఎడబాపనేరవని రూఢిగా నమ్ముచున్నాను" (రోమా 8:38, 39).

ప్రశ్న 3: రోమా 8:35లో క్రీస్తు ప్రేమనుండి (రక్షణ) మనలను ఎడబాపలేని ఏడు విషయాలేవి?

..........................................................................................................................

రక్షింపబడిన విశ్వాసి నశించాలి అంటే, అతడు క్రీస్తు ప్రేమనుండి ఎడబాసి దేవుని ఉగ్రతకు పాత్రుడు కావాలి. ఇది అసాధ్యం అని పౌలు చెబుతున్నాడు.

iv) "ప్రభువు ప్రతి దుష్కార్యమునుండి నన్ను తప్పించి తన పరలోక రాజ్యమునకు చేరునట్లు నన్ను రక్షించును" (2 తిమోతి 4:18).

v) "నిత్యజీవము అనుగ్రహింతుననునదియే ఆయన తానే మనకుచేసిన వాగ్దానము" (1 యోహాను2:25)

ప్రశ్న: యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించినవారికి దేవుడు ఇచ్చిన వాగ్దానమేమి?

..........................................................................................................................

ప్రశ్న: వాగ్దానమనగానేమి? ..........................................................................

vi) "నేను ఆయనకు అప్పగించిన దానిని రాబోవుచున్న ఆ దినము వరకు ఆయన కాపాడగలడని రూఢిగా నమ్ముకొనుచున్నాను" 2తిమోతి 1:12). ఆయన పరలోక రాజ్యంలో పౌలు తన ఆత్మ కాపుదలను క్రీస్తుకు అప్పగించాడు.

vii) "మారుమనస్సుపొందు ఒక పాపి విషయమై దేవుని దూతలయెదుట సంతోషము కలుగును" (లూకా 15:10). ఒక వేళ మనం రక్షణను పోగొట్టుకుంటే, మనం తిరిగి పరలోకంలో ప్రవేశించే వరకు దేవదూతలకు సంతోషము కలుగదు.



ప్రశ్న: ఒక పాపి పశ్చాత్తాపం చెందినప్పుడుదేవదూతలయెదుటఎందుకు సంతోషం కలుగును?

..........................................................................................................................

viii) మనకు నిత్యజీవముకలదని మనం **ఎరుగగలమని** దేవుడు ఆరుసార్లు చెబుతున్నాడు.

ఎ) "పరిశుద్ధులు లోకమునకు తీర్పు తీర్చుదురని మీరెరుగరా?... మనము దేవదూతలకు తీర్పు తీర్చుదుమని యెరుగరా?" (1 కొరింథీ 6:2,3).

బి) "మీ ప్రయాసము ప్రభువునందు వ్యర్థముకాదని యెరిగి, స్థిరులును, కదలనివారును, ప్రభువు కార్యాభివృద్ధియందు ఎప్పటికిఆసక్తిని కలిగియుండుడి" (1 కొరింథీ. 15:58). నీవు ఎవరినైన క్రీస్తునొద్దకు నడిపించినప్పుడు, రేపు ఆ వ్యక్తి రక్షణన కోల్పోయిన యెడల, మన శ్రమ వ్యర్థంకాదు. ఎందుకంటె, తప్పిపోయినప్పటికి, దేవుడు వారిని రక్షణలో కాపాడుతాడు.

సి) "ప్రభువైన యేసును లేపినవాడు యేసుతో మమ్మునుకూడలేపి, మీతో కూడ తన యెదుట నిలువబెట్టునని యెరిగి మేమును విశ్వసించుచున్నాము" (2 కొరింథీ 4:15).

డి) "నిత్యమైనదియునైన నివాసము పరలోకమందు మనకున్నదని యెరుగుదుము" (2 కొరింథీ 5:1).

ఇ) "ఆయన ప్రత్యక్షమైనప్పుడు ...ఆయనను పోలియుందుమని యెరుగుదుము" (1 యోహాను 3:2)

యఫ్) "...మీరు నిత్యజీవముగలవారని తెలిసికొనునట్లు నేను ఈ సంగతులను మీకు వ్రాయుచున్నాను" (1 యోహాను 5:13).

ప్రశ్న: మనం రక్షింపబడినట్లయితే నిశ్చయముగా మనకు తెలిసిన 4 షయాలేవి?.................

..........................................................................................................................

ix) పరలోకంలో క్రీస్తు స్వరూపంలోకి మారుటకు ముందుగా నిర్ణయించెను ( లేదా దేవుడే దానికి పూచి). దీని అర్థమేమనగా, విశ్వాసులు రక్షణ పోగొట్టుకోవడం సాధ్యం కాదు.

"ఎందుకనగా . . . దేవుడు ఎవరిని ముందుగా ఎరిగెనో, వారు తన కుమారునితో సారూప్యము గలవారవుటకు వారిని ముందుగా నిర్ణయించెను" (రోమా 8:29).

x) క్రీస్తు మన రక్షణను **కాపాడుతాడని** నిరూపించే పది విషయాలు:

1) క్రీస్తు ప్రత్యక్షంకాగానే ఆయనతో కూడా మనం ప్రత్యక్షపరచబడుదుము (కొలొ 3:4).
2) క్రీస్తు రక్తం ద్వారా... ఉగ్రతనుండి రక్షింపబడుదుము (రోమా 5:9).
3) "కృపాబాహుళ్యమును నీతి దానమును పొందువారు జీవముగలవారై ...యేలుదురు" (రోమా 5:17).
4) "చావునకులోనైన మీ శరీరములను కూడ మీలో నివసించుచున్న తన ఆత్మద్వారా జీవింపచేయును" (రోమా 8:11).
5) "మనయెడల ప్రత్యక్షము కాబోవు మహిమ" (రోమా 8:18)
6) "అంతంవరకు ఆయన మిమ్మును స్థిరపరచును" ((1 కొరింథీ. 1:18).
7) "మనము మార్పు పొందుదుము" (1కొరింథీ. 15:51).
8) "ప్రభువైన యేసును లేపినవాడు యేసుతో మమ్మును కూడా లేపి, మీతో కూడ తన యెదుట నిలువబెట్టునని యెరుగుదుము" (2 కొరింథీ. 4:15).
9)"ఆయన ప్రత్యక్షమైనప్పుడు... ఆయనను పోలియుందుము" (1 యోహాను 3:2).
10) "మనము దేవదూతలకు తీర్పుతీర్చుదుమని యెరుగుదుము" (1 కొరింథీ. 6:3).

xi) "నిన్ను ఏ మాత్రమును విడువను, నిన్ను ఎన్నడును ఎడబాయను" అని యేసు విశ్వాసులకు వాగ్దానం చేస్తున్నాడు (హెబ్రీ 13:5).

xii) విశ్వాసులు క్రీస్తు శరీరంలో సభ్యులు. "అటువలె మీరు క్రీస్తుయొక్క శరీరమైయుండి వేరువేరుగా అవయవములై యున్నారు"(1 కొరింథీ 12:27).

**ప్రశ్న 4:** తన శరీరంలో ఒక భాగాన్ని కోల్పోయేందుకు క్రీస్తు అనుమతిస్తాడా? ఎన్నటికీ అనుమతించడు!
ఆక్షేపణ: రక్షింపబడిన విశ్వాసులు తమ రక్షణ ఎక్కడికి పోదన్న ధీమాతో పాపము చేయవచ్చునా?
**జవాబు:** చేయకూడదు. ఎందువలననగా; ఎ) మనం పాపం చేస్తూపోతే దేవుడు మనలను క్రమశిక్షణలో పెడతాడు (హెబ్రీ.12:5-8). దేవునిచే శిక్షింపబడుట రక్షణ శాశ్వత్వాన్ని నిరూపిస్తుంది. "శిక్షాఫలము పొందుటకే మీరు సహించుచున్నారు. దేవుడు కుమారులనుగా మిమ్మును చూచుచున్నాడు" (హెబ్రీ 12:7).

**బి)** భౌతిక పరిణామాలు: పాపము చేయుట ద్వారా మనము ఆనందాన్ని, సంతోషాన్ని, సమాధానాన్ని, మంచి పేరును పోగొట్టుకుంటాం.

**సి)** నిత్యత్వపు పరిణామాలు: పాపము చేసినచో పరలోకంలో బహుమానాలను మనం కోల్పోతాము (కొరింథీ. 3:15). క్రీస్తు ఆమోదాన్ని మనం పొందలేము (2 కొరింథీ. 5:9). క్రీస్తు రెండవ రాకడలో మనం సిగ్గుపడాల్సి వస్తుంది (1 యోహాను 2:28).

## 3. యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొనుము

మనలను రక్షించమని క్రీస్తును ప్రార్థించినప్పుడు, సరిపోయినంత యథార్థత మనలో లేదని, అందువలన మనం రక్షింపబడలేదు అనేది మన మనస్సులో సాతాను పెట్టే అబద్ధాలలో ఒకటి. **ప్రశ్న 5:** మనలను రక్షించమని క్రీస్తును వేడుకొన్నప్పుడు నిజంగా రక్షింపబడ్డామని, మనం యథార్థంగా వున్నామని ఎలా మనకు తెలుసు? **జవాబు:**

i) మన రక్షణ వాస్తవాన్ని కనుగొనుటకు రోమా 10:9 మనకు రెండు పరీక్షలను ఇస్తుంది. అవేవనగా;
ఎ) "యేసు ప్రభువని నోటితో ఒప్పుకొని,
బి)"దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల నీవు రక్షింపబడుదువు"దేవుడు క్రీస్తును మృతులలోనుండి లేపాడని విశ్వసించినయెడల నీవు ఇప్పటికే రెండవ షరతును నెరవేర్చావు. మొదటి షరతేమనగా, "యేసు ప్రభువు అని నీ నోటితో ఒప్పుకోవాలి". యేసు క్రీస్తు ప్రభువును నా రక్షకునిగా అంగీకరించాను అని మరొకరితో చెప్పుట అని అర్థం. ఇది నీ యథార్థతను నిరూపిస్తుంది మరియు నీవు నిజంగా రక్షింపబడ్డావు. ఇలా నీవు నీ స్నేహితునితో చెప్పగలవా?

ii) మనుష్యులయెదుట క్రీస్తును మనం ఒప్పుకొనినయెడల తండ్రియైన దేవుని యెదుట క్రీస్తు మనలను ఒప్పుకొనును: "మనుష్యులయెదుట నన్ను ఒప్పుకొనువాడెవడో పరలోకమందున్న నా తండ్రి యెదుట నేను వానిని ఒప్పుకొందును. మనుష్యులయెదుట ఎవడు నన్ను ఎరుగననునో వానిని పరలోకమందున్న నా తండ్రి యెదుట నేను ఎరుగనందును" (మత్తయి 10:32, 33).

iii) మనం మనుష్యుల యెదుట క్రీస్తును ఒప్పుకుంటే, ఆయన మనలను దేవుని దూతల యెదుట ఒప్పుకొనును."నన్ను మనుష్యులయెదుట ఒప్పుకొనువాడెవడో, మనుష్యకుమారుడు దేవుని దూతల యెదుట వానిని ఒప్పుకొనును. మనుష్యులయెదుట నన్ను ఎరుగననువానిని, నేనును ఎరుగనని దేవుని దూతల యెదుట చెప్పుదును" (లూకా 12:8,9).

**ప్రశ్న:** పైన పేర్కొనబడిన 2) మరియు 3) ప్రకారం, మనం మనుష్యుల యెదుట యేసుక్రీసు రక్షకుడని ఒప్పుకుంటే మనకొరకు యేసు ఏ రెండింటిని చేస్తాడు?..........................................................
..........................................................................................................

**సవాలు:** యేసు క్రీస్తును నీ రక్షకునిగా అంగీకరించావని ఎవరికైనా చెప్పావా?
వారి పేరు.......................................................... తేదీ..............................



## 4. ఏడు కాల విభాగాలు

బైబిలును అర్థంచేసికొనుటకు, ముఖ్య సంఘటనలను సంక్షిప్తపరచి, ఎప్పుడు జరిగాయో తెలుసుకోవలసివుంది. కవరుపేజీ వెనుక భాగంలో వున్న 'యుగాలకొరకైన దేవుని ప్రణాళిక' అనే చిత్రపటంనుండి ఈ క్రింది వాటిని గమనింపుము:

1. మానవ చరిత్ర 'విభజనలు' అని పిలువబడే 7 భాగాలుగా విభజింపబడింది (ఎఫెసీ 1:10).
2. ప్రతి కాలంలోను దేవుడు మానవునికి ఒక భాధ్యతను అప్పగించాడు. మానవుడు విఫలుడయ్యాడు. ప్రతి కాలము దేవుని న్యాయ తీర్పుతో అంతమవుతుంది.
3. రెండు పునరుత్థానాలు . రక్షింపబడినవారు మూడు దశలలో లేపబడతారు: క్రీస్తు పునరుత్థానం తరువాత (ప్రథమ ఫలం), క్రీస్తు రాకడలో (కోత), క్రీస్తు మహిమ ప్రత్యక్షత సమయంలో (పరిగె ఏరుకొనుట). రక్షింపబడనివారు వెయ్యేండ్ల పాలన అనంతరం లేపబడుదురు (పొట్టు)
4. తేదీలు: సృష్టి (క్రీ. పూ. 4074), జలప్రళయం (క్రీ. పూ. 2418), అబ్రాహాము (క్రీ. పూ. 2000), మోషే ధర్మ శాస్త్రం (క్రీ. పూ. 1500), క్రీస్తు సిలువ వేయబడడం (క్రీ.శ.30), యెరూషలేమును రోమీయులు నాశనం చేయుట (క్రీ. శ. 70), ఇశ్రాయేలు ఒక దేశంగా అవతరించుట ((క్రీ. శ. 1948).
5. ఇప్పుడు మనం క్రీస్తు రాకడకు సమీపంగా జీవిస్తున్నాం. క్రీస్తు రాకకు ముఖ్య సంకేతం, చెదరి పోయిన ఇశ్రాయేలీయులు తమ భూమికి తిరిగి సమకూర్చబడుట.

## 5. మనం క్రీస్తును రక్షకునిగా స్వీకరించినయెడల దేవుడు మనకేమి ఇస్తాడు?

1) మనం **దేవుని కుమారులమవుతాం.** "తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమునందు విశ్వాసముంచిన వారికి దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను" (యోహాను 1:12). అనగా:

2) **తిరిగి జన్మిస్తాము.** "ఒకడు క్రొత్తగా జన్మించితేనే కాని అతడు దేవుని రాజ్యమును చూడలేడు" (యోహాను 3:3). "మీరు క్రొత్తగా జన్మింపవలెను" (యోహాను 3:7). మన తల్లిదండ్రుల కుటుంబంలో కొన్ని యేండ్ల క్రితం జన్మించాము. క్రీస్తును మన రక్షకునిగా స్వీకరించినప్పుడు, దేవుని కుటుంబంలో ఒకరిగా ఆధిక్యతలన్నింటితో, సర్వహక్కులతో, ఆయన కుమారులముగా జన్మిస్తాం లేదా దత్తపుత్రులమవుతాము (రోమా 8:15).

3) పాపపు అపరాధంనుండి **రక్షింపబడ్డాం** అదే నరకం మరియు అగ్నిగుండం.
పాపపు శక్తి నుండి రక్షింపబడ్డాం - క్రీస్తు వాక్కుకు విధేయతలో సమర్పించుకున్నందున
పాపపు ఉనికి నుండి రక్షింపబడ్డాం - పరలోకం వెళ్లినప్పుడు. . . చేయువాడెవడో. . . (రోమా 10:13).

4) నిరంతరం దేవునితో జీవించే **నిత్యజీవాన్ని** మనం పొందుతాం. "దేవుని కుమారుని అంగీకరించువాడు జీవము గలవాడు" (1 యోహాను 5:12).

5) క్రీస్తు మరణము ద్వారా మనము దేవునితో **సమాధానపరచబడ్డాము** (రోమా 5:10). పాపపు అడ్డుగోడను తొలగించి దేవునికి, మనకు సమాధానాన్ని కలిగించాడు.

6) విశ్వాసమూలమున మన ప్రభువైన యేసుక్రీస్తుద్వారా దేవునితో సమాధానము (రోమా 5:1) కలిగియున్నాము. అనగా, **నీతిమంతులంగా తీర్చబడ్డాం**, క్షమించబడ్డాం, ఎన్నడు మనం పాపం చేయనేలేదన్నట్లుగా, మన పాపాలన్నియు తీసివేయబడ్డాయి. దేవుని వాగ్దాన ఆశీర్వాదాలన్నియు మనవే.

7) యేసుక్రీస్తును బట్టి దేవునికి మనం నూరుశాతం **అంగీకృతులమైయ్యాం.** దేవుడు మనలను అంగీకరించుటకు పరిపూర్ణులం కావలసిన అవసరం లేదు. "ప్రేమ చేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను" (ఎఫెసీ 1:6).

8) మన అపరాధములన్నియు **క్షమించబడినవి** (కొలొ 2:13). ఒక పాపికి వ్యతిరేకంగా రూపొందించబడిన నేరారోపణలన్నింటిని, క్రీస్తు చెల్లించిన మూల్యాన్ని బట్టి దేవుని చట్టబద్ధమైన చర్యయే క్షమాపణ.

9) మనం **విమోచించబడ్డాం** - పాపపు బానిస అంగడిలో క్రీస్తుచే కొనబడ్డాం. పాపపు బంధకం నుండి విడిపింపబడ్డాం. ఇప్పుడు మనం క్రీస్తుకు చెందిన వారము. దేవుని చిత్తాన్ని నెరవేర్చుటకు క్రీస్తు సేవకులం. మనం స్వార్థపు సుఖ జీవనాన్ని జీవించనక్కర్లేదు కాని దేవుని ఉద్దేశాలను నెరవేర్చుటలో ప్రయోజనకారులంగా ఉండగలం. "మీరు మీ సొత్తు కారు, విలువపెట్టి కొనబడినవారు గనుక మీ దేహముతో దేవుని మహిమ పరచుడి" (1 కొరింథీ 6:19-20).

10) పరిశుద్ధాత్మచే **నింపబడి, నడిపించబడుతున్నాం.** దేవుని ఆత్మ ఇప్పుడు శాశ్వతంగా మనలో నివాసం చేస్తున్నాడు. ఆయన నడిపింపుకు అవిధేయులం కాకూడదు. "ఎవడైనను క్రీస్తు ఆత్మలేనివాడైతే వాడాయన వాడు కాడు" (రోమా 8:9). "దేవుని ఆత్మచేత ఎందరు నడిపింపబడుదురో వారందరు దేవుని కుమారులైయుండుదరు" (రోమా 8:14).

11) అమర్త్యమైన, నూతనమైన, అక్షయమైన **పునరుత్థాన శరీరాన్ని** మనం పొందుతాం (రోమా 8:11). "అప్పుడు వాని మాంసము బాలురమాంసము కన్న ఆరోగ్యముగా నుండును. వానికి తన చిన్ననాటి స్థితి తిరిగి కలుగును" (యోబు 33:25). మర్త్యమైన యీ శరీరము అమర్త్యతను ధరించుకొనవలసి యున్నది" (1 కొరింథీ 15:53).

12) **నవీన దైవిక స్వభావంతో మనం నూతన సృష్టి.** "కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి: . . . ఇదిగో క్రొత్త వాయెను"( 2 కొరింథీ 5:17).

13) జీవితంలో సహాయపడుటకు, దారి చూపుటకు మనకొరకు దేవుడు బైబిలులో **అత్యధికములును, అమూల్యమునైన వాగ్దానాలను** ఇచ్చాడు. వీటి ద్వారా మనం దైవిక స్వభావాన్ని సంతరించుకుంటాం (2 పేతురు 1:4).

14) తన మహిమను బట్టి (పరలోకంలో), గుణాతిశయమును బట్టి (ఇప్పుడు) మనలను పిలిచినవాని గూర్చిన అనుభవ జ్ఞానమూలముగా **ఆయన జీవమునకును భక్తికిని కావలసిన వాటినన్నింటిని** దేవుడు మనకు ఇచ్చాడు (2 పేతురు 1:3).

15) "కాబట్టి విశ్వాసమూలమున మనము నీతిమంతులముగా తీర్చబడి, మనప్రభువైన యేసుక్రీస్తుద్వారా దేవునితో **సమాధానము** కలిగియుందము" (రోమా 5:1). "శాంతి మీకనుగ్రహించి వెళ్లుచున్నాను; నా శాంతినే మీకనుగ్రహించుచున్నాను" యోహాను 14:27). "దేవుని సమాధానము" (ఫిలి 4:7).



16) మనం దేవుని **సేవకులము.** యేసుక్రీస్తు దాసుడను, పౌలను నేను (రోమా 1:1). "పాపమునుండి విమోచింపబడి దేవునికి దాసులైనందున. . . " (రోమా 6:22).

17) మనం క్రీస్తు **రాయబారులము** (2 కొరింథీ. 5:20). మానవాళి కొరకు దేవుని రక్షణ సందేశంలో మనం భూమి మీద దేవుని ప్రతినిధులం.

18) మనకు **సహాయపడుటకు, శ్రద్ధ తీసికొనుటకు** అనేక క్రైస్తవ **సహోదరులను, సహోదరీలను** మనం కలిగి వున్నాం. "మీరు ఒకరినొకరు ప్రేమింపవలెనని మీకు క్రొత్త ఆజ్ఞ ఇచ్చుచున్నాను. నేను మిమ్మును ప్రేమించినట్టే మీరును ఒకరినొకరు ప్రేమింపవలెను" (యోహాను 73:34).

19) పరలోకంలో మనకు **ఒక నివాసం, ఒక గుడారం** ఉంది (2 కొరింథీ 5:1, 8). "నా తండ్రి ఇంట అనేక నివాసములు కలవు . . . మీకు స్థలము సిద్ధపరచ వెళ్లుచున్నాను" (యోహాను 14:2)

20) మనం దేవుని **స్నేహితులం.** ". . . స్నేహితులని పిలుచుచున్నాను" యోహా 15:25). "నేను మీకాజ్ఞాపించువాటిని చేసిన యెడల, మీరు నా స్నేహితులై యుందురు" (యోహా 15:14).

21) మనం పోగొట్టుకోని **ధన నిధిని పరలోకంలో** మనకొరకు సమకూర్చుకోగలం (మత్త 17:20). "మీరు నన్ను ప్రేమించినయెడల నా ఆజ్ఞలను గైకొందురు"( యోహా 14:15). ఇప్పుడు మరియు నిత్యత్వానికి దేవుడు మనకెన్నో మంచి ఈవులను ఇచ్చాడు. దానికి మన స్పందన, ఆయనను ప్రేమించి, లోబడుటే.

ప్రశ్న: యేసు క్రీస్తును మన రక్షకునిగా స్వీకరించినప్పుడు దేవుడిచ్చే 10 విషయాలను పేర్కొనుము?

## 6. సంఘము

వారం వారం ఆత్మలను సంపాదించే, బైబిలును విశ్వసించే సంఘానికి రమ్ము. ఒక మంచి సంఘానికి మనమెందుకు వస్తాము?

1) హెబ్రీ 10:24, 25లో **సంఘానికి వచ్చుటకు మనకు దేవుడు ఆజ్ఞాపిస్తూ** 5 కారణాలను చూపిస్తున్నాడు;

- i) ఒకనినొకడు హెచ్చరించుటకు
- ii) ప్రేమ చూపుటకును సత్కార్యములు చేయుటకును పురికొల్పుట
- iii) కొందరు మానుకొనుచున్నట్లుగా సమాజముగా కూడుకొనుట మానక ఉండుటకు
- iv) ఒకనినొకడు హెచ్చరించుటకు ఆలోచించుటకు
- v) ఆ దినము సమీపించుట మీరు చూచిన కొలది మరి యెక్కువగా అలాగు చేయుటకు.

i) విశ్వాసులు ఒకరి సంక్షేమానికి ఒకరు నిస్వార్థంగా పాటుపడాలి అని దేవుడు కోరుతున్నాడు ఎందుకంటె ఇలా చేయడం ద్వారా మనం యేసు ఆజ్ఞకు విధేయత చూపుతాము." "మీరు ఒకరినొకరు ప్రేమింపవలెనని మీకు క్రొత్త ఆజ్ఞ ఇచ్చుచున్నాను; నేను మిమ్మును ప్రేమించినట్టే మీరును ఒకరినొకరు ప్రేమింపవలెను. మీరు ఒకని యెడల ఒకడు ప్రేమగలవారైన యెడల దీనినిబట్టి మీరు నా శిష్యులని అందరును తెలిసికొందురు" (యోహాను 13:34-35).

మనం రక్షింపబడక ముందు చాలా మట్టుకు మన గురించే శ్రద్ధ కలిగి వుండి, దేవుని గురించి లేదా ఇతరుల గురించి పట్టించుకునేవారం కాదు. రక్షింపబడిన తరువాత మనం దేవుని ప్రేమించాలి, తోటి విశ్వాసులను ప్రేమించాలి. ఇది మనం రక్షింపబడ్డామని నిరూపిస్తుంది. "మనము సహోదరులను ప్రేమించుచున్నాము గనుక మరణములో నుండి జీవములోనికి దాటియున్నామని యెరుగుదుము" (1 యోహాను 3:14). ఇతర విశ్వాసులపట్ల మన ప్రేమను దేవుని ఇంటికి రావడం నిరూపిస్తుంది.

ii) సంఘానికి రావడం వలన మరింత ప్రేమ చూపుటకు, సత్క్రియలు చేయుటకు ఇతర విశ్వాసులను పురికొల్పుతుంది. దేవుని కొరకు గొప్ప ప్రయోజకులుగా మారుటకు ఇది దోహదం చేస్తుంది.

iii) ఇది ఆజ్ఞ. దేవుని ఇంటిని వదలిపెట్టినా కొందరి ఉదాహరణలను అనుసరించకుము.

iv) ఇతరులను ప్రోత్సాహపరచే మాటలను పలకాలి, బోధించాలి, హెచ్చరించాలి (2 కొరింథీ 7:6).

v) క్రీస్తు రాకడ గురించిన బైబిలు ప్రవచనాల నెరవేర్పును మనం చూస్తుండగా, ఆయన వచ్చినప్పుడు మనం ఎలాగు లెక్క అప్పగించాలో ఇది మనకు గుర్తు చేస్తుంది. సంఘానికి రాకుండా నిర్లక్ష్యం చేసిన సంగతిని యేసుకు నీవు ఎలా వివరిస్తావు?

2) **నరకం నుండి ప్రజలను కాపాడుటకు** (లూకా 16:23, 34). సంఘం యొక్క లక్ష్యం ఏమంటే, నరకం పాలవకుండా లోకాన్ని క్రీస్తుకొరకు సంపాదించాలి. నీవు నరకం వెళ్లడం లేదని సంతోషంగా ఉంటే, సంఘంలో, ఇతర విశ్వాసులలో కలిసి జనసమూహాలను నరకం నుండి కాపాడుటకు ఎందుకు పని చేయకూడదు?

3) **ఇతరులను క్రీస్తు నొద్దకు ఎలా నడిపించాలో నేర్చుకొనుటకు.** "నా వెంబడి రండి, నేను మిమ్మును మనుష్యులను పట్టుజాలరులనుగా చేతును'' (మత్త 4:19).

4) **మిషనరీలను, కాపరులను పంపించుటకు.** "కోత విస్తారమేగాని పనివారు కొద్దిగా ఉన్నారు. గనుక తన కోతకు పనివారిని పంపమని కోత యజమానుని వేడుకొనుడి'' ( మత్తయి 9:37-38).

5) **భారత దేశాన్ని పాపం నుండి కాపాడుట,** తప్పుడు మతాలు, దుష్టత్వం తీసికొని వచ్చే శ్రమలనుండి.

6) **బైబిలును మరింత బాగా నేర్చుకొనుటకు.** -ప్రసంగీకుల ద్వారా దేవుడు అందించే నిర్దిష్టమైన సందేశాన్ని పొందుతాం.

7) **నీ జీవితం కొరకైన దేవుని చిత్తాన్ని కనుగొనుట.**

8) **సంఘం యొక్క ప్రాముఖ్యతను గురించి నీ పిల్లలకు బోధించుట,** దేవుడు, బైబిలు, నశించినవారిని గెలుచుకొని, క్రీస్తు కొరకు ప్రపంచాన్ని ప్రభావితం చేసే దైవిక సంతతిని లేపుట (ద్వితీ 6:4-9). నీవు నీ కుమారులకు వాటిని అభ్యసింపచేయవలెను (7వ).

9) **పరలోకంలో ధనాన్ని సమకూర్చుకొనుటకు.** "పరలోకములో మీ కొరకు ధనమును కూర్చుకొనుడి'' (మత్తయి 6:20)

10) **సమృద్ధియైన ప్రవేశాన్ని పొందుటకు.** పరలోకములోనికి మహిమాన్విత గొప్ప ఆహ్వానము (2పేతురు 1:11).

11) **మన పట్ల** ఆయన మంచితనాన్నిబట్టి **బహిరంగంగా దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుట** మరింత ఆరాధించుటకు (కీర్తనలు 116:12-19). యెహోవా నాకు చేసిన ఉపకారములన్నిటికి నేనాయనకేమి చెల్లించుదును?

12) **నీ జీవితంలో నీకు హానిచేసే పాపాలను, బలహీనతలను కనుగొనుట.** దేవునితో ఒప్పుకొని, మంచి వ్యక్తిగా మారుటకు ప్రసంగించుట ద్వారా పరిశుద్ధాత్మాడు వీటిని మాకు బయలు పరుచును (ప్రసంగి 12:9-12). **క్రీస్తులాంటి గుణాలను పెంపొందించుట.** "జీవముగల దేవుని సంఘము... సత్యమునకు స్తంభమును ఆధారమునై యున్నది (1తిమోతి 3:15).

13) **విస్తరించే శిష్యుల నెట్‌వర్క్‌ను నెలకొల్పుట.** లక్షలాది మందిని క్రీస్తునొద్దకు 1 తి 3:15 నడిపించుటకు "అనేక సాక్షుల యెదుట నా వలన వినిన సంగతులను ఇతరులకును బోధించుటకు సామర్థ్యముగల నమ్మకమైన మనుష్యులకు అప్పగించుము (2 తిమో 2:2).

14) **క్రీస్తు కార్యక్రమాలలో నిమగ్నమవుట.** స్థానిక సంఘాల ద్వారా లోకానికి చేరుకొనుటకు యేసు తన ప్రణాళికలను చూపించాడు. "నా సంఘమును కట్టుదును, పాతాళలోక ద్వారములు దానియెదుట నిలువనేరవు'' (మత్తయి 16:18).

**సవాలు:** సంఘానికి వచ్చుట ద్వారా దేవుని సేవించుటకు నీకు నీవు సమర్పించుకుటావని దేవునికి వాగ్దానం చేస్తాము?



## 7. వెంటనే తెలిసిన పాపాలన్నిటిని దేవునితో ఒప్పుకొనుము

సాతాను విశ్వాసులతో చెప్పే మరో అబద్ధమేదనగా, క్రైస్తవులంగా మనం పాపం చేసినప్పుడు దేవుడు మనలను ద్వేషిస్తాడు. ఈ అబద్ధాన్ని సాతాను ఎందుకు చెబుతాడంటే, దేవునికి మనకు మధ్య చీలిక తెచ్చి, తద్వారా దేవునికి మరల దూరమయ్యేలా చేయుటకు

**ప్రశ్న:** పాపం మనలను దేవుని నుండి వేరుచేయగలదా?

**జవాబు:** (రోమా 8:35-39) "... మరి ఏదైనను, మన ప్రభువైన క్రీస్తు యేసునందలి దేవుని ప్రేమ నుండి మనలను ఎడబాపనేరవు'' (39వ) అనగా, మనం పాపం చేసినప్పటికీ దేవుడు మనలను ఇంకా ప్రేమించి, మన సహవాసం పునరుద్ధరించుటకే కోరుకుంటాడు. దేవునిలో విశ్వాసి రెండు దారులలో కలుపబడినట్లుగా ఉంటుంది. ఈ బంధం, తెగిపోని, ధృఢమైన దారం 'రక్షణ' ఒకటైతే, సహవాసం అనే సన్నిని దారం, మనం పాపం చేసినప్పుడు తెగిపోయింది. అయితే ఇదికూడా ఒప్పుకుంటే తిరిగి కలుపబడేది. మనకు తెలిసిన పాపాలను ఒప్పుకున్నప్పుడు దేవుడు పూర్తిగా క్షమించి, సహవాసాన్ని పునరుద్ధరిస్తాడు. "మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును'' (1 యోహాను 1:9).

మనం ఒప్పుకొనిన పాపాలను దేవుడు క్షమిస్తానని, మనం మరచిపోయిన పాపాల వలన కలిగిన సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేస్తానని వాగ్దానం చేస్తున్నాడు. దీనివలన మనం పొందే ప్రయోజనాలు: దోషభారం తొలగిపోతుంది, మంచి మనస్సాక్షిని కలిగివుంటాం, తాజాగా దేవునిలో మొదలుపెడతాము, దేవుని అంగీకారాన్ని పొందుతాం, దేవునిలో అన్యోన్య స్నేహభావాన్ని అనుభవిస్తాం, మనపట్ల కీడుచేసిన వారిని క్షమించుటకు ఒక మాదిరిగా ఉంటాం.

**గమనిక:** అయితే ఇలా చేయడం పాపం చేయుటకు లైసెన్స్‌పొందినట్లు కాదు సుమా! ఎందుకంటే, పాపపు చెడు పర్యవసానాలు ఇంకా అలాగే మిగిలిపోతాయి. ఉదా : ఒక విశ్వాసి ఒక బ్యాంకును దోచుకున్నాడనుకోండి దేవుడు అతనిని క్షమించినప్పటికీ అతడు జైలుకు వెళ్తాడు. దావీదు వ్యభిచారం హత్య చేసినప్పుడు దేవుడు వానిని క్షమించాడు. కాని, అతడు పర్యవసానాలను భరించాల్సి వచ్చింది, తన మాదిరిని అనుసరిస్తూ తన బిడ్డలు వ్యభిచారం హత్య, వరుసకాని వారితో శయనించడం లాంటి పాపాలను చేయడం, తద్వారా మనస్తాపానికి గురికావడం చూస్తాం.

ఈ సిద్ధాంతం యొక్క రెండవ అంశమేదనగా, దేవుడు మన పాపాలను అనుదినం క్షమిస్తూ, ఆయన ప్రేమను, అంగీకారాన్ని పునరుద్ధరిస్తూ వుంటే, మనకు విరోధంగా పాపం చేసిన వారిని క్షమాపణ అడిగిన వారిని కూడా మనం క్షమించ బద్ధులమై వున్నాము. " మీ విషయమై మీరే జాగ్రత్తగా ఉండుడి. నీ సహోదరుడు తప్పిదము చేసిన యెడల అతని గద్దించుము; అతడు మారు మనస్సు పొందిన యెడల అతని క్షమించుము. అతడు ఒక దినమున ఏడుమారులు నీ యెడల తప్పిదము చేసి యేడు మారులు నీ వైపు తిరిగి మారుమనస్సు పొందితిననిన యెడల అతని క్షమింపవలెను'' (లూకా 17:3-4).

**గమనిక:** మనము మన పాపాలను యాజకునితో లేదా మరియతో ఒప్పుకొనుటలేదు. ఎందుకంటే 1 యోహాను 1:9లో 'ఆయన' అనగా దేవుడు అని అర్థం. యేసు క్రీస్తు ద్వారా దేవునితో మాత్రమే ఒప్పుకుంటాము. పేతురు తమ పాపాన్ని క్రీస్తుతో ఒప్పుకున్నాడు, క్షమించబడ్డాడు. యూదా యాజకులతో ఒప్పుకున్నాడు, కాబట్టి క్షమించబడలేదు గనుక తనకు తానే ఉరేసుకుని చనిపోయాడు.

## 8. బైబిలు పఠనం

**దేవుని వాక్యాన్ని పఠించుటకు కారణాలు:**

1) అది మన విశ్వాసాన్ని అభివృద్ధి చేస్తుంది (రోమా 10:17).
2) అది నూతన జననాన్ని కలిగిస్తుంది (1పేతురు 1:23; యాకో 1:18).
3) అది మనకు సత్యాన్నిస్తుంది (అ.కా 17:11) నీ వాక్యమే సత్యము (యోహా 17:17).
4) అది మనకు పాపంపై విజయాన్నిస్తుంది (కీర్తనలు 119:9,11).
5) అది మనకు ఆనందాన్నిస్తుంది (యిర్మీయా 15:16).
6) అది మనకు ఆధ్యాత్మిక ఎదుగుదలను కలిగిస్తుంది (అ.కా 20:32; లూకా 4:4; 1 పే 2:2).
7) అది మనకు రక్షణ నిశ్చయతనిస్తుంది (1 యోహా 5:13).
8) అది మనలను పాపం నుండి పవిత్రపరుస్తుంది ". . . మాటను బట్టి మీరిప్పుడు పవిత్రులైయున్నారు'' (యోహాను 15:3).
9) అది మనకు సహనాన్ని, ఆదరణను, నిరీక్షణనిస్తుంది (రోమా 15:4; 1 థెస్స 4:18).
10) అది మనలను యేసుక్రీస్తు శిష్యులుగా చేస్తుంది. "మీరు నా వాక్యమంది నిలిచినవారైతే నిజముగా నాకు శిష్యులైయుందురు'' (యోహాను 8:31).

**బైబిలును ఎలా పఠించాలి?**

1) **ప్రార్థించుము:** "నేను నీ ధర్మశాస్త్రమునందు ఆశ్చర్యమైన సంగతులను చూచునట్లు నా కన్నులు తెరువుము'' (కీర్త 119:18)
2) **ఆరాధించుము**: మత్తయి లేదా యోహాను సువార్తలలో ఆరాధించుము ఎందుకంటె ఇవి యేసుక్రీస్తు జీవితం, బోధ, సేవను గురించి వివరిస్తాయి.
3) **గుర్తుగా గీత గీయుము:** దేవుడు నీతో మాట్లాడుచున్నాడనిపించే వాక్యం క్రింద గీత గీయుము.
4) **అడుగుము:** కష్టతరమైన వచనాలను వివరించమని మీ కాపరిని లేదా బైబిలు అధ్యయన నాయకుని అడుగుము.
5) **సంక్షిప్తంగా వ్రాయుము:** ఒక నోట్ పుస్తకంలో ముఖ్యమైన విషయాలను వ్రాసికొనుము. ఇతరులకు బోధించుటకు సహాయకారిగా ఉంటాయి.
6) **ఇంగ్లీషు బైబిలు అయితే కింగ్ జేమ్స్ బైబిలును వాడుము**: పాత "స్కోఫిల్డ్ రెఫరెన్స్ బైబిలు'' వాడుము.

## 9. క్రీస్తులో మన స్వీకారం

"...తన ప్రియునియందు మనలను స్వీకరించెను'' (ఎఫెసీ 1:6).

మనలో చాలామంది ఇంట్లో, స్కూల్లో, పనిచేసే చోట్ల తిరస్కారాన్ని ఎదుర్కొన్నాం. మనం మంచిగా పనిచేస్తే అందరు మనలను స్వీకరిస్తారని అలాగే సరిగ్గా పనిచేయకపోతే తిరస్కారానికి గురవుతామని జీవితం ద్వారా నేర్చుకున్నాం. దేవునితో ఇలా జరగదు. మనం యేసుక్రీస్తును రక్షకునిగా స్వీకరించినందువలన, దేవుని ప్రేమను, అంగీకారాన్ని పొందుటకు పరిపూర్ణంగా పనిచేయాల్సిన అవసరం లేదు. దానిని మనం ఇంతకుముందే పొందాం. దేవుడు నూటికి నూరుశాతం మనమెలా వున్నామో అలాగే స్వీకరిస్తాడు. ఇలా చేయడం వలన కలిగే ప్రభావాలేవనగా;

ఎ) ఇది దేవుడు మనలను చేసినట్లుగా మనలను మనం అంగీకరించేలా చేసి, ఆత్మ నిందనుండి జయం పొందేలా చేస్తుంది.

బి) మనం నేర్చుకొని, ఎదుగుతున్నప్పుడు దేవుడు మనతో సహనం వహిస్తాడు గనుక, దేవుని పాఠశాలలో ఎదుగుతూ ఉండగా మనలను మనం అంగీకరించవచ్చును. అలాగే ఆధ్యాత్మిక ఎదుగుదలలో వివిధ దశల్లో వున్న ఇతరులను అంగీకరించ వచ్చును.

సి) దేవుడు మనలను ప్రేమిస్తూ, అంగీకరించినట్లే మనం మన పిల్లలను కూడా అంగీకరించాలి అని ఇది మనకు బోధిస్తుంది. దేవుని అంగీకారమే మనకు మాదిరి.

దేవుడు మన పాపభూయిష్టమైన ప్రవర్తనను అంగీకరించాడు కాని మన పాపాలను ఒప్పుకొని విడిచిపెట్టాల్సి వుంది (సామె 28:13, 14) లేదా విధేయతలోనికి తెచ్చుటకు ఆయన మనలను శిక్షిస్తాడు (హెబ్రీ 12:5-15). క్రీస్తునుబట్టి మనం దేవునిచే వ్యక్తిగతంగా అంగీకరించబడ్డాం కాని, మనసేవ క్రీస్తుచే అంగీకరింపబడాలని శ్రమిస్తాము (2 కొరింథీ 5:9). క్రీస్తు న్యాయపీఠం యొద్ద, మన క్రియలను బట్టి విశ్వాసులు ప్రతిఫలాన్ని పొందుతారు (ప్రకటన 22:12). క్రీస్తులో మన అంగీకారం స్థానం మనం సోమరులంగా ఉండేందుకు మినహాయింపు కాదు.

## 10. ప్రార్థన

"వారు విసుకక నిత్యము ప్రార్థన చేయుచుండవలెను'' (లూకా 18:1)

"ఆయన (యేసు) యొక చోట ప్రార్థన చేయుచుండెను. ప్రార్థన చాలించిన తరువాత ఆయన శిష్యులలో ఒకడు - ప్రభువా, యోహాను తన శిష్యులకు నేర్పినట్టుగా మాకును ప్రార్థన చేయ నేర్పుమని ఆయననడిగెను'' (లూకా 11:1)

అప్పుడు యేసు తన శిష్యులకు ప్రభువు ప్రార్థనను నేర్పించెను (లూకా 11:2-4)

**I. ఎందుకు ప్రార్థించాలి?** ప్రార్థన ఎలాంటి ప్రయోజనాలను సాధిస్తుంది?

1) మన మనవులు తీరినప్పుడు సంపూర్ణ ఆనందాన్ని పొందుతాము: ''మీ సంతోషము పరిపూర్ణమగునట్లు అడుగుడి, మీకు దొరకును'' (యోహాను 16:24).
2) బాధనుండి ఉపశమనం: "ఆయన మిమ్మును గూర్చి చింతించుచున్నాడు గనుక మీ చింత యావత్తు ఆయన మీద వేయుడి'' (1 పేతురు 5:7).
3) దీనమైన, సరైన దృక్పథం: "దేవుడు తగిన సమయమందు మిమ్మును హెచ్చించునట్లు ఆయన బలిష్ఠమైన చేతిక్రింద దీనమనస్కులై యుండుడి'' (1 పేతురు 5:6).
4) సాతాను పన్నాగాలపట్ల జాగరూకత కలిగి వుంటాం - "నిబ్బరమైన బుద్ధిగలవారై మెలకువగా ఉండుడి; ు విరోధియైన అపవాది గర్జించు సింహమువలె ఎవరిని మ్రింగుదునా అని వెదకుచు తిరుగుచున్నాడు'' 1 పేతురు 5:8).
5) ''అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము యేసుక్రీస్తు వలన మీ హృదయములకును మీ తలంపులకును కావలి యుండును'' (ఫిలి 4:7).
6) మన దేశాన్ని స్వస్థపరచును - "నా పేరు పెట్టబడిన నా జనులు తమ్మును తాము తగ్గించుకొని ప్రార్థన చేసి నన్ను వెదకి తమ చెడు మార్గములను విడిచిన యెడల, ఆకాశమునుండి నేను వారి ప్రార్థనను విని, వారి పాపమును క్షమించి, వారి దేశమును స్వస్థపరచుదును'' (2 దిన 7:14)

7) ఆధ్యాత్మిక, దూతల రాజ్య పరిధిలో అధికారం మరియు విజయాన్ని పొందేందుకు జ్ఞానాన్నిస్తుంది (దానియేలు 10:12-14)

8) దేవుడు మనకు దగ్గరవుతాడు - "దేవుని యొద్దకు రండి, అప్పుడాయన మీ యొద్దకు వచ్చును'' (యాకోబు 4:8)

9) శోధనలను ఎదుర్కొనుటకు బలం: "మీరు శోధనలో ప్రవేశించకుండునట్లు మెలకువగా ఉండి ప్రార్థన చేయుడి'' (మత్తయి 26:41)

10) పనివారిని, కాపరులను, సువార్తికులను పంపించును (మత్త 9:36-38) "గనుక తన కోతకు పనివారిని పంపుమని కోత యజమానుని వేడుకొనుడి'' (38వ).

11) జ్ఞానాన్నిస్తుంది -"మీలో ఎవనికైనను జ్ఞానము కొదువగా ఉన్నయెడల అతడు దేవుని అడుగవలెను'' (యాకో 1:5)

12) బాధను తగ్గిస్తుంది, రోగాన్ని స్వస్థపరచగలదు - (యాకోబు 5:-13-15)

13) వర్షం పడేలా చేయవచ్చు లేదా పడకుండా చేయగలదు (యాకోబు 5:17, 18).

14) పాపులను రక్షిస్తుంది - ". . . నీవు ఆయనను అడుగుదువు, ఆయన నీకు జీవజలమిచ్చును'' (యోహాను 4:10).

15) సేవ నిమిత్తం పరిశుద్ధాత్మతో నింపుతుంది. ". . . ఆ తండ్రి యెదుట నేను మోకాళ్లూని మీరు అంతరంగ పురుషుని యందు శక్తి కలిగి ఆయన ఆత్మ వలన బలపరచబడునట్లుగా. . . ప్రార్థించుచున్నాను'' (ఎఫెసీ 3:14-16).

**II. ప్రార్థన చిట్టా.** వేటిని గురించి ప్రార్థించాలి:

1) **స్తుతి చెల్లించాలి** - "పరలోకమందున్న మా తండ్రీ, నీ నామము పరిశుద్ధ పరచబడుగాక; నీ రాజ్యము వచ్చుగాక; నీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమి యందును నెరవేరునుగాక. మా అనుదినా హారము నేడు మాకు దయచేయుము. మా ఋణస్థులను మేము క్షమించి యున్న ప్రకారము మా ఋణములు క్షమించుము'' (మత్త 6:9-13).

2) **ఒప్పుకోవాలి:** ప్రభువా, నా పట్ల తప్పు చేసిన వారిని క్షమించుము.
ప్రభువా నా పాపాన్ని ఒప్పుకుంటున్నాను. . . . . (1 యోహా 1:9)

3) **కృతజ్ఞతాస్తుతులు చెల్లించాలి:** నా కుటుంబం కొరకు వందనాలు ప్రభువా, నా సంఘం, నా పాస్టర్ ---------------- నా స్నేహితులు -------------------- నా అవసరాలైన ఆహారం, దుస్తులు, నివాసం కొరకు వందనాలు ---------------------నిన్ను సేవించే స్వేచ్ఛ వున్న దేశం, బైబిలు, ఉద్యోగం, తోటి పనివారు, ఆరోగ్యం, నా పట్ల నీ ప్రేమ, నమ్మకత్వాన్ని బట్టి వందనాలు (1 థెస్స 5:18).

**4) విజ్ఞాపనలు - ఇతరుల అవసరాలు:**

నా భార్య, నేను క్రైస్తవ వివాహపు శ్రేష్ఠమైన మాదిరిగా ఉండేలా సహాయపడుట మరియు క్రీస్తు కొరకు లోకం మీద గొప్ప ప్రభావాన్ని కలిగించేలా గొప్పగా వాడబడుట కొరకు విజ్ఞాపన చేయాలి.

ఎ) మీ పాస్టర్ గారికి ------------------- దైవ మార్గాన్ని సంఘానికి బోధించుటకు, మార్గదర్శిగా వ్యవహరించుటకు ప్రోత్సహించి, బలపరచాలి.

బి) ఈ కాపరుల హృదయాన్ని మిషనరీలకు ఇచ్చుటకొరకు, అనేకులకు సువార్తను ప్రకటించేలా చేయుట కొరకు, నమ్మకమైన, మంచి పనివారిని వారికి సహాయకులుగా ఇచ్చుటకొరకు, సువార్తీకరణ పనిని కొనసాగించి, అనేకులు రక్షింపబడుటకు అనేక సంఘాలు స్థాపించబడుటకు, అనేకులు శిక్షణ పొందుటకు ప్రార్థించాలి. సాతానును మన సంఘాలన్నింటి నుండి దూరంగా ఉంచుటకు, బైబిలు కాలేజీలనుండి, పరిచర్యల నుండి, దేవుని వాక్యం స్వేచ్ఛగా ప్రకటించబడేలా, మహిమపరచబడేలా, విస్తరించేలా ప్రార్థించాలి. దుష్టుల నుండి, అవివేకులనుండి మనం, వారు విడుదల పొందేలా ప్రార్థించాలి (2 థెస్స 3:1).
మిషనరీల పేర్లను పేర్కొనుము: --------------------------------------------------

సి) నీ సంఘంలో ప్రజల కొరకు, పనివారి కొరకు ప్రార్థించుము. ------------------------------
-------------------------------------------------------------------------------

డి) రాజులు, ప్రధాన మంత్రులు, రాజ్యాధినేతలు అధికారుల గురించి; వారు శాంతియుతమైన నెమ్మదితో కూడిన జీవితాన్ని యధార్థంగాను దైవికంగాను గడిపేలా ప్రార్థించాలి.
ప్రధానమంత్రి/ రాష్ట్రపతి ---------------------
గవర్నర్/ముఖ్యమంత్రి -----------------------------( 2 తిమో 2:1,2).

ఇ) అందరు రక్షణ పొంది సత్యమును గూర్చిన అనుభవ జ్ఞానానికి వచ్చుటకు

యఫ్) ప్రభువా, "కోత విస్తారమేగాని పనివారు కొద్దిగా ఉన్నారు. గనుక తన కోతకు పనివారిని పంపమని కోత యజమానుని వేడుకొనుడి'' (మత్త 9:37, 38). "చిత్తగించుము నేనున్నాను నన్ను పంపుము'' (యెషయా 6:8).

జి) ప్రభువా, యెరూషలేము యొక్క క్షేమము కొరకు ప్రార్థన చేస్తున్నాను (కీర్త 122:6). రక్షణ నిమిత్తం ఇశ్రాయేలీయులందరు యేసుక్రీస్తుకు మొఱ్ఱపెట్టేలా తిసికొనిరమ్ము (జెకర్యా 13:9). ముస్లిములను, హిందువులను, బౌద్ధులను మరియు రోమన్ కాథలిక్ వారిని యేసుక్రీస్తునందు విశ్వాసముంచుట ద్వారా రక్షింపబడేలా త్రిప్పుము.

హెచ్) నీయందు విశ్వాసముంచిన నీ విశ్వాసులను శ్రమల నుండి విడుదల కలుగ జేయుము. (హెబ్రీ 13:3).

ఐ) తండ్రీ, మా హృదయాలను ఉజ్జీవింపజేసి, భారత దేశానికి ఉజ్జీవాన్ని తెమ్ము (2 దిన 7:14). ప్రభువా, మమ్ము మేము తగ్గించుకొనుచు, ప్రార్థన చేసి నిన్ను వెదకుచున్నాము, మా చెడు మార్గములను విడిచి పెడుతున్నాము. ఆకాశం నుండి మా ప్రార్థనను వినుము, పాపమును క్షమించుము, మా దేశాన్ని స్వస్థపరచుము.

**5. మనవులు - నా అవసరాలు**

ఎ) "దేవా, నా యందు శుద్ధ హృదయమును కలుగజేయుము నా అంతరంగంలో స్థిరమైన మనస్సును నూతనముగా పుట్టించుము (కీర్తన 51:10). నీ రక్షణానందాన్ని పోగొట్టుకోకుండా కాపాడుము. నీకు చేసే సేవలో క్రమశిక్షణతోను, సామర్థ్యంతోను వ్యవహరించేలా నాకు సహాయం చేయుము.
తప్పించుకోకుండా నన్ను కాపాడుము. నీ కొరకు పూర్తిగా వాడగలిగిన పాలాన్ని నా కిమ్ము, మా ద్వారా, పూర్ణ హృదయం గలవారిని, ఏకమనస్సుగలవారిని, పోరాడే ఆత్మ గలవారిని లేపుము.

బి) ప్రభువా, నీ చిత్తాన్ని నెరవేర్చే, నీ హృదయానుసారిగా నన్ను మార్చుము (అ. కా. 13:22).

సి) ప్రభువా, నేడు నీ ఆత్మతో నింపుము, నేడు ఆత్మ ఫలాన్ని నాలో పుట్టించుము, ఎలా రక్షింపబడాలో ప్రజలకు నడిపించేలా నన్ను మార్చుము.

డి) "నీవు నన్ను నిశ్చయముగా ఆశీర్వదించి నా సరిహద్దును విశాలపరచి నీ చెయ్యి నాకు తోడుగా ఉండదయచేసి నాకు కీడురాకుండ దానిలో నుండి నన్ను తప్పించుము అని ప్రార్థింపగా దేవుడు అతడు మనవి చేసిన దానిని అతనికి దయచేసెను'' (1 దిన 4:10).

ఇ) నీ చిత్తాన్నంతటిని నెరవేర్చుటకు వారి హృదయాలను తాకిన దావీదుతో, సౌలుతో వెళ్లిన వీరులైన స్త్రీ పురుషులను నాకిమ్ము ప్రభువా, (1 సమూ 10:26).

యఫ్) ప్రభువా, అన్ని పరిస్థితులలో సరైన విధంగా నిర్ణయం చేసికునే నీ జ్ఞానాన్ని నా కిమ్ము:

- నిరంతరం ఆత్మలను సంపాదించి వారిని నీ సంఘానికి తెచ్చుటకు;
- సాతాను శోధనలను ఓడించుటకు;
- వారు ఇతరులకు బోధించునట్లు అనేక క్రైస్తవులకు బోధించుటకు
- దర్శించుటకు, మరింతగా ఆత్మల సంపాదన చేయుటకు
- నీ వాక్యాన్ని అధ్యయనం చేయుటకు, అర్థం చేసికొనుటకు, సరిగ్గా ఆచరించుటకు
- భారతదేశంలో, విదేశాలలో అనేక సంఘాలను నిర్మించి, సంస్థాగతంగా తీర్చిదిద్దుటకు
- నా భార్యకు, నా బిడ్డలకు దేవుని శక్తివంతమైన సేవకులుగా ఉండుటను గురించి బోధించుటకు

## 11. దేవుని స్వభావము - దేవుడెలాంటి వాడు

**బైబిలు పఠనం:** కీర్తనలు 139

**ఉద్దేశము:** దేవుని సరిగ్గా అర్థం చేసికొనుట, తెలిసికొనుట తద్వారా దేవుని ప్రేమించుటకు, విధేయత చూపుటకు పూనుకొనుట.

**పరిచయం:** మానవుడు ఆధ్యాత్మికంగా గ్రుడ్డి వానిగా పుట్టి, దేవునితో సహవాసాన్ని కోల్పోయాడు. తన ఆధ్యాత్మిక చూపును మనిషి ఎలా తిరిగిపొంది, దేవుని విషయాలను ఎలా గ్రహించగలడు?
ఎ) తిరిగి జన్మించుట ద్వారా మరియు బి) దేవుని స్వభావాన్ని శీలాన్ని అర్థం చేసికొనుట ద్వారా

ప్రశ్న: దేవుడెలాంటి వాడు?

### I. *దేవుని సహజగుణ లక్షణాలు:*

**1) సర్వజ్ఞుడు:** అనంతమైన జ్ఞాని. దేవునికి తనగురించి, సర్వ విషయాల గురించి, భూత, భిష్యత్, వర్తమాన కాలాల గురించి తెలుసు. తాను కోరిన లక్ష్యాన్ని చేరుటకు శ్రేష్ఠమైన విధానాలు ఆయనకు తెలుసు. "నక్షత్రముల సంఖ్యను ఆయన నియమించియున్నాడు. వాటికన్నిటికి పేరులు పెట్టుచున్నాడు'' (కీర్తన 147:4). "మీ తల వెండ్రుకలన్నియు లెక్కింపబడియున్నవి'' (మత్త 10:30).

మన మీద ప్రభావం:

ఎ) మనం పుట్టకముందే మన సమస్యలు, అవసరాలు దేవునికి తెలుసు.

బి) మన అవసరాలు తీర్చుటకు దేవుని ప్రేమ, సామర్థ్యం, అభీష్టం పట్ల ధైర్యం కలిగి ఉండవచ్చును.

**2) సర్వశక్తిమంతుడు:** అనంతమైన శక్తి. తన స్వభావానికి తగిన విధంగా ఉండే ఆయన ఇష్టాన్నంతటిని నెరవేర్చగలడు. దేవుడు ఎ) అబద్ధమాడజాలడు (హెబ్రీ 6:18); బి) పాపాలు చేయజాలడు (యాకోబు 1:13); సి) పాపంవైపు చూడజాలడు (హబక్కూ 1:13); డి) మాటతప్పడు (2 తిమో 2:13). ఆయనకు అసాధ్యమైనదేదియు లేదు (యిర్మీయా 32:17); దేవుడు సర్వశక్తిమంతుడు కాబట్టి "ఆయనకు సమస్తమును సాధ్యమే" (మత్తయి 19:26).

మూడు రకాల చిత్తాలు: ఎ) పరిపూర్ణ చిత్తం; బి) అనుమతించిన చిత్తం; సి) సమస్తాన్ని అధిగమించే చిత్తం దేవుడు తనకు తాను మానవుని స్వేచ్ఛా చిత్తంచే కొంతవరకు పరిమితి చేయబడుతాడు.
అందుకే - దేవుడు పాపాన్ని విశ్వం నుండి దూరం చేయలేదు. (దేవుడు మానవునికి పాపం చేయుటకు ఎన్నుకునే అనుమతినిచ్చాడు).



- బలవంతంగా ఎవరినీ దేవుడు రక్షించడు.

మనమీద దాని ప్రభావం: "మనలో కార్యసాధకమైన తన శక్తిచొప్పున మనము అడుగు వాటన్నిటికంటెను, ఊహించువాటన్నిటికంటెను అత్యధికముగా చేయ శక్తిగల దేవుడు (ఎఫెసీ 3:20).

**3) సర్వంతర్యామి:** విశ్వంతో అనంతుడు అనంతమైనవాడు. - దేవుడు అన్నిచోట్ల ఉండే, క్రియాశీలకమైనవాడు. ప్రతి స్థలం జరిగే ప్రతి విషయ పరిజ్ఞానం గలవాడు (కీర్త 139:7-12). "నీ సన్నిధి నుండి నేనెక్కడికి పారిపోవుదును? "పరలోకంలో ఉండు మనుష్యకుమారుడ.'' (యోహాను 3:13).

మన మీద దాని ప్రభావం: ఎ) విశ్వాసులకు ఆదరణ కలిగిస్తుంది.
బి) దేవుని తప్పించుకోలేని అవిశ్వాసులను హెచ్చరిస్తుంది, అదుపులో పెడుతుంది, లోబరచుకుంటుంది.

**4. నిత్యుడు - నిరంతరం ఉండేవాడు.** నిత్యత్వం అనేది, ఎ) సాదృశ్యంగా వాడబడింది - ఆరంభం మాత్రం కలిగి వుండి అంతం లేని ఉనికి ఉదా: దేవదూతలు, మానవుని ఆత్మ.
బి) అక్షరార్థంగా వాడబడింది - ఆది అంతం లేని ఉనికి . ఉదా: దేవుడు "పురాతన కాలము మొదలుకొని శాశ్వత కాలమువరకు'' (మీ కా 5:2). "యుగయుగములు నీవే దేవుడవు'' (కీర్తన 90:2; ప్రకటన 1:8).

**మన మీద ప్రభావం:** ఎ) ప్రజలు పరలోకంలో లేదా నరకంలో నిత్యం నివశిస్తారని గ్రహించేలా చేస్తుంది.
బి) యేసు క్రీస్తు గొప్పతనాన్ని అర్థం చేసుకునేలా చేస్తుంది
సి) ప్రజలను క్రీస్తు కొరకు సంపాదించేలా మన సమయాన్ని సమర్థవంతంగా వుండేలా చేస్తుంది.

**5. మార్పు లేనివాడు** - దేవుడు తన స్వభావాన్ని లేదా శీలాన్ని మార్చుకోడు.
యేసుక్రీస్తు నిన్న, నేడు నిరంతరం ఒకే రీతిగా ఉన్నాడు (హెబ్రీ 13:8).
". . . ఆయన యందు ఏ చంచలత్వమైనను గమనాగమనముల వలన కలుగు ఏ ఛాయయైనను లేదు'' (యాకోబు 1:17).

మన మీద ప్రభావం: ఎ) దేవుడు ఆధారపడదగినవాడు, ఆయన మాటను నెరవేర్చుకుంటాడని నమ్మవచ్చును.
బి) మనం మాటకు కట్టుబడే వారిగాను, దేవునికి ఎల్లప్పుడు నమ్మకమైన వారిమిగాను ఉండాలి.

**6) త్రిత్వము** - వేరు వేరు ఉనికి లేకుండా అద్వితీయ దేవునిగా ఉండుటకు ముగ్గురి వ్యక్తుల సమైక్యత దైవిక స్వభావం మూడు విభిన్నమైన రీతిలో తండ్రిగా, కుమారునిగా, పరిశుద్ధాత్మునిగా ఉనికిని కలిగి వుంది. దేవుడు ఒక్కడే అయినా, ఆయన మూడు సమాన వ్యక్తులలో ఉనికిని కలిగి ఉన్నాడు, వారిలో ప్రతి ఒక్కరు అవే సహజ గుణాలను కలిగి వుండి, కొన్ని లక్షణాలలో వేరుగా ఉన్నారు. తండ్రి కుమారుని పంపిస్తాడు. కుమారుడు పరిశుద్ధాత్ముని పంపిస్తాడు (విధేయత సిద్ధాంతం). త్రిత్వము అనగా ఒకే దేవుడు మూడు విధాలుగా కనబరచుకోవడం కాదు లేదా మూడు విధాలైన ఉనికిని కలిగి ఉండడం కాదు, ముగ్గురు వేరు వేరు దేవుళ్లు కారు. త్రిత్వం మనకు ఎ) బాప్తిస్మము సూత్రంలో (మత్త 28:18-20);బి) అపొస్తలుల ఆశీర్వాదంలో (2 కొరింథీ 13:14); సి) మూడు పరలోక సాక్ష్యాలలో (1 యోహాను 5:7,8) కనబడుతుంది; డి) ప్రతిది దేవుని గుణ గణాలను కలిగి వున్నవి; ఇ) ప్రతిది యేసును లేపుతుంది, లోకాన్ని సృజిస్తుంది, మానవుని రక్షిస్తుంది.

### II. *దేవుని నైతిక గుణాలు:*

**7) సత్యము** - దేవుని జ్ఞానం, ప్రకటన ఎల్లప్పుడు వాస్తవాన్ని బట్టి ఉంటాయి. దేవుని నమ్మకత్వం ఆయన వాగ్దానాలన్నింటిని నెరవేర్చుటకు, మాటను నిలబెట్టుకొనుటకు నడిపిస్తుంది. "యెహోవా సత్య దేవుడు'' (కీర్త 31:5)

**8) పరిశుద్ధత:** దేవుడు పరిశుద్ధుడు, మరక మచ్చలేనివాడు, పాపరహితుడు, దుష్టత్వం లేనివాడు.

i) **బైబిలు ఋజువులు**: " సైన్యములకధిపతియైన యెహోవా పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు'' (యెషయా 6:3; ప్రకటన 4:8) "పరిశుద్ధుడును నిత్య నివాసియునైనవాడు'' (యోహా 57:15). "పరిశుద్ధుడైన తండ్రి'' (యోహాను 17:11). నేను పరిశుద్ధుడను గనుక మీరు కూడ పరిశుద్ధులై యుండుడి (1 పేతు 1:16; హబ 1:13).

ii) **దేవుని పరిశుద్ధతను స్పష్ట పరచునవి**: - ప్రత్యక్ష గుడారపు అతి పరిశుద్ధ స్థలము, ప్రధాన యాజకుడు సంవత్సరమునకు ఒక్కసారే ప్రవేశించే.
- పదాజ్ఞలు మరియు అపవిత్రతకు సంబంధించిన మోషే ధర్మశాస్త్ర నియమాలు (లేవీ 11-15)
- పదాజ్ఞలను ఇచ్చుటకు దేవుడు దిగివచ్చిన సీనాయి పర్వతం మీద ఏర్పాటు చేయబడిన కట్టడాలు
- దేవుని సమీపించుటకు అవసరమైన పాత నిబంధన బలులు
- ఇశ్రాయేలీయులు వారి భూమిలో వేరై యుండాలని, అన్యమతాచారాలను పాటించకూడదనే ఆజ్ఞ
- "మీ పాపములు ఆయన ముఖమును మీకు మరుగుపరచెను గనుక ఆయన ఆలకింపకున్నాడు '' (యెషయా 59:2)

దేవుడు పరిశుద్ధతను ఎంతగా ప్రేమిస్తాడో సిలువ చూపిస్తుంది. క్రీస్తు కేవలం మన పాపాల కొరకే చనిపోలేదు గాని, దేవుడు ప్రేమించే నీతిని, జీవిత పరిశుద్ధతను మనకు సమకూర్చుటకొరకు చనిపోయాడు.

**మన మీద ప్రభావం:**

ఎ) మనం దేవుని భయముతోను భక్తితోను సమీపించాలి (హెబ్రీ 12:28). బెత్షెమెషు వారివలె కాక (1 సమూ 5,6 అధ్యా);

బి) దేవుని పరిశుద్ధతను సరిగ్గా అర్థం చేసికొన్నప్పుడు పాపాన్ని పాపంగా చూడగలుగుతాము. ఉదా: ఇశ్రాయేలులో అతి పరిశుద్ధుడైన వాడు దేవుని పరిశుద్ధతను చూసిన తరువాత తన పాపాన్ని చూసి కృంగిపోయాడు (యెషయా 6:5-7).

సి) పరిశుద్ధ దేవుని సమీపించుటకు మార్గం క్రీస్తు నీతి ఆధిక్యత ద్వారానే అది సాధ్యం.

**9) నీతి మరియు న్యాయం - యథార్థత, సుగుణత.**

". . . ఆయన తన సమస్త కార్యముల విషయమై న్యాయస్థుడై యున్నాడు'' (దానియేలు 9:14).

నీతి = దేవుడు లోకంలో నీతి ప్రభుత్వాన్ని న్యాయమైన చట్టాలను, అపరాధరుసుములను స్థాపించాడు, న్యాయం - దేవుడు తన ధర్మశాస్త్రాన్ని ఆచరణలో పెట్టి నీతిమంతులకు బహుమానాలను, దుష్టులకు శిక్షణ విధిస్తాడు. మానవ జాతితో దేవుని వ్యవహారమంతా పూర్తిగా న్యాయబద్ధంగాను, చక్కగాను ఉంటుంది. ఆయన చట్టం ప్రకారం ఆయన న్యాయం ఉంటుంది. దేవుని నీతి, న్యాయాలు వీటిలో చూడవచ్చును:

ఎ) దుష్టులను శిక్షించుటలో
బి) నీతి మంతులకు ప్రతిఫలమిచ్చుటలో (కీర్త 58:11)
సి) పశ్చాత్తాపపడిన వారి పాపాలను క్షమించుటలో
డి) క్రైస్తవులకు తన వాగ్దానములను నెరవేర్చుకొనుటలో (నెహెమ్యా 9:7, 8)
ఇ) శత్రువుల నుండి తన ప్రజలను కాపాడుటలో (ఎస్తేరు 9:24, 25)
యఫ్) విశ్వాసులు నీతిని ప్రకటించుటలో (కీర్త 40:9, 10)

**10) మంచితనం** = ప్రేమ, దయాళుత్వం, కనికరం, కృప మున్నగు ఆధారవంతమైన వ్యక్తిలో సుగుణాలన్నియు ఆయన కలిగి వున్నాడు. "యెహోవా ఉత్తముడని రుచిచూచి తెలిసికొనుడి'' (కీర్త 34:8).

ఎ) **దేవుని ప్రేమ** - తన సృష్టి భౌతిక, ఆధ్యాత్మిక సంక్షేమం పట్ల శ్రద్ధను, అనురాగాన్ని నిరంతరం కలిగి వుండే ఇష్టం, అలాంటి ప్రేమ మానవ జాతి అర్థం చేసికోలేనంతగా దేవుడు త్యాగం చేసేలా చేస్తుంది. దేవుడు తనప్రేమను;



- తన పేరును ప్రేమలో కలుపుట ద్వారా బయలు పరుస్తాడు. దేవుడు ప్రేమయై యున్నాడు (1 యోహాను 4:8, 16). అన్య దేవతలు ద్వేషం, కోపాన్ని ప్రదర్శిస్తాయి.
- మానవుల రక్షణార్థం అనంతమైన త్యాగాన్ని చేయుట ద్వారా బయలుపరుస్తాడు (1 యోహాను 4:9, 10).
- జీవిత పరిస్థితులన్నింటిలో మనలను జ్ఞాపం పెట్టుకోవడం ద్వారా బయలు పరుస్తాడు (యెషయా 63:9; 49:15, 16).
- సంతోషించుటకు సమస్తాన్ని సమకూర్చుట ద్వారా బయలు పరుస్తాడు (1 తిమో 6:17; కీర్త 145:9, 15,16; మత్తయి 5:45).

బి) **దేవుని దయాళుత్వం** - మానవునికి దేవుడు చూపించే, అనుభూతి చెందే అనురాగం

సి) **దేవుని కనికరం** - దోషంలో, కష్టాలలో, ఇబ్బందుల్లో వున్నవారిపట్ల దేవుడు చూపించే మంచితనం (యాకోబు 5:11; ఎఫెసీ 2:4). దేవుడు ఇశ్రాయేలీయుల మీద కనికరం చూపెను (కీర్త 102:13). అన్యులకు (రోమా 11:30-32). ఆయనకు భయపడువారికి (లూకా 1:50). ఆయన రక్షణనొందకు వారందరికి (యెష 55:8). ఆయన మన తాత్కాలిక, నిత్య అవసరతలన్నింటిని తీర్చుతాడు

డి) **దేవుని వాత్సల్యం** - తనకు విధేయులైన పిల్లల మీద ఆయన నిరంతరం శ్రేష్ఠమైన ఆశీర్వాదాలను క్రుమ్మరిస్తాడు. ". . . వెనుతీయక. . . ''(రోమా 8:32). తప్పిపోయిన తన కుమారునికి ప్రేమతో స్వాగతం పలుకుటలో దేవుని వాత్సల్యాన్ని కనికరాన్ని మనం చూడగలం (లూకా. 15:11-32; కీర్తన 63:3).

ఇ) **దేవుని కృప**: శిక్షకు పాత్రులైన వారిపట్ల దేవుని మంచితనం. పాపానికి శిక్షణ ఆలస్యం చేయటంలో, రక్షణను సమకూర్చుటలో బైబిలు ఆదరణను ఇచ్చుటలో, క్రైస్తవ ప్రభావంలో, మన జీవితాలలో పరిశుద్ధాత్ముని పనిలో, పాప జీవితాలనుండి పాపులను రక్షించుటలో, పైకి లేవనెత్తుటలో మున్నగు వాటిలో చూడగలం.

**ముగింపు:** ఆయన గుణగణాలనుబట్టి దేవుని ప్రేమించుదాం (ద్వితీ. 6:5), లోబడుదాం (1 సమూ 15:22), సేవిద్దాం (యోహాను 12:26), తెలుసుకుందాం (ఫిలి 3:10), స్తుతిద్దాం (కీర్త 107:8), అధ్యయనం చేద్దాం (2 తిమో 2:15), ఆరాధిద్దాం (యోహాను 4:23).

## 12. క్రైస్తవులు ఎందుకు ఆత్మలను సంపాదించాలి?

నీవు రక్షింపబడి, పరలోకం వెళ్తున్నందుకు మంచిది. అట్టివారికి దేవుని రక్షణ ప్రణాళికను అందించి, వారు కూడా పరలోకం వెళ్లేలా చేయుటకు రక్షింపబడని ఎవరినైనా నీవు ఎరుగుదువా?

అనుభవం గల ఆత్మల సంపాదకులు తలుపు తట్టడం లేదా బహిరంగ వాక్య ప్రకటన ద్వారా వాడుతున్నట్లు మనం వింటుండగా,**కాస్త ఆగుము!** అనే కరపత్రాన్ని ఎలా వాడాలో నేర్చుకుంటూ ఆత్మల సంపాదనను నేర్చుకోవాలి.

**నిర్వచనం:** రక్షింపబడని వ్యక్తితో సంభాషణను ఆరంభిస్తూ, బైబిలులో నుండి అతనిలో దేవుని రక్షణ ప్రణాళికను పంచుకొని తద్వారా, యేసుక్రీస్తును అతడు తన రక్షకునిగా ఎలాను స్వీకరించవచ్చునో, ఎలా నిత్య జీవాన్ని పొందవచ్చునో స్పష్టంగా అర్థం చేసుకునేలా, తనను రక్షింపమని వేడుకొనుటకు ఒకనిని క్రీస్తునొద్దకు నడిపించుట.

**ప్రశ్న:** మనం ఎందుకు ఆత్మలను సంపాదించాలి?

1) దేవుడు మనకు ఆజ్ఞాపించాడు - "మీరు వెళ్లి సర్వ సృష్టికి సువార్తను ప్రకటించుడి'' (మార్కు 16:15).

2) అందుకే క్రీస్తు వచ్చాడు - నశించిన దానిని వెదకి రక్షించుటకు మనుష్యకుమారుడు వచ్చెను'' (లూకా 19:10).
3) నమ్మకంగా క్రీస్తును సేవించుటకు మనమందరం క్రీస్తు న్యాయపీఠం నొద్ద ప్రతిఫలాన్ని పొందుటకు నిలబడాల్సి వుంది (2 కొరింథీ 5:10).
4) నరకాన్ని బట్టి - "కావున మేము ప్రభువు విషయమై భయమునెరిగి మనుష్యులను ప్రేరేపించుచున్నాము (2 కొరింథీ 5:11). నరకం **వేడిగా** ఉంటుంది, పరలోకం **తీపిగా** ఉంటుంది. **"యేసు రక్షిస్తాడు"** (లూకా 16:19-31; మార్కు 9:42-48).
5) **క్రీస్తుప్రేమ** మనలను బలవంతం చేయుచున్నది (2 కొరింథీ 5:14).
6) **రక్షింపబడుట ద్వారా ప్రజలు ఆశీర్వదించబడతారు,** నూతన సృష్టిని పొందుతారు (2 కొరింథీ 5:17).
7) దేవుడు మనకు **సమాధాన పరచు పరిచర్యను** ఇచ్చాడు (2 కొరింథి 5:18), దేవుని మానవుని కలపడమే ఈ పని.
8) మనం **క్రీస్తు రాయబారులం** (2 కొరింథీ 5:20).
9) "భళా నమ్మకమైన మంచిదాసుడా'' అని క్రీస్తు మనతో చెప్పునట్లు (మత్త 25:21).
10) ఆత్మల సంపాదకులు **శ్రేష్ఠమైన క్రైస్తవులు** (మత్త 4:19).
11) వారు నిత్యం నక్షత్రముల వలె **వెలుగుతారు** (దానియేలు 12:3).
12) క్రీస్తు ఎదుట సిగ్గు పడనక్కర్లేకుండా ఉండేందుకు (1 యోహాను 2:28).
13) అవసరం గొప్పగా వుంది, కొద్ది మందే పనివారున్నారు (ఆత్మల సంపాదకులు) (మత్తయి 9:36-38).
14) **యేసు** ఆత్మల సంపాదకుడు (యోహాను 4:లూకా 19:10).
15) **రిక్తహస్తాలు** లేకుండా ఉండేందుకు (యెషయా 3:17, 18).
16) ఆత్మలను సంపాదించుటకు మనకు సమయం తక్కువగా ఉంది (యోహాను 9:4). పరలోకంలో ఆత్మలను సంపాదించలేము.
17) భారతదేశాన్ని పాపం నుండి, తీర్పునుండి, చెడు ప్రభుత్వం నుండి కాపాడేందుకు ఒకే ఒక నిరీక్షణ ఆత్మల సంపాదన (యెహె 22:30).
18) ఆత్మల సంపాదన, శిష్యులను తయారు చేసే దర్శనం లేకపోతే మనం **నశిస్తాం** (సామె 29:18).
19) ఆత్మల సంపాదన క్రీస్తును మహిమ పరుస్తుంది. ప్రజలు రక్షింపబడినప్పుడు వారు దేవుని స్తుతిస్తారు.
20) ఆత్మల సంపాదకులు **తెలివైనవారు,** బైబిలును బాగా **ఎరిగినవారు, నిర్భయులు.**
21) (సువార్తను) "ఇయ్యుడి, అప్పుడు మీకియ్యబడును'' (లూకా 6:38).
22) ప్రపంచమంతట ఆత్మలను సంపాదించే సంఘాలను స్థాపించుటకు, కట్టుటకు.
23) సాతాను గాయపరచుటకు, పరలోకాన్ని సంతోషింప జేయుటకు (లూకా 15:3-7).
23) దేవ దూతలకు లేని **ఆధిక్యత** (అ. కా 10:3-8).
25) నీవు క్రీస్తు కొరకు సంపాదించిన వారు పరలోకంలో నీకు వందనాలు చెల్లిస్తారు, నిన్ను ఎల్లప్పుడు ప్రేమిస్తారు.
26) ఆత్మల సంపాదన అనే చిన్న విషయంలో నమ్మకంగా ఉన్నవారికి **గొప్ప సేవా అవకాశాలను** దేవుడిస్తాడు (ఈ జీవితకాలంలో మరియు రాబోవు కాలంలో) (మత్త 25:21).
27) దేవుడు నిన్ను వాడుకొనుట గొప్ప విషయం.
28) నీవు లోకాన్ని క్రీస్తుకు సంపాదించకపోతే, లోకం లేదా మతం వారిని సాతానుకు సంపాదించి పెడుదాయి.



29) "సువార్తను ప్రకటింపకపోయినయెడల నాకు శ్రమ'' (1 కొరింథీ 9:16, లూకా 12:47).
30) జీవితాన్ని గడుపుటకు ఆత్మల సంపాదన ఎంతో ఉత్తేజితమైన మార్గం.
31) లక్షలాది మంది దానిలో ఉండే **విస్తరణ గొలుసును** నీవు స్థాపిస్తావు (2 తిమో 2:2)
32) **యేసు త్వరలో రాబోతున్నాడు!!**
33) ఆత్మల సంపాదన ప్రజలపట్ల, దేవునిపట్ల నీ ప్రేమను అధికం చేస్తుంది.
34) గతంలో క్రైస్తవుల ఉదాహరణ. ఉదా : హతసాక్షులవడం (ప్రకటన 17:6).
35) **స్నేహితులను చేసికొనుటకు ఇది శ్రేష్టమైన విధానం.**
36) ఇది నీ సంఘానికి **ఐక్యతను, సంతోషాన్ని** తెస్తుంది.
37) నీవు గొప్ప వ్యక్తిని క్రీస్తు కొరకు సంపాదించవచ్చును.

## 13. బహుమానాలు

దేవుడు రక్షణను వరంగా ఇచ్చాడని దేవుని వాక్యం మనకు బోధిస్తుంది. దానికొరకు మనం పనిచేయం (ఎఫెసీ 2:8, 9, 10). కేవలం దానిని మనం స్వీకరిస్తాం, అది మనదవుతుంది. ఒక్కసారి మనం స్వీకరించిన తరువాత దానిని మనం పోగొట్టుకోము (యోహాను 10:28).

ప్రశ్న: నేను రక్షింపబడ్డాను గనుక ఎలాంటి చెడు ఫలితాలు లేకుండ ఇప్పుడు వెళ్లి పాపం చేయవచ్చునా?

**జవాబు:** అలా కాదు, ఎందుకంటే: ఎ) దేవుడు ఇప్పుడు శిక్షిస్తాడు, మనం విచారిస్తాం; బి) పరలోకంలో మన ప్రతి ఫలాన్ని పోగొట్టుకుంటాం.

**I. *పరలోకంలో ప్రతి ఫలాల ప్రకటన:***

-"ఇదిగో త్వరగా వచ్చుచున్నాను. వాని వాని క్రియల చొప్పున **ప్రతివానికిచ్చుటకు నేను సిద్ధపరచిన జీతము** నా యొద్ద ఉన్నది'' (ప్రకటన 22:12).

-"ప్రభువు వలన **స్వాస్థ్యమును ప్రతిఫలముగా పొందుదుమని** యెరుగుదురు గనుక, మీరేమి చేసినను అది మనుష్యుల నిమిత్తము కాక ప్రభువు నిమిత్తమని మనస్ఫూర్తిగా చేయుడి. మీరు ప్రభువైన క్రీస్తుకు దాసులై యున్నారు. **అన్యాయము చేసిన వానికి తాను చేసిన అన్యాయము కొలది మరల లభించును,** పక్షపాతముండదు'' (కొలొ 3:23-25).

-"ఎందుకనగా, తాను జరిగించిన క్రియల చొప్పున, **అవి మంచివైనను సరే చెడ్డవైననుసరే,** దేహముతో జరిగించిన వాటి ఫలమును ప్రతివాడును **పొందునట్లు** మనమందరమును క్రీస్తు న్యాయ పీఠము యెదుట ప్రత్యక్షము కావలయును'' (2 కొరింథీ 5:10).

- "దాసుడైనను స్వతంత్రుడైనను మీలో ప్రతివాడును ఏ **సత్కార్యము** చేయునో దాని ఫలము ప్రభువు వలన పొందునని మీరెరుగుదురు'' (ఎఫెసీ 6:8).

- "క్రీస్తు యేసునందు, దేవుని ఉన్నతమైన పిలుపునకు కలుగబోవు **బహుమానమును** పొందవలెనని, గురి యొద్దకే పరుగెత్తుచున్నాను'' (ఫిలి 3:14).

- "అతడు (మోషే) ప్రతి ఫలముగా కలుగుబోవు **బహుమానమందు** దృష్టియుంచెను'' (హెబ్రీ 11:26).

- **"పరలోకమందు మీ కొరకు ధనమును** కూర్చుకొనుడి. . . '' (మత్తయి 6:19, 20).

- ". . . . నిత్య రాజ్యములో **ప్రవేశము మీకు సమృద్ధిగా** అనుగ్రహింపబడును'' (2 పేతు 1:11)

- "మనలో ప్రతివాడును తన్ను గురించి దేవునికి లెక్క యొప్పగింపవలెను'' (రోమా 14:12). విశ్వాసి క్రియలకు తీర్పు తీర్చుటకు ప్రతిఫలాన్ని పంచుటకు క్రీస్తు వస్తాడు. పాపాల విషయమై విశ్వాసి తీర్పు

తీర్చబడడు ( యోహా 5:24). క్రీస్తు మన పక్షాన సిలువలో ఆ తీర్పును పొందాడు (2 కొరింథీ 5:21). క్రీస్తు రాకడలో వాటి గురించి లెక్క యొప్పగించాల్సిన అవసరం మనకు లేదు. అయితే ఈ జీవిత కాలంలో తాను చేసిన పాపాల నిమిత్తం శిక్షింపబడతాడు (హెబ్రీ 12:7-11). కాని ఎప్పుడైతే క్రీస్తు వస్తాడో, అప్పుడు **తలాంతులను** ఎంత బాగా వాడామో వాటి విషయం తీర్పు తీర్చబడుతుంది (మత్తయి 25:14-30). **డబ్బును** (లూకా 19:11-27) మరియు **అవకాశాలను** (మత్తయి 20:1-16). దేవుడు మనకప్పగించిన వాటిని రక్షణ దేవుని ఉచితమైన వరం (రోమా 6:23), అది దేవుని కృప నుండి వస్తుంది (ఎఫెసీ 2:8), యాకోబు మనం క్రియల వలన రక్షింపబడ్డామని చెప్పినప్పుడు (యాకోబు 2:24). దాని అర్థం క్రియలను చేయించే విశ్వాసం (2:22, 26). మనం కృప ద్వారా రక్షింపబడినప్పటికీ, సత్క్రియలు చేయుటకే రక్షింపబడ్డాము (ఎఫెసీ 2:8-10). పరలోకంలో ధనాన్ని సమకూర్చుకునే అవకాశాన్ని విశ్వాసులకు ప్రభువు ఇచ్చాడు (మత్తయి 6:20). దేవుని నిత్యరాజ్యంలోకి సమృద్ధియైన ప్రవేశం పొందుటకు (2 పేతు 1:11).

## II. పరలోకంలో దేని నిమిత్తం ప్రతిఫలం పొందుతాం?

1) తలాంతులను, డబ్బును, అవకాశాలను ఆయన పని నిమిత్తం వాడుటలో ప్రదర్శించిన **నమ్మకత్వానికి** కొద్దిగా విత్తితే కొద్దిపాటి పంటనే కోస్తాము, విస్తారంగా విత్తితే విస్తారమైన పంటను కోస్తాం. "గృహ నిర్వాహకులలో ప్రతివాడును నమ్మకమైన వాడై యుండుట ఆవశ్యము'' (1 కొరింథీ 4:2).
2) **క్రీస్తు కొరకు ఆత్మల పంటను కోసినందుకు.** "కోయువాడు జీతము పుచ్చుకొనును'' (యోహా 4:35,36, 37)
3) **శ్రమలను, హింసలను ఓపికతో సహించినందుకు.** "క్షణమాత్రముండు మా చులకని శ్రమ మా కొరకు అంతకంతకు ఎక్కువగా నిత్యమైన మహిమ భారమును కలుగజేయుచున్నది'' (2 కొరింథీ 4:18).
4) **"నీతి మార్గము ననుసరించి నడుచుకొనునట్లు ఎవరు అనేకులను త్రిప్పుదురో** వారు నక్షత్రము వలె నిరంతరమును ప్రకాశించెదరు'' (దాని 12:3).
5) **"వాటిని (దేవుని ఆజ్ఞలను) గైకొనుట వలన గొప్ప లాభము కలుగును"** (కీర్త 19:11).
6) **నీతి నిమిత్తం హింసింపబడినందుకు (మత్త 5:10). యేసుక్రీస్తు నిమిత్తం జనులు మిమ్మును హింసించి మీ మీద అబద్ధముగా చెడ్డమాట లెల్ల పలుకునప్పుడు మీరు ధన్యులు.** సంతోషించి ఆనందించుడి. పరలోకంలో మీ ఫలము అధికమగును (మత్త 5:10-12).
7) రహస్యంగా **డబ్బు** ఇచ్చినందుకు (మత్త 6:4).
8) రహస్యంగా **ప్రార్థించినందుకు** (మత్త 6:6)
9) రహస్యంగా **ఉపవాసమున్నందుకు** (మత్త 6:18)
10) **ఆధిత్యమిచ్చినందుకు** - నీతిమంతుని, ప్రవక్తను, ఆహ్వానించినందుకు, సహాయపడినందుకు (మత్త 10:41). నీవు ప్రవక్తను లేదా నీతిమంతుని ఆహ్వానిస్తే, నీవు ప్రవక్త లేదా నీతి మంతుని ఫలాన్ని పొందుతావు.
11) శిష్యునికి **ఒక గిన్నెడు చన్నీళ్లు** ఇచ్చునో వాడు తన ఫలమును పోగొట్టుకొనడు (మత్తయి 10:42). మనం చేసే స్వల్పమైన ప్రతి చిన్న కార్యాన్ని గమనించి, ్తా దానికి ప్రతిఫలమిస్తానని ఆయన వాగ్దానం చేస్తున్నాడు.
12) ప్రజలు నిన్ను **ద్వేషించి, వెలివేసి,** నిందించి నీ పేరు చెడ్డదని **కొట్టివేసినప్పుడు** మీరు ధన్నులు. ఆ దినమందు మీరు సంతోషించి గంతులు వేయుడి; ఇదిగో **మీ ఫలము పరలోకమందు గొప్పదైయుండును** (లూకా 6:22,23).
13) లూకా 6:27-31,35 ప్రకారం చేస్తే నీవు **గొప్ప ఫలాన్ని** పొందుతావు:



ఎ) శత్రువులను ప్రేమించినప్పుడు.
బి) నిన్ను ద్వేషించు వారికి మేలుచేసినప్పుడు.
సి) శపించు వారిని ఆశీర్వదించి నప్పుడు.
డి) బాధించు వారి కొరకు ప్రార్థించినప్పుడు.
ఇ) ఒక చెంప మీద కొట్టిన వానికి మరో చెంపను చూపెట్టినప్పుడు.
యఫ్) పై బట్టను ఎత్తుకొని పోవు వానికి అంగీని కూడా ఇచ్చివేసినప్పుడు.
జి) అడుగు ప్రతి వానికి ఇచ్చినప్పుడు.
హెచ్) మీ సొత్తు ఎత్తుకొని పోవు వానిని మరల అడగనప్పుడు.
జె) తిరిగి పొందుదునని ఆశించకుండా ఇచ్చివేసినప్పుడు, దుష్టలోకంలో శ్రమలను భరించినందుకు, సహించినందుకు తగిన ప్రతి ఫలాన్ని పొందుతావు.

"సహించు వారమైతే ఆయనతో కూడ ఏలుదుము. ఆయనను ఎరుగమంటే మనలను ఆయన మనలను ఎరగనను'' (2 తిమోతి 2:12).

14) **సువార్తను ప్రజల జీవితంలో నాటి, నీరు పోస్తే** ఫలాన్ని పొందుతావు. "నాటువాడును నీళ్లు పోయువాడును ఒక్కడే. ప్రతి వాడు తాను చేసిన కష్టం కొలది జీతము పుచ్చుకొనును''(1 కొరింథీ 3:8).
15) **నిత్యత్వపు విలువలను** మనం కలిగివున్నప్పుడు, క్రీస్తు పునాది మీద బంగారము, వెండి, **వెలగల** రాయితో నిత్యత్వపు విలువగల పనులను చేస్తే ప్రతిఫలాన్ని పొందుతాము (1కొరింథీ 3:11-15). మన పని పరీక్షలో నిలిచినచో ఫలాన్ని పొందుతాం(3:14). ఒకని పని కాల్చివేయబడిన యెడల వానికి నష్టం కలుగును కాని అతడు తనమట్టుకు రక్షింపబడునుగాని అగ్నినుండి తప్పించుకొన్నట్లు రక్షింపబడును (1కొరింథీ 3:15). ఽక్రీస్తు న్యాయపీఠం యెదుట మన జీవిత క్రియల నాణ్యతను బట్టి ఫలాన్నిపొందుతాం.
16) నేను **ఇష్టపూర్వకంగా సువార్తను ప్రకటించినచో, ప్రతిఫలాన్ని** పొందుతాను (1కొరింథీ 9:16-17).
17) క్రీస్తును సేవించుటలో **సాత్వీకతను** కలిగివుంటే ఫలాన్ని పొందుతాం. సాత్వీకులు ధన్యులు, వారు భూలోకమును స్వతంత్రించుకొందురు (మత్తయి 5:5). వెయ్యేండ్ల పాలనలో భూభాగాన్ని యాజమాన్యంగా పొందుతాం.
18) "... ఈ **ధైర్యమును** విడిచి పెట్టకుడి, దానికి ప్రతిఫలంగా గొప్ప బహుమానము కలుగును'' (హెబ్రీ 10:35).
19) **ఇతర విశ్వాసులతో నీవు ఏ విధంగా వ్యవహరిస్తావో** దానిని బట్టి ఫలం ఉంటుంది. " మీరు చేసిన కార్యమును, మీరు పరిశుద్ధులకు ఉపచారముచేసి ఇంకను ఉపచారము చేయుచుండుటచేత తన నామమునుబట్టి చూపిన ప్రేమను మనచుటకు దేవుడు అన్యాయస్థుడుకాడు'' (హెబ్రీ 6:10).
20) **కాపరి పరిచర్యను** ఇతరులకు ఎలాగు జరిగించామో దానినిబట్టి ఫలాన్ని పొందుతాము. "మీపైని నాయకులుగా ఉన్నవారు **లెక్క ఒప్పచెప్పవలసిన** వారివలె మీ ఆత్మలను కాయుచున్నారు; వారు ద:ఖములో ఆ పని చేసిన యెడల మీకు నిష్ప్రయోజనము గనుక దు:ఖముతో కాక ఆనందంతో చేయునట్లు వారి మాట విని, వారికి లోబడియుండుడి'' (హెబ్రీ 13:17).
21) **దేవుడిచ్చిన సామర్థ్యాలను మనం ఏ విధంగా వాడుతామో** దానినిబట్టి ఫలాన్ని పొందుతాము. "నీవు కొంచెంలో నమ్మకముగా ఉంటివి గనుక పది పట్టణముల మీద అధికారివై యుండుము'' (లూకా 19:17).
22) **డబ్బును మనం ఎలాగు వాడుతామో** దానినిబట్టి ఫలాన్ని పొందుతాం. " ఇహమందు ధనవంతులైన

వారు ... ఇతరులకు పాలిచ్చువారై ఉండవలెనని వారికి ఆజ్ఞాపించుము'' (1తిమోతి 6:17-19). " వారు వాస్తవమైన జీవమును సంపాదించుకొను నిమిత్తము, **రాబోవు కాలమునకు** మంచి పునాది కొరకు వేసికొనుచున్నారు'' (1తిమోతి 6:19).

23) క్రీస్తు కొరకు మనమెంత **శ్రమననుభవించుచున్నామో** దానినిబట్టి ప్రతిఫలాన్ని పొందుతాము. "క్షణ మాత్రముండు మా చులకని శ్రమ మా కొరకుఅంతకు ఎక్కువగా నిత్యమైన మహిమ భారమును కలుగజేయుచున్నది'' (2 కొరింథీ 4:18; రోమా 8:18; 1పేతురు 4:12,13; 2 తిమోతి 2:12).

24) **మన కొరకు దేవుడు ఎంపిక** చేసిన పందెంలో మనమెలా **పరుగెత్తుచున్నామో** దానినిబట్టి ఫలాన్ని పొందుతాము. "...బహుమానము పొందునట్లు పరుగెత్తుడి'' (1కొరింథీ 9:24).

25) **పాపాన్ని మనమెంత నియంత్రిస్తామో** దానినిబట్టి ఫలాన్ని పొందుతాం. "మరియు పందెమందు పోరాడు ప్రతివాడు అన్ని విషయములయందు మితముగా ఉండును.వారు క్షయమగు కిరీటమును పొందుటకు; మనమైతే అక్షయమగు కిరీటమును పొందుటకును మితముగా ఉన్నాము'' (1కొరింథీ 9: 25,26,27).

26) **శోధనలకు** మనం స్పందించిన విధానాన్నిబట్టి ఫలాన్ని పొందుతాము. "మరణమువరకు నమ్మకముగా ఉండుము. నేను నీకుజీవకిరీటమిచ్చెదను'' (ప్రకటన 2:10).

27) **ప్రభువు ప్రత్యక్షతను ఎంతగా ప్రేమిస్తున్నామో** దానినిబట్టి ఫలాన్ని పొందుతాము. "ఇకమీదట నాకొరకు **నీతి కిరీటము**ంచబడియున్నది. ఆ దినమందు నీతిగల న్యాయాధిపతియైన ప్రభువుఅది నాకును, నాకు మాత్రమే కాకుండ తన ప్రత్యక్షతను అపేక్షించు వారికందరికిని అనుగ్రహించును'' (2 తిమోతి 4:8).

28) **ప్రతిదీ ప్రభువుకు చేస్తున్నట్లు హృదయపూర్వకముగా చేయుటనుబట్టి** ఫలాన్ని పొందుతాము. "మీరేమి చేసినను అది మనుష్యుల నిమిత్తముకాక ప్రభువు నిమిత్తమని మనస్పూర్తిగా చేయుడి; మీరు ప్రభువైన క్రీస్తుకు దాసులైయున్నారు'' (కొలొ 3:23,24).

29) **దేవుని వాక్యానికి మరియు మందను మేపుటలో** ఎంత నమ్మకముగా ఉన్నామో దానినిబట్టి ఫలాన్ని పొందుతాము. "మీ మధ్యనున్న దేవుని మందను ...కాయుడి...ప్రధాన కాపరి ప్రత్యక్షమైనప్పుడు మీరు వాడబారని మహిమ కిరీటమును పొందుదురు'' (1 పేతురు 5:2-4).

## 111. మన ప్రతి ఫలాలేమై ఉంటాయి?

క్రైస్తవ ప్రతి ఫలాన్ని కొన్ని సార్లు 'బహుమానం' (1కొరొంథీ 9:4) అని, మరికొన్ని సార్లు 'కిరీటం' (1కొరొంథీ 9:25) అని పేర్కొనబడింది. గెలుచుకొగల ఐదు కిరీటాలు:

1) **అక్షయ కిరీటము**- శరీరమును అన్ని విషయాలలో మితముగా ఉంచుకొని దేవుని కొరకు గొప్ప కార్యములనకు చేయు వారు పొందుతారు (1కొరింథీ 9:25-27).

2) **అతిశయ కిరీటము** - క్రీస్తు కొరకు ప్రజలను సంపాదించువారు పొందుతారు (1థెస్స 2:19,20).

3) **జీవ కిరీటము** - శోధన సహించునంతగా క్రీస్తును ప్రేమించువారు పొందుదురు (యాకోబు 1:12; ప్రకటన2:10)

4) **నీతి కిరీటము** - క్రీస్తు రెండవ రాకడను ప్రేమించువారు పొందుదురు (2తిమోతి 4:8).

5) **మహిమ కిరీటము** - దేవుని మందనునమ్మకముగా కాయు కాపరులు, బోధకులు నొందుదురు (1పేతురు 5:2-4).

6) **ప్రభువు ఆమోదం** -భళా, నమ్మకమైన మంచి దాసుడా, నీవు ఈ కొంచెములో నమ్మకముగా ఉంటిని, నిన్ను అనేకమైన వాటి మీద నియమించెదను'' (మత్తయి 25:21).



7) **అనేకమైన వాటి మీద అధిపతి**- "సహించువారమైతే ఆయనతో కూడ ఏలుదుము'' (తిమోతి 2:12). "వారు యుగయుగములు రాజ్యము చేయుదురు'' (ప్రకటన 22:5).

8) **పది పట్టణములమీద, ఐదు పట్టణములమీద అధికారం** - "నీవు ఈ కొంచెంలో నమ్మకముగా ఉంటివి గనుక పది పట్టణములమీద అధికారివైయుండుము'' (లూకా 19:17).

9) **సమస్తాన్ని స్వాస్థ్యంగా పొందుతాము**- "జయించువాడు వీటిని స్వతంత్రించుకొనును'' ప్రకటన 21:7); ఆయన సింహాసనము మీద క్రీస్తుతో కూడ మనం కూర్చొనవచ్చును (ప్రకటన 3:21). మనలను ఆయన రాజులుగాను, యాజకులనుగాను చేసెను, భూలోకమందు మనం ఏలుదుము (ప్రకటన 5:10).

10) **ఆయన దాసులు ఆయనను సేవించెదరు** - " ఆయన దాసులు ఆయనను సేవించెదరు'' (ప్రకటన 22:3,4).

## 1V. మనం ఫలాలను ఏ విధంగా పోగొట్టుకుంటాం?

ఫలాలను సంపాదించుకొనిన ఒకడు పాపంలో జీవించుట ద్వారి పోగొట్టుకోగలడా? ఈ క్రింది వచనాటు 'అవును' అని చెబుతున్నాయి:

1) **పడిపోవుట ద్వారా, ఉన్నదానిని గట్టిగా పట్టుకోపోవుట ద్వారా**,- "ఎవడు నీ కిరీటమును అపహరింపకుండునట్టు నీకు కలిగిన దానిని గట్టిగా పట్టుకొనుము'' (ప్రకటన 3:11),

2) **వంచకులను అనుసరించుట ద్వారా**,- "...వంచకులు అనేకులు లోకములో బయలుదేరి యున్నారు'' (2 యోహాను 7).

3) **మనలను మనం పరిశీలన చేసికోలేకపోవడం వలన**, - "మేము మీ మధ్యను నెరవేర్చిన కార్యములను చెడగొట్టుకొనక మీరును పూర్ణఫలము పొందునట్లు జాగ్రత్తగా చూసుకొనుడి'' (2 యోహాను 8).

4) **దేవ దూతలను ఆరాధించుట ద్వారా**, - "అతివినయాసక్తుడై దేవదూతలారాధనయందు ఇచ్ఛ కలిగి...శిరస్సును హత్తుకొనని వాడు..'' (కొలొ2:18,19).

5) **క్రీస్తు రాకడను అపేక్షించకుండ ఉండుట ద్వారా**,- " నా యజమానుడు ఆలస్యము చేయుచున్నాడని తన మనస్సులో అనుకొనువాడు *''(మత్తయి 24:48).*

*6)* **తప్పు చేయడం ద్వారా**, - "అన్యాయము చేసిన వానికి తాను చేసిన అన్యాయము కొలది మరల లభించును, పక్షపాతముండదు'' (కొలొ 3:2).

*7)* **క్రీస్తులో నిలిచి ఉండకపోవుట ద్వారా**, - ఇక్కడ క్రీస్తు సేవలో నమ్మకముగా ఉంటే, నిత్యత్వంలో ఆధిక్యత పొందుతాము. రక్షింపబడినప్పటినుండి సమాధి చేరేంత వరకు మనం చేసిన క్రియలు విశ్వాసులందరు, దేవదూతలందరు చూచునట్లు చిత్రించబి ఉంటాయి. "కాబట్టి చిన్న పిల్లలారా, ఆయన ప్రత్యక్షమగునప్పుడు ఆయన రాకడయందు మనము **ఆయన యెదుట సిగ్గుపడక ధైర్యము కలిగియుండునట్లు** మారాయనయందు నిలిచి యుండుడి.

**ప్రశ్న:** క్రీస్తు రాకడలో నీవు ధైర్యంగా ఉంటావా లేదా సిగ్గుపడతావా?

## V. ఈ క్రింది కారణాలను బట్టి బైబిలు దేవుని వాక్కు:

**i) ఐక్యత:** బైబిలు దేవునిచే 40 మంది రచయితలకు ఇవ్వబడింది. 1600 సంవత్సరాల కాలంలో, 66 గ్రంథాలతో. ఇందులో చరిత్ర, ప్రవచనం, శాస్త్రం, ధర్మశాస్త్రం, సిద్ధాంతం, నైతికత, మానవ జాతి ఆవిర్భావం, జీవిత చరిత్ర ఉన్నాయి. అయినా, ఏ విషయంలోనైనా రచయితలలో విబేధం

ఉన్నట్లు మనం చూడలేము. గతం, భవిష్యత్, నైతికత, ఆరంభం, ధర్మశాస్త్రం, వేదాంతం గురించి వారి వారి అభిప్రాయాలను తెలుపమని నీ 40 మంది స్నేహితులను అడిగితే, నీవు భిన్నాభిప్రాయాలను, అసమ్మతిని కనుగొంటావు. అయితే దేవుని మనస్సునుండి వస్తుందని బలంగా నిరూపిస్తూ బైబిలు ప్రతి విషయాలను నూటికి నూరుశాతం అంగీకరిస్తుంది.

**ii) నిర్దిష్టత:** క్రీ.శ. 1800 వరకు తెలియని వాస్తవాలు 26 పైగా బైబిలులో కలవు.

**iii)పురావస్తుశాస్త్రం:** పురావస్తుశాస్త్ర పరిశోధనలో ఏ ఒక్కటి బైబిలుకు విరుద్ధంగా లేదు సరికదా బైబిలు సత్యమని నిరూపించాయి.

**iv)నెరవేరిన ప్రవచనాలు:** క్రీస్తు 45పైగా పాతనిబంధన ప్రవచనాలను నెరవేర్చడం, 1940 నుండి 40 ప్రవచనాలు నెరవేరాయి.

**v)యేసుక్రీస్తు** బైబిలును దేవుని వాక్యం అని పిలిచాడు (యోహాను 10:35, మార్కు 7:13; లూకా 8:11)"విత్తనం . . . దేవుని వాక్యం"

**vi)**ఇతర గ్రంథాలకంటె మిన్నగా **అనంతమైన ఉన్నత బోధలను** ఇది కలిగివుంది. బైబిలు సత్యమైనది.

- మిగతా గ్రంథాలు సత్యంతోపాటు తప్పులను కలిగి వున్నాయి. బురదలో కలిసిన వజ్రాలవలె.
- బైబిలు కేవలం సత్యాన్ని కలిగి వున్నాయి. నిరూపించబడిన ప్రతి నైతిక సత్యం బైబిలులో కనుక్కోగలం.

## 14. బాప్తిస్మము

విశ్వాసులందరు రక్షింపబడిన తరువాత సాధ్యమైనంత త్వరలో బాప్తిస్మము పొందాలని దేవుడు ఆజ్ఞాపించాడు. దేవుని సలహాను తృణీకరించి 'బాప్తిస్మము పొందక' వున్న పరిసయ్యులు, శాస్త్రులవలె ఉండకుము. (లూకా 7:30) క్రీస్తు నూరుశాతం విధేయత, నూరుశాతం అవిధేయత చూపే అంశాలలో ఒకటి బాప్తిస్మము. నీవు ఎలా ఉంటావు?

**1) బాప్తిస్మము యొక్క అర్థం:**

ఎ) బాప్తిస్మము **"బాప్టిజో"** అనే గ్రీకు పదం నుండి వచ్చింది. ఆ పదానికి అర్థం - "పూర్తిగా తడచుట, మునుగుట, ద్రావణంతో నిండుగా కప్పబడుట". బాప్తిస్మము అంటే చిలకరింపు కాదు. చిలకరింపుకు గ్రీకుపదం (రాంటిజో), లేదా "పోయుట" అని కూడా అర్థం కాదు (గ్రీకులో లుక్కేయో).

బి) బాప్తిస్మము అనగా వ్యక్తితో, గుంపుతో, సందేశంతో లేదా ఒక సంఘటనతో **గుర్తింపు** కలిగి వుండుట. ఉదా: క్రైస్తవ బాప్తిస్మము (రక్షింపబడిన తరువాత నీటిలో మునుగుట) అనగా, సువార్త సందేశంలో, రక్షకునిగా క్రీస్తు అనే వ్యక్తితో, విశ్వాసుల గుంపుతో, వారి విశ్వాసంలో గుర్తింపు కలిగివుండుట.
- మోషే బాప్తిస్మము = ఇశ్రాయేలీయులను ఐగుప్తు నుండి మోషే నాయకత్వంలో తీసికొనివచ్చిన విధానంతో గుర్తించబడుట (1 కొరింథీ 10:2).

సి) బాప్తిస్మము ఈ క్రింది విషయాలను నమ్ముతామని **చిత్రీకరిస్తుంది మరియు బహిరంగంగా ప్రకటిస్తుంది:**

-యేసుక్రీస్తు మరణ, సమాధి మరియు పునరుత్థానాల సువార్త ద్వారా మనం రక్షింపబడ్డాము (1 కొరింథీ 15:1-4)

-మనం నీటిలోకి **వెళ్తుండగా,** సిలువ మీద **క్రీస్తు మరణంలోను** మరియు మన పాత జీవన విధానాలకు మరణించామని గుర్తించుకుంటాం.



-మనం **నీటిలోకి/మునుగుతూ ఉండగా,** సమాధిలో, **క్రీస్తు సమాధిలోను** మరియు పాత పురుషుని సమాధితోను (పాత పాప స్వభావం, పాత పాపపు అలవాట్లు, పాత పాపపు జీవనశైలి) (రోమా 6:6) గుర్తించుకుంటాం.

-మనం నీటిలోనుండి పైకి లేస్తూ ఉండగా, క్రీస్తు శరీర పునరుత్థానంతో గుర్తంచబడతాం మరియు క్రీస్తుతో నూతన జీవన విధానం కొరకు తిగి లేస్తున్నామని ప్రకటిస్తాము (నూతన జీవం) మరియు ఒక రోజున మరణం నుండి తిరిగి లేస్తామని క్రీస్తు రాకడలో (రోమా 6:1-6). "కాబట్టి తండ్రి మహిమవలన క్రీస్తు మృతులలో నుండి యేలాగు లేపబడెనో, ఆలాగే మనమును నూతన జీవము పొందిన వారమై నడుచుకొనవలెను" (4వ).

**2) బైబిలు బాప్తిస్మము యొక్క షరతులు:**

ఎ) **సరైన అభ్యర్థి - విశ్వాసి:** పసిపిల్లలుకాదు (అ. కా 8:36, 37) "నాకు బాప్తిస్మమిచ్చుటకు ఆటంకమేమి? అని నపుంసకుడు అడిగెను. అందుకు ఫిలిప్పు ఈ విధంగా బదులిచ్చాడు, నీవు నీ పూర్ణ హృదయంతో విశ్వాసముంచిన యెడల నీవు బాప్తిస్మము పొందవచ్చును. అందుకు నపుంసకుడు బదులిస్తూ, "యేసుక్రీస్తు దేవుని కుమారుడని నేను నమ్ముచున్నాను" (అ. కా 8:36,37). పసి పాప నమ్మలేదు. శిశు బాప్తిస్మమును లేఖనాలు అనర్హమైనదిగా కొట్టిపారేస్తున్నాయి. నీవు శిశు బాప్తిస్మమును పొందితే, నీవు రక్షింపబడి, బైబిలు ప్రకారం బాప్తిస్మం పొందాల్సిన అవసరం ఉంది.

బి) **సరైన విధానం - ముంచడం** (మార్కు 1-9-11) ఐతియోపీయుడైన నపుంసకుడు ముంచబడ్డాడు: "ఫిలిప్పు నపుంసకుడు ఇద్దరును నీళ్లలోనికి దిగిరి" (అ. కా. 8:38). యేసు నీటిలో ముంచబడ్డాడు: "ఆయన నీళ్లలో నుండి ఒడ్డుకు వచ్చుచుండగా". . . (మార్కు 1:10).

**ప్రశ్న:** యేసు నీటిలో మునిగితే కాథోలిక్ చిలకరింపును ఎంచుకుని యేసు మాదిరిని నీవెందుకు తిరస్కరిస్తున్నావు? యేసుకంటె మెరుగ్గా నీవెరుగుదువా?

**ప్రశ్న:** శిశువును నీటిలో ముంచడం గాని, చిలకరించినట్లుగాని పేర్కొన్న ఒక వచనాన్ని బైబిలులో కనుక్కొనుము? ఇంతవరకు ఏ ఒక్కడు కనుక్కోలేకపోయాడు. ఇంకానీవు శిశువు చిలకరింపునే అనుసరిస్తూ వుంటే, నీవు యేసుక్రీస్తు కంటెను, బైబిలు కంటెను **సంఘు సాంప్రదాయాన్నే** ఎక్కువగా ప్రేమిస్తున్నావని చూపిస్తుంది. ఈ తప్పుకై పశ్చాత్తాపపడుము.

సి) **సరైన ప్రేరణ - క్రీస్తు ఆజ్ఞకు విధేయత:** "కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రి యొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి" (మత్తయి 28:19, 20). క్రీస్తు కొరకైన మన ప్రేమకు పరీక్ష బైబిలు బాప్తిస్మము. బాప్తిస్మము మనలను నరకం నుండి లేదా పాపాలనుండి రక్షింపలేదు, కేవలం క్రీస్తు రక్తమే చేయగలదు, నీరుకాదు.

డి) **సరైన అధికారం - హిత సిద్ధాంతం గల స్థానిక సంఘము** (అ.కా 2:41-47): "కాబట్టి అతని వాక్యము అంగీకరించిన వారు బాప్తిస్మము పొందిరి; ఆదినమందు ఇంచుమించు మూడు వేలమంది చేర్చబడిరి"(41వ). వీరు అపొస్తలుల బోధయందును ఎడతెగక యుండిరి. మరియు ప్రభువు రక్షణ పొందుచున్న వారిని అనుదినము వారితో చేర్చుచుండెను (47వ). తప్పుడు సిద్ధాంతాన్ని బోధించే సంఘంలో నీవు బాప్తిస్మము పొందివుంటే (మర్మోను, యెహోవా సాక్షులు, సెవెంత్ డే అడ్వెంటిస్ట్‌లు) లేదా బాప్తిస్మము చెల్లిపోయిందని చెప్పె సంఘంలో (అ. కా 19:1-5), నీవు అబద్ధపు

సంఘంలో విడిపోవుటకు తిరిగి బాప్తిస్మము పొంది, బహిరంగంగా నిజమైన బైబిలు, యేసుక్రీస్తు ప్రభువుతో, అపొస్తులుల సిద్ధాంతాన్ని బోధించే సంఘంతో గుర్తింపును కలిగివుండాలి.

**3) ఎందుకు విశ్వాసులు బాప్తిస్మము పొందాలి?**

ఎ) నీతి యావుత్తు ఆ విధంగా జరుగునట్లు యేసు నీటిలో ముంచడం ద్వారా బాప్తిస్మము పొందెను (మత్త 3:13-17). అనగా నీతిగా జీవించుటలో భాగంగా మనం అనుసరించినదగిన మాదిరి.

బి) తన శిష్యులు బాప్తిస్మమిచ్చుటను క్రీస్తు ఆమోదించాడు (యోహాను 4:1, 2)

సి) ఆయన సన్నిధి సదాకాలము మనతో ఉంటుందని వాగ్దానం చేస్తూ ప్రజలు బాప్తిస్మము పొందాలని క్రీస్తు ఆజ్ఞాపించాడు (మత్తయి 28:18-20).

డి) ఆదిమ సంఘం బాప్తిస్మమునకు ముఖ్య స్థానాన్ని ఇచ్చింది, విశ్వాసులు బాప్తిస్మము లేకుండ ఉండే ఆలోచనే చేయలేదు. ఉదా. పెంతెకొస్తు నాడు మూడు వేలమంది (అ.కా 2:38, 41); సమరయ విశ్వాసులు (అ. కా 8:1-13); ఐతియొపీయుడైన నపుంసకుడు (అ.కా. 8:36-39); పౌలు (అ.కా. 9:18); కొర్నేలీ కుటుంబం (అ.కా 10:47, 48) లూదియ మరియు ఫిలిప్పీ చెరసాల నాయకుడు అ. కా 16:15, 33);క్రిస్పు మరియు కొరింథీయులు (అ. కా 18:8); యోహాను శిష్యులు తిరిగి బాప్తిస్మము పొందిరి (అ.కా 19:5).

ఇ) మనుష్యుల వ్యర్థమైన మానవ చిలకరింపు సంప్రదాయాన్ని కంటె, మనం యేసుక్రీస్తును, బైబిలును ప్రేమిస్తున్నామని విధేయత చూపుటకు ఇష్టపడుతున్నామని అది నిరూపిస్తుంది (1 పేతురు 1:18).

యఫ్) క్రీస్తు సిద్ధాంతంలోనికి బాప్తిస్మము సిద్ధాంతం మూల సూత్రం (హెబ్రీ 6:1, 2). ప్రాముఖ్యం కానిది కాదది. మృతమైన క్రియలు, దేవునిపట్ల విశ్వాసం, పునరుత్థానం, తీర్పు ఎలాగు ప్రాముఖ్యమైనవో ఇది కూడ ముఖ్యమైనదే.

జి) నూతన నిబంధనలో బాప్తిస్మము పొందిన ప్రతి ఒక్కరు పెద్దవారు. "యేసుక్రీస్తు దేవుని కుమారుడని నేను నమ్ముచున్నాను'' అని చెప్పినవారే. (అ. కా 8:37).
శిశువులు ఇలా విశ్వాసముంచలేరు, చెప్పలేరు (1 పేతురు 3:21).

హెచ్) మంచి మనస్సాక్షిని కలిగి వుండుటకు, దేవుని పట్ల మంచి మనస్సాక్షిని కలిగి వుండుటకు కేవలం నీట ముంచబడడమే జవాబు.

ఐ) కేవలం నీటిలో ముంచడమే మన పాపాలకై క్రీస్తు మరణించిచి, మన పాప విధానాలకు సమాధి, క్రీస్తులో నూతన జీవితం మనం తిరిగి లేచుటను సూచిస్తుంది.

జె) ఆదిమ సంఘం రచయితల ప్రకారం క్రీ.శ. 300 వరకు కేవలం నీటలో మునగడమే బాప్తిస్మము యొక్క విధానంగా ఉంది. రోమన్ కాథోలిక్ సంఘం దానిని మార్చి వేసింది.

**4) బాప్తిస్మమును గురించి తెలుసుకొనుటకు చదవవలసిన బైబిలు భాగాలు:**

యేసు బాప్తిస్మము (మత్తయి 3:13-16; మార్కు 1:9-11); పెంతెకొస్తునాడు 3000 మంది విశ్వాసులు (అ.కా 2:37-47) సమరయులు మరియు సీమోను (అ. కా 8:1-25); ఐతియొపీయుడైన నపుంసకుడు (అ. కా 8:26-40); పౌలు (అ.కా 9:1-31); కొర్నేలీ కుటుంబం మరియు స్నేహితులు (అ.కా 10:1-48); లూదియ మరియు ఆమె కుటుంబం (అ. కా 16:12-15); ఫిలిప్పీ చెరసాల నాయకుడు, అతని కుటుంబం (అ. కా 16:16-40) యోహాను కుటుంబం మరియు అనేకమంది కొరింథీయులు (అ. కా 18:1-11 రోమా 6:1-13; 1 కొరింథీ 1:10-17; హెబ్రీ 6:1-2).

**ముగింపు:** నీవు ఏ విధానంలో  బాప్తిస్మం పొందుతావు? దేవుని విధానంలోనా లేదా సాతాను నకిలీ విధానంలోనా?



రక్షింపబడిన వెంటనే విశ్వాసులందరు బాప్తిస్మము పొందిరి. రక్షింపబడకముందే నీవు బాప్తిస్మము పొందితే, నీవు కేవలం ఆరిన పాపిగా నీటిలోకి వెళ్లి, తడిసిన పాపిగా బయటకు వచ్చావన్నమాట. ఇది బైబిలు బాప్తిస్మము కాదు.

ఒకవేళ నీవు రక్షింపబడి ఇంకా బాప్తిస్మము తీసికొనకపోతే, నీవు క్రీస్తు ఆజ్ఞకు అవిధేయత చూపుతున్నావు. క్రీస్తు మాదిరిని అనుసరించి నీటిలో ముంచబడడం ద్వారా బాప్తిస్మము పొందాలని కోరుకుంటున్నానని దయచేసి మీ పాస్టరు గారికి ఈ రోజే తెలియజేయుము.

## 15. దైవిక బిడ్డలను పెంచుటకు 20 ఉద్దేశాలు

1) వారి రక్షణ నిశ్చయతను ఎలాగు కలిగి వుండాలో ప్రతి బిడ్డకు చూపించుటకు (రోమా 10:13, 1యోహాను 5:11-13; యోహాను 1:12).

2) దేవుని చిత్తాన్ని నెరవేర్చుటకు తమ జీవితాలను సమర్పించుకోవాలని ప్రతిబిడ్డను ప్రోత్సహించుటకు (రోమా 12:1-2)

3) దేవుడు వారిని సృష్టించిన విధంగా వారిని వారు స్వీకరించుటకు ప్రతి బిడను నడిపించుటకు  (ఎఫెసీ 6:1-4)

4) దేవుని అధికారం క్రింద సంరక్షణ పొందేలా ప్రతి బిడ్డను నడిపించుటకు (ఎఫెసీ 6:1-4)

5) మంచి మనస్సాక్షిని కలిగివుండుటకు ప్రతి బిడ్డలో పనిచేయుటకు  (1 తిమో 1:19).

6) క్షమించే ఆత్మను ఎలా కలిగి వుండాలో ప్రతి బిడ్డకు చూపించుటకు  (ఎఫెసీ 4:32)

7) దూషింపబడినప్పుడు ఎలా స్పందించాలో ప్రతి బిడ్డకు చూపించుటకు  (1 పేతురు 2:23, 3:16)

8) నైతిక అపవిత్రతను ఎలాగు జయించాలో ప్రతి బిడ్డకు చూపించుటకు  (కీర్తన 119:11)

9) దేవుని వాక్యాన్ని ఎలాగు ధ్యానించాలో ప్రతి బిడ్డకు చూపించుటకు  (కీర్త 1:2, 3; యెహోషువా 1:8)

10) తమ స్నేహితులలో సువార్తను ఎలా పంచుకోవాలో ప్రతి బిడ్డకు చూపించుటకు  (రోమా 3:23; 6:33; 5:8, 10:13).

11) అనుదినం బైబిలు పఠన కార్యక్రమాన్ని ఎలాను కలిగి వుండాలో ప్రతి బిడ్డకు చూపించుటకు  (అ. కా 17:11)

12) గొప్ప క్రైస్తవుల సవాలు చేసే జీవిత చరిత్రలను ప్రతి బిడ్డచే చదివించుటకు  (యిర్మీయా 5:5)

13) జీవిత భాగస్వామిని ఎన్నుకొనుటలో దేవుని ప్రమాణ మేమిటో ప్రతి బిడ్డకు చూపించుటకు (1 కొరింథీ 7:1).

14) దశమ భాగాన్ని ఎలాగు ఇవ్వాలో, దేవుని ఆర్థిక సూత్రాలను ఎలాగు అన్వయించుకోవాలో ప్రతి బిడ్డకు చూపించుటకు  (మలాకీ 3:8112).

15) ప్రభావ భరితమైన ప్రార్థన జీవితాన్ని ఎలా స్థిరపరచుకోవాలో ప్రతి బిడ్డకు చూపించుటకు  (మత్త 6:5-15)

16) మంచి స్నేహితులను ఎలాను ఏర్పాటు చేసికోవాలో, చెడ్డ స్నేహితులకు ఎలాగు దూరంగా ఉండాలో ప్రతి బిడ్డకు చూపించుటకు  (కీర్త 1:1; సామె 1:10)

17) కీడుకు వ్యతిరేకంగా ఒంటరిగా ఎలాగు నిలబడాలో ప్రతి బిడ్డకు చూపించుటకు (దానియేలు 1)

18) వారి కృపావరాలను ఎలాగు కనుక్కోవాలో, ఎలాగు అభివృద్ధి చేసికోవాలో ప్రతి బిడ్డకు చూపించుము (2 తిమో 2:15)

19) క్రియాశీలక స్థానిక సంఘ సభ్యుడు ఎలాగు కావాలో ప్రతి బిడ్డకు చూపించుటకు(హెబ్రీ. 10:24, 25)

20) వారి జీవితంలో ఆధ్యాత్మిక ఉద్దేశాన్ని ఎలాగు చూడాలో ప్రతి బిడ్డకు చూపించుటకు (ఎస్తేరు 4:14)

**ముగింపు:** ఈ రోజే ఈ 20 లక్ష్యాలపై బైబిలు అధ్యయనానికి నీ బిడ్డలను నడిపించుము.

## 16. పరలోకం

**కంఠత వచనం:** 'పైనున్న వాటిమీదనేగాని, భూసంబంధమైన వాటి మీద మనస్సుపెట్టుకొనకుడి'' (కొలొ 3:2).

**లక్ష్యం:** ఎ) పరలోకంలో మనకొరకు వేచివున్న గొప్ప విషయాలేమిటో చూచుట

బి) ముందుగా వెళ్లిన వారిని గురించి మనలను ఆదరించుట

సి) పరలోకం ఎలా వెళ్లాలో ప్రజలకు చెప్పుట.

లోకం కష్టాలు, పరలోకపు ధననిధి దృష్ట్యా, మనం ఎల్లప్పుడు పరలోకం, నిత్యత్వం కొరకు జీవించాలి.

**ఎ) పరలోకపు పేర్లు:** ". . . మీకు మరి శ్రేష్ఠమైనదియు స్థిరమైనదియునైన స్వాస్థ్యమున్నది'' (హెబ్రీ 10:34). "నా తండ్రియింట అనేక నివాసములు కలవు. . . నేను మీకు స్థలము సిద్ధపరచవెళ్లుచున్నాను'' (యోహాను 14:2). "పరలోకంలో మీ కొరకు ధనము సమకూర్చుకొనుడి'' (మత్తయి 6:20).

**బి) చనిపోయినప్పుడు, విశ్వాసులెక్కడికి వెళ్తారు?**

**మరణమైనప్పుడు:** విశ్వాసుల ఆత్మలు, ప్రాణాలు వెంటనే పరలోకం వెళ్లిపోతాయి. క్రీస్తు రాకడకొరకు శరీరం భూమిలో నిద్రిస్తుంది. అప్పుడు మనం మన ఆత్మలతో, ప్రాణాలతో తిరిగి కలుసుకునేందుకు మధ్యాకాశానికి శరీరం కొనిపోబడుతుంది. ". . . యీ దేహమును విడిచిపెట్టి ప్రభువునొద్ద నివసించుటకు ఇష్టపడుచున్నాము'' (2 కొరింథీ 5:8). "అదే ప్రకారము యేసునందు నిద్రించిన వారిని **దేవుడాయనతోకూడ** వెంట బెట్టుకొని వచ్చును'' (1 థెస్స 4:14). "అక్షయమైనదియు, నిర్మలమైనదియు, వాడబారనిదియునైన స్వాస్థ్యము . . . **పరలోకమందు** భద్రపరచబడియున్నది'' (1 పేతురు 1:4, 5). "**పరలోకమందు** మీ కొరకు ఉంచబడిన నిరీక్షణను బట్టి. . . (కొలొ 1:3). "అయితే వారు మరి శ్రేష్ఠమైనదేశమును, అనగా **పరలోకసంబంధమైన** దేశమును కోరుచున్నారు'' (హెబ్రీ 11:16). "మీకు మరి శ్రేష్ఠమైనదియు స్థిరమైనదియునైన స్వాస్థ్యమున్నదని యెరిగి'' (హెబ్రీ 10:34). ". . . బహు జనుల శబ్దము వంటి గొప్ప స్వరము **పరలోకమందు**. . . వింటిని''(ప్రకటన 19:1).

"**పరలోకంలో** మీ కొరకు ధనమును కూర్చుకొనుడి'' (మత్తయి 6:20). "నేను ఎక్కడ ఉందునో అక్కడ నా సేవకుడును ఉండును'' (యోహాను 12:26). . . . **నేనుండు స్థలములో** మీరును ఉండులాగున. . . నేను వెళ్లి మీకు స్థలము సిద్ధపరచిన యెడల (యోహాను 14:3). "భూమి మీద మన గుడారమైన యీ నివాసము శిథిలమై పోయినను, చేతిపనికాక దేవునిచేత కట్టబడినదియు నిత్యమైనదియునైన నివాసము **పరలోకమందు** మనకున్నదని యెరుగుదుము'' (2 కొరింథీ 5:1).

- **భూమి మీదికి క్రీస్తు మహిమకరమైన రాక సమయంలో,** విశ్వాసులు క్రీస్తుతోకూడ భూమి మీదికి తిరిగి వస్తారు. "అప్పుడు నీతో కూడ పరిశుద్ధులందరును వచ్చెదరు'' (జెకర్యా 14:5).
- **భూమి మీద క్రీస్తు వెయ్యేండ్ల పాలన అనంతరం:** దేవుడు మొదటి భూమిని అగ్నితో నాశనం చేస్తాడు. అప్పుడు ఆయన క్రొత్త ఆకాశమును, క్రొత్త భూమిని మరియు నూతనమైన యెరూషలేము పట్టణాన్ని చేస్తాడు. 1500 మైళ్ల ఎత్తు, వెడల్పు, పొడవుగల. ఇది మనం దేవునితో నిత్యం ఉండే నివాసంగా ఉంటుంది. (ప్రకటన 21:1-3).

**సి) పరలోకం ఎలాగుంటుంది?**

**i)** దేవుని సింహాసనం గల స్థలం పరలోకం. "పరలోకమందున్న మా తండ్రీ'' (మత్త 6:9)

**ii)** ఇది పాపరహిత, పరిశుద్ధ స్థలం - "తన పరిశుద్ధాకాశములోనుండి అతని కుత్తరమిచ్చును'' (కీర్తనలు 20:6; ప్రకటన 21:27).

**iii)** సుందరమైనది, స్వచ్ఛమైనది - "పట్టణపు రాజవీధి శుద్ధ సువర్ణమయమై స్వచ్ఛమైన స్ఫటికమును పోలియున్నది'' (ప్రక 21:21).

**iv)** జీవనది, జీవ వృక్షము (ప్రకటన 22:1, 2)

**v)** దేవదూతలు అక్కడ నివాసముంటారు - "సింహాసనమును. . . ఆవరించియున్న అనేక దూతల స్వరము వినబడెను'' (ప్రకట 5:11)

**vi)** తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్ముడు అక్కడ నివాసముంటారు - "ఆయన ముఖ దర్శనముచేయుచుదురు'' (ప్రకటన 22:4)

**vii)** ప్రతిఫలం పొందే స్థలం - "సంతోషించి ఆనందించుడి పరలోకమందు మీ ఫలము అధికమగును'' (మత్త 5:12)

**viii)** దుష్టుల నుండి వేరుగా ఉండే స్థలం - (1 కొరింథీ 6:9-11; గలతీ 5:19-21; ప్రక 22:14,15).

**ix)** విశ్వాసులు అక్కడ నివాసముంటారు - "చేతి పనికాక దేవుని చేత కట్టబడినదియు నిత్యమైనదియు. . . (2 కొరింథీ 5:1)

**x)** మన చిన్ననాటి స్థితికి తిరిగి వస్తాము, పునరుత్థానంతో, యవ్వనంతో, అక్షయమైన శరీరంతో "అప్పుడు వాని మాంసము బాలుర మాంసముకన్న ఆరోగ్యముగా ఉండును. వానికి తన చిన్న నాటిస్థితి తిరిగి కలుగును'' (యోబు 33:25). "క్షయమైన ఈ శరీరము అక్షయతను ధరించుకొనవలసి యున్నది'' (1 కొరింథీ 15:53).

**xi)** ఆనందం మరియు సంతోషం ఉండే చోటు -'' నీ యజమానుని సంతోషములో పాలుపొందుము'' (యెషయా 35:9; మత్తయి 25:21).

**xii)** పరలోకంలోని దేవుని నుండి భూసంబంధమైన ప్రతి శ్రేష్ఠమైన యీవి వచ్చును - "తనకు పరలోకమునుండి అనుగ్రహింపబడితేనేగాని యెవడును ఏమియు పొందనేరడు'' (యోహాను 3:27). "శ్రేష్ఠమైన ప్రతి యీరియా సంపూర్ణమైన ప్రతివారమును, పరసంబంధమైనదై జ్యోతిర్మయుడగు తండ్రి యొద్దనుండి వచ్చును'' (యాకోబు 1:17).

**ప్రశ్న:** దేవుడు సమస్తమైన మంచి యీవులను ఇచ్చాడని నీవు గుర్తిస్తావా?

**xiii)** పుట్టిన ప్రతి బిడ్డ, సువార్తను వినుటకు తెచ్చు నిమిత్తం, వారు క్రీస్తును రక్షకునిగా అంగీకరించి, నిత్యజీవాన్ని పొందునట్లు పరలోకంలో దేవుడు దూతలకు పనినప్పగించాడు (మత్తయి 18:10)

**xiv)** మన చేతిలో వున్న దేవుని వాక్యం పరలోకం నిత్యత్వంలో నిర్ధారించబడింది. అది లోపం లేనిది. ధైర్యంగా మన జీవితాలను దానిపై కట్టుకోవచ్చును. "యెహోవా, నీ వాక్యము ఆకాశమందు నిత్యము నిలకడగా నున్నది'' (కీర్తనలు 119:89).

**xv)** భూలోక స్వాస్థ్యమును మనం పోగొట్టుకున్నప్పుడు శాశ్వతమైన పరలోక స్వాస్థ్యము మనలను ఆదరిస్తుంది. (హెబ్రీ 10:34).

**xvi)** వాడబారని స్వాస్థ్యము పరలోకంలో భద్రపరచబడి యున్నది (1 పేతురు 1:4, 5)

**xvii)** ప్రతి వంశం నుండి, ఆయా భాషలు మాటలాడువారి నుండి, ప్రతిప్రజలోను, ప్రతి జనములో నుండి రక్షింపబడిన స్నేహితులను, సంబంధులను, చనిపోయిన బిడ్డలను యేసుక్రీస్తును, దూతలను తిరిగి కలుసుకుంటాం (ప్రకటన 5:9).

**xviii)** క్రీస్తులాంటి మహిమ శరీరాలను మనం కలిగి వుంటాం. ఆయనవలె మనముంటాం (1 యోహా 3:2). క్రీస్తు సారూప్యం ఇది. మన నూతన శరీరం గురుత్వాకర్షణ శక్తికి, కాలానికి, ముసలితనానికి అతీతంగా ఉంటుంది. (యోహాను 20:19).

**xix)** పరలోకం నిత్యమైనది. "నిత్యమైన స్వాస్థ్యము'' (హెబ్రీ 9:15).

**xx)** జ్ఞాపకం చేసికునే స్థలం. ప్రశ్న: పరలోకంలో ఒకరి నొకరం తెలిసికుంటామా? అవును, దావీదు తన కుమారుని కలుసుకుంటాడు. (2 సమూ 12:22, 23).

మనం అబ్రాహాము, ఇస్సాకు, యాకోబులతో పరలోక రాజ్యంలో కలిసి కూర్చుంటాం (మత్త 8:11).

**xxi)** మన ప్రతి అవసరత తృప్తిపరచబడుతుంది. (ప్రకట 7:16, 17).

**xxii)** క్రీస్తు మహిమలో పాలుపొందుతాం - "మనకు జీవమైయున్న క్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీరును ఆయనతో కూడ మహిమయందు ప్రత్యక్ష పరచబడుదురు'' (కొలొ 3:4).

**డి) పరలోకంలో మనమేమి చేస్తాము?**

**i)** నిత్యత్వంలో దేవునితో మనం అన్యోన్య సహవాసాన్ని కలిగి వుంటాం - "నేనుండు స్థలములో మీరును ఉండులాగున'' (యోహాను 14:3). "ఆయన ముఖ దర్శనము చేయుచుందురు'' (ప్రకటన 22:4).

**ii)** ప్రయాసం నుండి విశ్రాంతి: "వారు తమ ప్రయాసములు మాని విశ్రాంతి పొందుదురు'' (ప్రకటన 14:13). పాపం యొక్క ఫలితాలలో ఒకటి చెమటోడ్చేలా కష్టపడుట, శ్రమపడుట. మనం పరలోకంలో ప్రవేశించగానే పని చేస్తూనే ఉంటాం గాని ప్రయాసం ఉండదు.

**iii)** ఉత్తేజభరిత సేవ: "ఆయన దాసులు ఆయనను సేవించుదురు'' (ప్రకటన 22:4)." మిక్కిలి కొంచెములో నమ్మకముగా ఉండువాడు ఎక్కువలోను నమ్మకముగా ఉండును'' (లూకా 16:10).

**iv)** పరిపాలన చేస్తాం: "నీవు కొంచెములో నమ్మకముగా ఉంటివి గనుక పది పట్టణముల మీద అధికారివై యుండుము'' (లూకా 19:17). "వారు భూలోకమందు ఏలుదురు'' (ప్రకటన 5:10). "సహించిన వారమైతే ఆయనతోకూడ ఏలుదుము'' (2తిమోతి 2:12).

**v)** ఆరాధిస్తాం: "ఇరువది నలుగురు పెద్దలు సింహాసనమునందు ఆసీనుడైయుండు వానియెదుట సాగిలపడి, యుగయుగములు జీవించుచున్న వానికి నమస్కారము చేసిరి'' (ప్రకటన 4:9,10,11). "తన్ను ఆరాధించు వారు అట్టివారే కావలెనని తండ్రి కోరుచున్నాడు'' (యోహాను 4:23). దేవుని గొప్పతనం, పరలోకం మరియు నిత్యత్వాన్ని చూసి ఆశ్చర్యచకితులమై ఆయనను ఆరాధిస్తాం.

**vi)** పాటలు పాడుతాం: "యోగ్యుడవు...ఏలుదురని క్రొత్తపాట పాడుదురు'' (ప్రకటన5:9). "యెహోవా విమోచించినవారు పాటలు పాడుచు తిరిగి సీయోనునకు వచ్చెదరు. వారి తలలమీద నిత్యానంద ముండును. వారు ఆనందసంతోషములు గలవారై వచ్చెదరు'' (యెషయా 35:10).

**vii)** భుజిస్తాం: "జయించువానికి మరుగైయున్న మన్నాను భుజింపనిత్తును'' (ప్రకటన 2:17).

**viii)** గొఱ్ఱెపిల్ల వివాహ విందు: "గొఱ్ఱెపిల్ల పెండ్లివిందుకు పిలువబడినవారు ధన్యులు'' (ప్రకటన 19:9).

**ఇ) పరలోకంలో లేనివి ఏవి? 'ఇకను లేవు' అన్నవి ఏవనగా;**

**i)** సముద్రమును ఇకను లేదు (ప్రకటన 21:1).



**ii)** మొదటి ఆకాశమును మొదటి భూమియు గతించి పోయెను (ప్రకటన 21:1).

**iii)** కన్నీళ్లు ఇక ఉండవు (ప్ర 21:4); **iv)** మరణము ఇక ఉండదు; **v)** దుఃఖము ఇక ఉండదు.

**vi)** విచారము ఇక ఉండదు; **vii)** వేదన ఇక ఉండదు; **viii)** ఏడ్పు ఇక ఉండదు.

**ix))** సూర్యుడు, చంద్రుడు అక్కర్లేదు (ప్రకటన 21:23); **x)** దేవాలయం లేదు. ఎందుకంటే, సర్వాధికారియైన దేవుడగు ప్రభువును గొఱ్ఱెపిల్లయు దానికి దేవాలయమై యున్నారు (ప్రకటన 21:22).

**xi)** భద్రత అవసరం లేదు - "దాని గుమ్మములు పగటి వేళ ఏమాత్రమును వేయబడవు'' (ప్రకటన 21:25).

**xii)** రాత్రి అక్కడ ఉండదు (ప్రకటన 21:25); **xii)** పాపం ప్రవేశించదు. ". . . నిషిద్ధమైనదేదైనను, అసహ్యమైనదానిని అబద్ధమైన దానిని జరిగించువాడైనను దానిలో ప్రవేశింపనే ప్రవేశింపడు'' (ప్రకటన 21:27).

**xiv)** వ్యాధులుండవు - "ఆ వృక్షము యొక్క ఆకులు జనములను స్వస్థపరచుటకై వినియోగించును'' (ప్రకటన 22:2).

**xv)** "దీప కాంతియైనను సూర్యకాంతియైనను వారికక్కరలేదు; దేవుడైన ప్రభువే వారి మీద ప్రకాశించును. వారు యుగయుగములు రాజ్యము చేయుదురు'' (ప్రకటన 22:5).

**xvi)** "వారికి ఇక మీదట ఆకలియైనను దాహమైనను ఉండదు'' (ప్రకట 7:16).

**xvii)** బైబిలు నుండి ఎవడును తీసివేయకూడదు, కలుపకూడదు (ప్రకటన 22:18, 19).

**xviii)** కుక్కలును మాంత్రికులును వ్యభిచారులును నరహంతకులును విగ్రహారాధికులును అబద్ధమును ప్రేమించి జరిగించు ప్రతివాడును వెలుపటనుందురు'' (ప్రకటన 22:15).

ప్రశ్న: మనం పరలోకంలోకి ఎలా ప్రవేశించగలం?

**జవాబు:** తన బిడ్డలవలె మనలను మనం తగ్గించుకొని క్రీస్తును మన రక్షకునిగా స్వీకరించాలి. (మత్తయి 18:1-6; యోహాను 1:12).

ప్రశ్న: పరలోకం వెళ్తాననే నిశ్చయత నీకుందా?

నీవు వాస్తవంగా క్రీస్తుకొరకు, నిత్యత్వం కొరకు జీవిస్తున్నావా? నశించిన ప్రజలు రక్షింపబడి పరలోకం వెళ్లేందుకు పనిచేస్తున్నావా?

## 17. దేవ దూతలు

ప్రశ్న 1: విశ్వంలో మనిషి తప్ప మరో తెలివిగల ప్రాణం ఉందా? అవును ఉంది.

ప్రశ్న 2: వారు స్నేహితులా లేదా శత్రువులా? రెండూనూ.

ప్రశ్న 3: మన నాగరికతకంటె పాతదైన నాగరికత ఏదైనా ఉందా? అవును ఉంది.

ప్రశ్న 4: మనం ఎప్పుడైనా వారితో మాట్లాడవచ్చునా లేదా కలుసుకోవచ్చునా? ఇంతకు ముందేకొందరు చేస్తున్నారు.

ప్రశ్న 5: భూసంబంధేతర ప్రాణులెవరు? దేవదూతలు.

**దేవదూతల ముఖ్య కర్తవ్యమేదనగా:**

**i)** దేవుని నుండి సందేశాన్ని మానవునికి చేరవేయడం (దాని 9:21-23).

ii) ప్రజల అవసరతలను తీర్చుట, ప్రోత్సహించుట (హెబ్రీ 1:14: 1 రాజు 19:1-8).

iii) సాతాను మరియు అతని దురాత్మల క్రియలను వ్యతిరేకించుట (దాని 10:20).

**దేవదూతల సిద్ధాంతాన్ని అధ్యయనం చేయుట వలన కలుగు ప్రయోజనాలు:**

i) వారు మన జీవితాలను నిరంతరం కనిపెడుతూ ఉంటారు (దాని 4:17). అందువలన మన ప్రవర్తనను మెరుగుపరచుకుంటాం.

ii) వారును మనలను సంరక్షిస్తారు అందువలన మనపట్ల దేవుని శ్రద్ధను గ్రహిస్తాము (హెబ్రీ 1:7)

iii) ఎంతో వినమ్రతతో చిన్నచిన్న పనులను గొప్ప బలం, అధికారంతో చేయుచుండగా మనం చూసి మనం కూడ అలాగే వినమ్రతతో దేవుని సేవించుట నేర్చుకుంటాం.

iv) తనను ఆరాధించుటకు దేవుడు అనేక పరిశుద్ధ, శక్తిగల దేవదూతలను సృజించాడు గనుక మనం కూడా అలాగే ఆరాధించుటకు ప్రోత్సహించబడుతున్నాం (ప్రకట 22:8, 9).

v) దేవదూతల సంఘర్షణను అర్థంచేసుకోవడం వలన ప్రజల ఆత్మల కొరకు ఆధ్యాత్మిక యుద్ధానికి మరింత సమర్పించుకొనుటకు సహాయపడుతుంది.

vi) దేవుడు దురాత్మలను వ్యతిరేకించి, తీర్పు తీర్చుతాడు గనుక, మనం పాపంతో పండితే ఆయన మనలను కూడా వ్యతిరేకించి తీర్పు తీర్చుతాడు.

vii) దురాత్మల వలననే లోకంలో కీడు చాలా మట్టుకు కలుగుతుంది. మానవ వ్యవహారాలను అర్థం చేసికొనుటకు ఇది మనకు సహాయపడుతుంది.

viii) మనం దురాత్మల మోసాన్ని కనిపెట్టుకొని, జాగ్రత్తగా ఉంటాం.

ix) అపాయం నుండి దేవదూతలు విడిపిస్తారు గనుక, దేవదూతలను పంపించే దేవునికి మన జీవితాలనుఅప్పగించవచ్చును (హెబ్రీ 1:14).

x) దేవదూతలు పూర్తిగా దేవునికి సమర్పించుకుని, సేవించుటకు సిద్ధంగా ఉంటారు గనుక, మనం వారి మాదిరిని అనుసరించాలి. వారి నిరంతర సేవ మనలను దేవునికి మరింతగా సేవించు వారిగా చేయుటకు ప్రేరణ కావలెను.

**మంచి దేవదూతలు- కొన్ని పేర్లు?**

ఎ) ----------- (ప్రకటన 12:7-12) బి) --------------- (లూకా 1:10-2)

సి) -------------(యోహె 10:20, 21) డి) ----------------- (యెషయా 6:1-3).

**మంచి దేవదూతలు విశ్వాసులకు ఎలా పరిచర్య చేస్తారు?**

i) దేవుని చిత్తాన్ని, వాక్కును మనుష్యులకు బయలు పరుస్తారు. దానియేలు, ప్రకటన గ్రంథాలు దేవదూతల ద్వారా ఇయ్యబడెను.

ii) క్రీస్తుకు ఇతరులను సంపాదించుటకు ప్రజలను నడిపించుతూ నిర్దేశిస్తారు. ఐతియోపీయుడైన నపుంసకుని క్రీస్తుకు సంపాదించుటకు దేవదూత ఫిలిప్పును సమరయ నుండి దక్షిణవైపు గాజాకు వెళ్లమని నిర్దేశించెను. (అ. కా 8:26). దేవదూత సాధారణ మార్గదర్శకాన్ని ఇబ్బందిని గమనింపుము కాని పరిశుద్ధాత్ముడు ఫలాన వ్యక్తి అని ఖచ్చితంగా చూపించాడు (అ. కా 8:29). రక్షింపబడుట ఎలాగో చెప్పుటకు పేతురు కొరకు పంపించుమని దేవదూత కొర్నేలీని నిర్దేశించింది (అ. కా 10:1-8; 11:13, 14). పరిశుద్ధాత్ముడు పేతురుకు నిర్దిష్టమైన సూచనలను ఇచ్చాడని గమనించుము (అ. కా 10:19; 11:12).

iii) శారీరక అవసరాలైన ఆహారాన్ని, నీటిని సమకూర్చుతారు. ఉదా: ఎ) ఎడారిలో హాగరు, ఇష్మాయేలుకు (ఆది 21:17-20); బి) అరణ్యంలో ఇశ్రాయేలీయులకు దేవదూతల ఆహారమై మన్నాను దేవుడు సమకూర్చాడూ (కీర్త 78:23-25); సి) యెజెబెలు రాణి నుండి ఏలీయా పారిపోయి, చనిపోవుటకు పడివున్నప్పుడు, దేవదూత అతని లేపి, "నిప్పుల మీద కాల్చబడిన అప్పమును నీళ్ల బుడ్డిని" అందించెను (1రాజు 19:5,6,7); డి) నలుబది రోజుల ఉపవాసం మరియు అరణ్యంలో సాతానుచే శోధింపబడిన తరువాత దేవదూతలు క్రీస్తుకు పరిచర్య చేసిరి (మత్త 4:11).



iv) శారీరక అపాయం నుండి విశ్వాసులను సంరక్షించుట. ఎ) దానియేలు సింహపు గుహలోకి విసిరివేయబడినప్పుడు దేవుడు దూతను పంపి సింహపునోరును మూయించెను (దాని 6:20-23).

బి) సిరియా సైన్యం నుండి ఎలీషాను, అతని దాసుని దోతానులో కాపాడుటకు దేవుడు దేవదూతల సైన్యాన్ని పంపించెను. "భయపడవద్దు, మన పక్షమున నున్న వారు (దేవదూతలు) వారికంటె అధికులై యున్నారు" అని ఎలీషా చెప్పెను (2 రాజు 6:16-17). సి) యెరూషలేమును ముట్టడి చేయుటకు సిద్ధంగా ఉన్న 1,85,000 మంది అష్షూరు వారిని చంపుటకు దేవుడు దేవదూతను పంపించాడు (యెషయా 36, 37).

v) విశ్వాసులను హాని నుండి విడిపించుట: ఎ) అపొస్తలులను యూదా మతనాయకులు బంధించినప్పుడు, ఒకదేవదూత తలుపు తెరచి, ప్రచురించుమని చెప్పి బయటికి తీసికొని వచ్చెను (అ.పా. కా 5:17-20); బి) ఒకదేవదూత చెరసాల తలుపులు తెరచి, సంకెళ్లను తెంచి పేతురును విడిపించి, బయటికి తీసికొని వచ్చెను (అ. కా 12:5-10); సి) సువార్తను లోకానికి ప్రకటించే పనిని పూర్తి చేయుటకు దేవుడు శ్రమల కాలంలో 1,44,000 మంది ఇశ్రాయేలు సాక్షులను హాని నుండి కాపాడి ముద్రించాడు.

vi) దేవుని సేవిస్తూ, ప్రకటిస్తూ ఉండుటకు విశ్వాసులను బలపరుస్తూ, ప్రోత్సహించుట: ఎ) అపొస్తలులను చెరసాలనుండి విడిపించిన తరువాత, ప్రకటిస్తూ ఉండేలా ప్రోత్సహించెను; (అ.కా.5:19-20).

బి) రోమాలో ప్రకటించుటకు వీలుగా సముద్రపు తుఫానులో చిక్కుకొన్నప్పుడు మరణం నుండి కాపాడతాడని దేవదూత పౌలుకు ప్రత్యక్షమై ప్రవచించెను (అ.కా.27:23-25).

vii) ప్రార్థనకు జవాబుగా పంపబడ్డారు: ఎ) వారి భూమిలో ఇశ్రాయేలీయుల పునరుద్ధరణ కొరకు దానియేలు ప్రార్థించాడు. అతని ప్రార్థనకు జవాబుగా దేవదూత సూచన ఇవ్వడానికి వచ్చాడు (దాని 9:20-24).

బి) దానియేలు ప్రార్థించాడు, ఉపవాసమున్నాడు గనుక రాబోవు 400 సంవత్సరాలకు సంబంధించిన వివరణాత్మక చరిత్రను దేవదూత ఇచ్చాడు (దాని 10:10-12). సి) హేరోదు పేతురును చెరసాలలో బంధించినప్పుడు ఎడతెగక సంఘం ఆయన విడుదల కొరకు ప్రార్థించింది, అప్పుడు దేవుడు అతని విడిపించుటకు దేవదూతను పంపించాడు (అ.కా 12:1-17).

viii) విశ్వాసులను పరలోకానికి తీసికొని పోవుట: దేవదూతలు లాజరు మరణించినప్పుడు అతని ఆత్మను పరలోకానికి ఎత్తుకొని వెళారు (లూకా 16:22). మిఖాయేలు మోషే శరీరం నిమిత్తం సాతానుతో వాదించాడు (యూదా 9).

పరిశుద్ధాత్మ పరిచర్యకు, దేవదూతల పరిచర్యకు తేడా వుందని లేఖనాలు చూపిస్తున్నాయి:

| దేవదూతలు | పరిశుద్ధాత్ముడు |
|---|---|
| 1. శారీరకమైనవి, బాహ్యమైనవి | 1. అంతర్గతమైన, ఆధ్యాత్మికమైన |
| 2. మన పరిచారకులు | 2. మనలో పరిచర్య చేస్తాడు |
| 3. మన శరీరాలను, మార్గాలను కాపాడతారు | 3. మన ఆత్మలను సంరక్షించి సన్మార్గంలో నడిపిస్తాడు |
| 4. ప్రార్థన జవాబుకు మాధ్యమాలుకావొచ్చును | 4. మన ప్రార్థనల నిర్దేశకుడు మరియు మన పక్షాన ప్రార్థిం చేవాడు (రోమా 8:26-2-7). |

**ix)** దేవదూతలు విశ్వాసులను గమనిసారు: ఈ సంఘయుగంలో, ఈ భూమి మీద దేవుని మరియు మనుష్యుల పనిని గమనిస్తూ నేర్చుకుంటారు మరియు అభివృద్ధి చెందుతారు (లూకా 12:8, 9; 1 కొరింథీ 4:9; 11:10). ". . . పక్షపాతముతోనైనను ఏమియు చేయక, నేను చెప్పిన ఈ సంగతులను గైకొనవలెనని దేవుని యెదుటను, క్రీస్తు యేసు ఎదుటను, ఏర్పరచబడిన దేవదూతల యెదుటను నీకు ఆనబెట్టుచున్నాను'' (1 తిమో 5:21).

**x)** అవిశ్వాసులమీద, జాతుల మీద దేవదూతలు తీర్పు తీర్చుతారు: ఉదా: హేరోదు పురుగులుపడి ప్రాణము విడిచెను (అ. కా 12:23). సొదొమ వారికి కనుమబ్బు కలుగజేసి నాశనం చేశారు (ఆది 19:11, 13).

**xi)** దేవదూతల భవిష్యత్ పనులు: క్రీస్తు తిరిగి వచ్చినప్పుడు ఎన్నుకోబడిన వారిని సమకూర్చుతారు (మత్త 24:31). క్రీస్తు రాకడలో వారు నశించిన వారి నుండి రక్షింపబడిన వారిని వేరు చేస్తారు (మత్తయి 13:39, 49, 50).

**దేవదూతలు ఏమి గమనిస్తారు?**

**i)** రక్షణ: ప్రజలలో రక్షణను గమనిస్తూ ఉండగా వారు దేవుని గురించి మరి ఎక్కువగా నేర్చుకుంటారు. ''మీకు కలుగు ఈ కృపను గూర్చి ప్రవచించిన ప్రవక్తలు ఈ రక్షణను గూర్చి పరిశీలించుచు. . . . దానిని విచారించి పరిశోధించిరి. . . దేవదూతలు ఈ కార్యములను తొంగి చూడగోరుచున్నారు'' 1 పేతురు 1:10-12.దేవదూతలు నేర్చుకొని అభివృద్ధి చెందుతారు, మరింత అవగాహనలో, భక్తితో వారు దేవుని ఆరాధించగలరు, సేవించగలరు.

**ii)** ఆరాధన: స్త్రీ పురుషునికి లోబడుతున్న బుజువు కొరకు చూస్తూ, స్థానిక సంఘంలో దేవదూతలు ఆరాధనను గమనిస్తారు. "ఇందువలన దేవదూతలను బట్టి అధికార సూచన స్త్రీకి తలమీద ఉండవలెను''(1 కొరింథీ 11:1-10). స్త్రీ దేవుని ఆరాధిస్తూ ఉండగా, స్త్రీ పొడుగు జుట్టు, (15వ) లేదా తలను పైట చెంగుతో కప్పుకొనుట ఆమె హృదయ అణుకువను బుజువు పరచుచున్నది (3వ).

**iii)** పని మరియు సాక్ష్యము: స్థానిక సంఘంలో ప్రతి విశ్వాసి పరిచర్యను దేవదూతలు గమనిస్తారు. తన సంఘాన్ని పక్షపాత రహితంగా పాలించమని పౌలు తిమోతిని దేవుని యెదుటను, పరిశుద్ధ దూతల యెదుటను ఆనబెట్టుచున్నాడు. "విరోధ బుద్ధితోనైనను పక్షపాతముతోనైనను ఏమియు చేయక, నేను చెప్పిన ఈ సంగతులను గైకొనవలెనని దేవుని యెదుటను, క్రీస్తు యేసు ఎదుటను, ఏర్పరచబడిన దేవదూతల యెదుటను నీకు ఆనబెట్టుచున్నాను'' (1 తిమో 5:21). మనుష్యుల ఆత్మలపై సాతానుతో జీవన్మరణాల పోరాటం చేయునప్పుడు అపొస్తలులు, విశ్వాసులు వేడుకగా వున్నామని పౌలు వర్ణిస్తున్నాడు. మనుష్యుల ఆత్మల కొరకు అనుదినం అపొస్తలులు, విశ్వాసులు పోరాడుచుండగా దేవుడు, సాతాను, మానవుడు, మంచి మరియు చెడు దూతలు వేడుక చూసారు. మేము లోకమునకును దేవదూతలకును మనుష్యులకును వేడుకగా నున్నాము'' (1 కొరింథీ 4:9).

పాపి సువార్తను అర్థం చేసికొని, పశ్చాత్తాపపడినప్పుడు, పరలోకంలో వారి "ఘనమైన స్థానం'' లోనుండి దేవదూతలు సంతోషిస్తారు (లూకా 15:10). మనుష్యుల యెదుట తనను ఒప్పుకొన్న వారిని లేదా తిరస్కరించిన వారిని క్రీస్తు ఒప్పుకుంటూ ఉండగా లేదా ఎరుగని చెప్పుచుండగా దేవదూతలు వింటారు (లూకా 12:8, 9). విశ్వాసులు ప్రతిఫలం పొందుచుండగా దేవదూతలు సాక్ష్యులుగా ఉంటారు (మత్త 16:27). దేవదూతలు మనలను గమనిస్తూ ఉంటాయి గనుక, మనం సమర్పణతో విధేయతతో, క్రీస్తు మీద ఆధారపడుతూ జాగ్రత్తగా నడుచుకోవాలి.

**చెడ్డ దూతలు విశ్వాసులను ఎలాగు వ్యతిరేకిస్తారు?**

సాతాను ఆధీనంలో దయ్యాలు, ప్రధానులు అధికారులు అంధకార సంబంధులను లోకనాథులు అని పిలువబడే దురాత్మల సమూహం ఉన్నది.



ఇవి లేఖనాలలో సాదృశ్యాలుగా చెప్పబడినవి:

1) ఆకాశ పక్షులు (మత్తయి 13:4, 19).

2) అపవిత్రమైన, అసహ్యమైన పంజరంలో వున్న పక్షులు (ప్రకటన 18:1-3).

3) అపవిత్రమైన కప్పలు (ప్రకటన 16:13, 14).

4) అగాధం నుండి మిడతలు - (ప్రకటన 9:1-10).

దయ్యపు ఆత్మల పని ఏదనగా - "దొంగ దొంగతనమును హత్యను నాశనమును చేయుటకు వచ్చునుగాని మరి దేనికిని రాడు'' (యోహాను 10:10).

అనగా మానవాళిపై ఈ ఆత్మలు ఆధ్యాత్మికంగా, మానసికంగా, ఉద్వేగపరంగా, శారీరకంగా, నైతికంగా దాడిచేస్తాయి.ఉదాహరణలు:

1) విత్తబడిన విత్తనాన్ని ఎత్తుకొనిపోవుట ద్వారా దైవసేవకుని వ్యతిరేకిస్తారు (మత్తయి 13:19)

2) సువార్తకు అధ్యయనం కలుగజేయును - "సాతాను మమ్మును అభ్యంతరపరచెను'' (1 థెస్స 2:18).

3) అవి మనుష్యులను చెరపడతాయి - "సాతాను తన యిష్టము చొప్పున చెరపట్టినవారు'' (2 తిమో 2:26).

4) అవిశ్వాసుల మనస్సులకు అంధకారం కలుగజేయుట (2 కొరింథీ 4:4).

5) వారి పరిచర్య కార్యక్రమాలను నాశనం చేయుటకు వారు గోధుమలతోపాటు స్థానిక సంఘ విశ్వాసులు గురుగులను (సాతాను బిడ్డలు) విత్తుతారు (మత్త 13:39).

6) వారి జీవితాలకై దేవుని ప్రణాళికను సాధించు పనిని ఆపులాగున తప్పును నమ్మినట్లు ప్రజలను మభ్యపెడతారు. వారు విశ్వాసులను తప్పించుటకు, శోధించుటకు, మనసులను పాడుచేయుటకు, తప్పుడు అభిప్రాయాలను కలిగి వుండేలా చేస్తారు (1 తిమో 4:1; మార్కు 13:22; 1 యోహా 2:26).

7) సాతాను బాధపెట్టినట్లే ప్రజలను బాధిస్తారు. (1 సమూ 16:14). బాధపెట్టడం అనగా, "భయకంపితులను చేయడం'', మనస్సులో ఆందోళనను, కలతను, బాధను కలిగించడం.

8) ప్రజలను పీడిస్తారు: "అపవాది చేత పీడింపబడిన వారినందరిని స్వస్థపరచెను'' (అ. కా 10:38). పీడించుట అనగా శరీరంపై లేదా మనస్సుపై అధిక భారం వేయుట.

9) ప్రజలను బాధిస్తారు: అనగా, ఒకరి చేతిలో బాధపడుట, బాధించుట, బాధపడుట, ఉక్కిరి బిక్కిరి చేయుట. "అపవిత్రాత్మల చేత బాధింపబడినవారు'' (అ. కా 5:16; లూకా 6:18).
"నా కుమార్తె దయ్యము పట్టి బహు బాధపడుచున్నది. . . '' (మత్త 15:22).

10) ప్రజలను బంధిస్తారు: "ఇదిగో పదునెనిమిది ఏండ్లనుండి సాతాను బంధించిన . . . '' (లూకా 13:16). అనగా, కట్టిపడేయుట, నిర్బంధించుట, తాడుతో కట్టి వేయుట''.

11) ప్రజలను మోసం చేస్తారు: క్రీస్తు రాకడకు సూచన ఇది (మత్తయి 24:4, 5, 11, 24).

12) ప్రజలను ఆక్రమించుకుంటారు. ఆక్రమించుకొని, వ్యక్తిని వశపరచుకొని పిచ్చిపట్టిన వారిగా, మూగవారిగా, గ్రుడ్డివారిగా చేస్తారు (మత్తయి 4:24).

13) వారు ప్రజలను: దెబ్బ మీద దెబ్బ కొట్టి, నలగగొడతారు. అనగా, గుద్దుట, చెంప చరచుట, పోరాడుట (2 కొరింథీ 12:7).

14) ప్రజలను అణగద్రొక్కుతారు: అనగా, వ్యతిరేకంగా నిలబడుట, వ్యతిరేకించుట, హింసించుట (జెకర్యా 3:1-3).

15) వారు ప్రజలను యాతనకు గురిచేస్తారు (ప్రకటన 9:1-11; 16:13-14).

16) మనకు వ్యతిరేకంగా పోరాడుతారు. (ఎఫెసీ 6:12). దేవునికి మనమేమి సాధించకుండా అణగద్రొక్కుతారు. లేదా వలయం నుండి ప్రజల ప్రాణాల పరుగు నుండి బయటికి విసిరి వేస్తారు.

**చెడ్డ దూతలను ఎదురించుటకు మరియు మనలను మనం కాపాడుకొనుటకు, మనేమి చేయాలి?**

సాతాను దాడిని ఎదుర్కొనుటకు ప్రభువు విశ్వాసికి బలమైన ఆధ్యాత్మిక ఆయుధాలను ఇచ్చాడు:

1) దేవుని వాక్యం: దేవుని వాక్యం ఎరుగకపోవడం వలననే సాతాను మోసం చేయు శక్తిని కలిగి వున్నాడు. దేవుని ప్రజలు తరచుగా అజ్ఞానం వలననే నాశనం చేయబడతారు (హోషేయ 4:6). సాతానును ఓడించుటకు యేసు "వ్రాయబడి వున్నది" అని దేవుని వాక్యాన్ని వాడాడు (మత్తయి 4:1-10).

2) దేవుని సర్వాంగ కవచము (ఎఫెసీ 6:10-18): సత్యం, నీతి, సమాధాన సువార్త; విశ్వాసమనుడాలు; రక్షణ శిరస్త్రాణము, ఆత్మ ఖడ్గము, ప్రార్థన, మెలకువ.

3) యేసుక్రీస్తు మనలో జీవిస్తున్నాడు: రక్షణ సమయంలో యేసుక్రీస్తు, తండ్రి, పరిశుద్ధాత్ముడు క్రైస్తవునితో నివాసం చేస్తారు. "మీలో ఉన్నవాడు లోకములో ఉన్నవాని కంటె గొప్పవాడు" (1 యోహాను 4:4).

4) పరిశుద్ధాత్మ నింపుదల మరియు శక్తి: పరిశుద్ధాత్మచే నింపబడిన విశ్వాసి, శత్రువు శక్తినంతటిని జయించుటకు పోరాడుటకు, ఎదురొడ్డి నిలుచుటకు శక్తి గలిగి ఉంటాడు.
"దేవుని ఆత్మ వలన నేను దయ్యములను వెళ్లగొట్టుచున్న యెడల . . . . మొదట బలవంతుని బంధించి . . . అతని సామగ్రి దోచుకొనును" (మత్తయి 12:28, 29).

5) స్థానిక సంఘంలో తోటి విశ్వాసులు: "అయినను దీనులను ఆదరించు దేవుడు తీతు రాక వలన మమ్మును ఆదరించెను" (2 కొరింథీ 7:6). సంఘానికి వచ్చుటలో కారణం, ఆదరణ కొరకు, ఒకరినొకరు సహాయపడుటకు విశ్వాసులు తమ ఆధిక్యత వరాలను వాడతారు.

6) మనకు పరిచర్య చేసే మంచి దేవదూతలు:

7) యేసుక్రీస్తు నామము (అ. కా 16:18).

8) యేసుక్రీస్తు రక్తము (ప్రకటన 12:11) (మనలను పాపం నుండి శుద్ధి చేసే).

## 18. శోధనలు

**బైబిలు పఠనం:** 1 కొరింథీ 10:1-3

1) శోధనలకు **మూలం:**

**i)** లోకం (1 యోహాను 2:15-17); **ii)** శరీరం (యాకోబు 1:14); **iii)** సాతాను (మత్త 4:1-11)
**iv)**దుష్ట సహవాసం (సామె 1:10); **v)** క్రైస్తవ స్నేహితులు (మత్త 16:22, 23).

2) శోధన **విధానాలు:**

**i)** నిరుత్సాహం (కీర్తనలు 42:11)
**ii)** లోక మహిమ (మత్తయి 4:8-10; సంఖ్య 22:17)
**iii)** ఇతరుల చర్యలపట్ల కోపపడుట ఉదా దావీదు నాబాలుపై (1 సమూ 25:21-32)
**iv)** పేదరికం (సామె 30:8, 9)
**v)** అవినీతి కోరికలను తీర్చుకొనుట (మత్త 4:3, 4)
**vi)** సంపద (సామె 30:9)
**vii)** ఇతరుల సలహా ఉదా: యోబు భార్య, "దేవుని దూషించి, మరణముకమ్ము" (యోబు 2:9). మరియు స్నేహితుల తప్పుడు సలహా



3) శోధన **రకాలు:**

**i)** దేవుని వాక్యాన్ని నమ్మవొద్దని చెప్పుట. సాతాను హవ్వను, "ఇది నిజమా . . . దేవుడు చెప్పెనా?" (ఆది 3:1).
**ii)** దేవుడు మనలను ఎలాగైనా కాపాడుతాడనే భ్రమ - మత్త 4:6 - దూతలు తనను కాపాడుతారు అని సాతాను యేసును శోధించాడు.
**iii)** లోక దేవతను ఆరాధించుటకు (మత్త 4:9)
**iv)** గర్వించుటకు - ఉదా: నెబుకద్నేజర్ (దాని 4:30); సాతాను (యెషయా 14:12-16).
**v)** సుఖభోగాలు - ఉదా: మోషే (హెబ్రీ 11:25)
**vi)** దేవుని సేవించుటకు ఉదా: దేమా (2 తిమో 4:10).
**vii)** అధికారానికి, కీర్తి ప్రతిష్ఠలకు - సీమోనను గారడీ వాడు (అ. కా. 8:19).
**viii)** ఆస్తిపాస్తులు సమకూర్చుకొనుట: ఆకాను (యెహోషువా 7:1-24)
**ix)** డబ్బు కొరకు ఉదా: (మత్త 26:14-16) అననీయా, సప్పీరాలు (అ. కా 5:1-11).
**x)** లైంగిక సుఖానికి ఉదా: దావీదు (2 సమూ 11:2-4); సొలొమోను (నెహెమ్యా 13:26).

4. శోధనలపై **విజయాన్ని ఎలా సాధించగలం?**

**i)** మన హృదయంలో దేవుని వాక్యాన్ని దాచుకోవడం ద్వారా (కీర్తన 119:9). ఖడ్గముగా దేవుని వాక్యాన్ని వాడుకోవడం ద్వారా (ఎఫెసీ 6:17).
**ii)** వ్యక్తిగతంగా ప్రార్థించుట ద్వారా (మత్తయి 26:41). ఇతరుల ప్రార్థన ద్వారా (1 సమూ 12:33).
**iii)** క్రీస్తు మనకొరకు విజ్ఞాపన చేయుట ద్వారా (లూకా 22:31, 32) మన కొరకు పరిశుద్ధాత్ముడు విజ్ఞాపన చేయుట ద్వారా (రోమా 8:26-27).
**iv)** మనపట్ల దేవుని నమ్మకత్వం ద్వారా (1 కొరింథీ 10:13)
**v)** పారిపోవుట ద్వారా (2 తిమో 2:22); 1 కొరింథీ 6:18; 1 తిమోతి 6:11; సామె 4:14, 15).
**vi)** సాతానును ఎదురించుట ద్వారా (యాకోబు 4:7)
**vii)** తప్పించుకొనుట, తప్పించుకొనే మార్గాలను అంగీకరించుట ద్వారా (1 కొరింథీ 10:13).
**viii)** పనిపాట లేకుండా దేవుని సేవలో నిమగ్నమై ఉండుట ద్వారా (2 సమూ 11:1).
**ix) )** దేవుని దగ్గరకు వచ్చుట ద్వారా (యాకోబు 4:8)
**x)** మన శరీరాలను లోబరచుకొనుట ద్వారా (1 కొరింథీ 9:27).
**xi)** నీతికి దాసులుగా మన అవయవాలను భావించుట ద్వారా, తెలుసుకొనుట ద్వారా, సమర్పించుకొనుట ద్వారా (రోమా 6:6-19).
**xii)** సన్నిహితమైన దైవిక స్నేహితులను కలిగి వుండుట ద్వారా (సామె 27:17). సంఘ కార్యక్రమాలలో పాల్గొనుట ద్వారా (హెబ్రీ 10:24, 23).

5. శోధనల **భార పరిమితి**

". . . నమ్మదగినవాడు; మీరు సహింప గలిగినంతకంటె ఎక్కువగా ఆయన మిమ్మును శోధింపబడనియ్యడు. అంతేగాదు, సహింపగలుగుటకు ఆయన శోధనతో కూడ తప్పించుకొను మార్గములను కలుగజేయును" (1 కొరింథీ 10:13).**i)**మన శోధనలకు దేవుడు కాలపరిమితి విధిస్తాడు

**ii)** మనం తట్టుకోగల పరిపక్వతను కలిగి వున్నామని తోచినప్పుడు దేవుడు శోధనలను పంపిస్తాడు.

**iii)** శోధింపబడు సమయంలో కలిగే వత్తిడిని తట్టుకునేలా దేవుడు చేస్తాడు.

6. శోధింపబడుటకు **కారణాలు: i)** మన విశ్వాసాన్ని పరీక్షించుటకు (యాకోబు 1:2, 3).

**ii)** మన విధేయతను పరీక్షించుటకు (ఆది 22:1). క్రీస్తుపట్ల మన ప్రేమ లోతును కనుగొనేందుకు దేవుని వాక్యానికి మన విధేయత యధార్థతను దేవుడు పరీక్షిస్తాడు.

7. శోధన **ఫలితాలు:**

**i)** శోధనకు తలవొగ్గితే పాపం చేసిన వారమౌతాం (1 తిమో 6:9).

**ii)** శోధనలను ఎదుర్కొంటే, ప్రభువు మహిమపరచబడతాడు మరియు ఇతర శోధనలను ఎదుర్కొనుటకు బలంగా తయారవుతాము.

**iii)** ఓర్పును పుట్టించును, సంపూర్ణులును, ఏ విషయంలోనైనను కొదువలేని వారమై ఉండేలా చేస్తుంది.

**iv)** పరలోకంలో నిత్యమైన మహిమ భారమును పొందుతాం (2 కొరింథీ 4:17).

8. శోధింపబడిన **బైబిలు వ్యక్తులు:** కొందరిని పేర్కొనుము. ప్రతి ఒక్కరి నుండి మనం ఏమి నేర్చుకుంటాం?

**ముగింపు:** మనుష్యులందరికి శోధనలు సర్వసాధారణమే. శోధనలో పడిపోతే పాపం చేసినట్లే గనుక జాగ్రత్తగా ఉండుము. శోధనలో పడడం, పాపాన్ని ఒప్పుకొని క్షమాపణ పొందడం తేలికే గాని వాటి మరకలు తరచుగా నిలిచి వుంటాయి. ఒప్పుకొనుట ద్వారా, పశ్చాత్తాపపడుట ద్వారా వెంటనే దేవునితో సహవాసాన్ని పునరుద్ధరింపబడే ప్రాముఖ్యతను గుర్తించి జాగ్రత్త పడుము.

## 19. క్రైస్తవులపట్ల సాతాను వ్యతిరేకత

**తమ వ్యక్తిగత జీవితంలో, క్రీస్తు సేవలో విశ్వాసులను సాతాను ఎలాగు ఓడించాలని చూస్తాడు?**
మనం తెలిసికొని, కాపాడుకోవలసిన కొన్ని సాతాను పన్నాగాలేవనగా;

**i)** క్రైస్తవులకు వ్యతిరేకంగా **పోరాడడం.** మానవ వ్యతిరేకతగా అనిపించిన వ్యతిరేకత వాస్తవానికి సాతాను వ్యతిరేకత కావొచ్చును. మనం "రక్తమాంసములకు" వ్యతిరేకంగా పోరాడుట లేదు. కాని దురాత్మల సమూహాలతో పోరాడుచున్నాం. దాడిని ఎదుర్కొనుటకు మనం దేవుని సర్వాంగ కవచాన్ని ధరించాలి. (ఎఫెసీ 6:10-18).

**ii)** క్రైస్తవులను **నిందించుట నేరము మోపుట** (ప్రకటన 12:10). అపవాది అనగా నిందించువాడు. మన పాపాలనుబట్టి, అపరిపూర్ణతను బట్టి దేవుని యెదుట అతడు మనలను నిందిస్తాడు. తప్పు చేశాడనే ఊహాజనితమైన నిందను కల్పించి సహవాసాన్ని విడగొట్టి ఒక విశ్వాసికి, మరో విశ్వాసిని నిందాస్పదం చేస్తాడు. ఇది ఎందుకు చేస్తాడంటే, మంచి విశ్వాసులుగా, ఆత్మల సంపాదకులుగా, పరిచర్య చేసే సంఘాలుగా విశ్వాసులు ఉండకుండా చేసి, లోకంలో సువార్తను ప్రకటించకుండా చేయుట. బోధింపబడని మనస్సాక్షిగల క్రైస్తవులతో వారి దోషం పోవునట్లు వారు చేయాల్సింది తమ పాపాలను ఒప్పుకొని, విడిచిపెట్టుటే వారికి కావలసిందని ఎరుగక దోష భారాన్ని ఎల్లప్పుడు మోస్తు ఉండేలా భయాందోళనకు పనిచేసి, పాపం గురించి ప్రకటించే బోధకుని ద్వేషించేలా చేస్తాడు.

**iii) సందేహాలను పుట్టించుట:**

- దేవుని మంచితనాన్ని సందేహించేలా



- దేవుని వాక్యాన్ని సందేహించేలా
- మనపట్ల దేవుని శ్రద్ధను సందేహించేలా సాతానుడు చేస్తాడు
- దేవుని నియమాలు నిర్భంధాలు అని (ఆది 3:1).
- దేవుని హెచ్చరికలు, వాక్యం అసత్యమని (3:4)
- దేవుని అభివృద్ధికి పరిమితిని విధించే దేవుని ఇష్టం అని నొక్కి చెప్పుతాడు (3:5).

కాబట్టి, అతడు దేవుని శీలాన్ని కించపరచి, దేవుని అధికారాన్ని సవాలు చేస్తాడు.

**iv). పాపం చేసే మనలను శోధిస్తాడు:**

ఎ) అబద్ధమాడుటకు (అ. కా 5:3). సాతాను అబద్ధాల జనకుడు, ఇతరులకు అబద్ధమాడేలా శోధిస్తాడు. అబద్ధమాడుట అనగా మొత్తానికి లేదా పాక్షికంగా వ్యక్తిగత ప్రయోజనాల నిమిత్తం మరియు ఇతరులకు నష్టం కలిగించుటకు, గాయపరచుటకు చెప్పడం.

బి) లైంగిక పాపాలు చేయుటకు (1 కొరింథీ 7:5; 6:13-10) శారీరక సంతృప్తికి ప్రాధాన్యత నిచ్చే వేదాంతంతో సాతానుడు శోధిస్తాడు. జారత్వం, వ్యభిచారం, స్వలింగ సంపర్కం లేదా హస్తప్రయోగం మున్నగునవి ఆత్మ సంతృప్తిని, శారీరక అవసరాలను తీర్చుకోవాలనే తపన నుండి పుడతాయి. లైంగిక అవసరాలను తీర్చుకొనుటకు దేవుడు వివాహ వ్యవస్థను ఏర్పాటు చేశాడు.

సి) ఈ లోకంలో లీనమైపోవుట (1 యోహా 2:15-17; 5:19). స్వార్థ ప్రయోజనాల కొరకు నిర్మించబడిన సాతాను వ్యవస్థే ఈ లోకం. దాని వేదాంతం, ఆచరణలన్నియు దేవునికి వ్యతిరేకమైనవే. మనలను "శరీరాంశాలతో" నేత్రాశలతో, జీవపుడంబంతో ప్రభావితం చేసి ఓడించాలనిసాతాను వెదకుచున్నాడు. మనందరిని ఈ వైఖరి తెలిసో, తెలియకో ప్రభావితం చేస్తుంది. కొందరు, దెమాలాంటివారు దానికి పడిపోయారు (2 తిమో 4:10).

**v)** **మానవ బలం, జ్ఞానం మీద ఆధారపడుట:** (2 దిన 21:1-8). తన సైన్యబలం మీద ధైర్యం కలిగివుండుటకు దావీదు శోధింపబడెను, మానవ జ్ఞానం ఆధారంగా యేసును పేతురు ఆపాలని శోధించబడెను. మానవ జ్ఞానము ప్రకారము పౌలు సందేశము, పరిచర్య వెర్రితనం మరియు బలహీనత అని తీర్పు తీర్చేలా కొరింథీయులను అతడు కదిలించెను (1 కొరింథీ 1:18-25). దేవుని వాక్యం లేదా శక్తి మీద ఆధారపడకుండా గనుక తేలికగా ఓడించవచ్చునని సాతానుడు మరియు మానవ బలం, జ్ఞానం మీదే ఆధారపడేలా చేయుటకు ప్రయత్నిస్తాడు.

**vi)** ఆధ్యాత్మిక విషయాలలో **గర్వం** (1 తిమో 3:6). సంఘాన్ని పాడుచేయు నిమిత్తం సాతాను సంఘ నాయకుల మీద దాడి చేస్తాడు. క్రొత్తవారు పాస్టర్లు కాకూడదని, అలాగైతే గర్వంతో ఉబ్బి పోతారని, పడిపోతారని నొక్కి చెప్పాడు. ఏ ఆధ్యాత్మిక సామర్థ్యం అయినా ఆత్మ సంతృప్తి, ఆత్మ ధైర్యం అనే అపాయాన్ని కలిగి వుంటుంది మరియు అది సాతానుకు అవకాశాన్ని ఇస్తుంది.

**vii)** **నిరుత్సాహం** (1 పేతురు 5:6-10). మన కష్టాలను, నష్టాలను మనమే భరిస్తూ వాటిని గురించే అస్తమానం చింతిస్తూ ఉండాలని సాతాను భావిస్తాడు. పేతురు మన చింత యావత్తు క్రీస్తు మీద వేయుమని, ఆయన మన గురించి చింతిస్తున్నాడని చెబుతూ, సాతాను గర్జించు సింహంవలె ఎవరిని మ్రింగుదునా అని తిరుగుచున్నాడని, వానిని గురించి జాగ్రత్తగా ఉండమని చెబుతున్నాడు (1 పేతురు 5:7-8). హింసలు, తిరస్కారం, ప్రశంసించకపోవడం, శారీరక, ఆధ్యాత్మిక కష్టాలు మనలను నిందకు, నిస్పృహకు, ఓటమికి గురి చేయవచ్చును.

**viii)** **హింసలు** - "ఇదిగో మీరు శోధింపబడునట్లు అపవాది మీలో కొందరిని చెరలో వేయింపబోవుచున్నాడు" (ప్రకటన 2:10).

**ix)** **సేవలను ఆపుట:** (1 థెస్స 2:18). థెస్సలోనీయుల యొద్దకు వచ్చి వారికి సహాయపడకుండ సాతాను ఒకసారి పౌలును ఆపాడు.

**x)** **స్థానిక సంఘంలో చొచ్చుకొనిపోవడం -**

ఎ) అబద్ధ బోధకుల ద్వారా - కాబట్టి దేవుని వాక్యంచే సమస్తాన్ని పరీక్షించాలి.

బి) అబద్ధ అనుచరుల ద్వారా - సాతాను దుష్ట విత్తనాన్ని విత్తుతాడు.

**xi)** **చీలికలను తెచ్చుట:** కోపం, విభేదం అపవాదికి చీలికలు తెచ్చుటకు చోటిస్తాయి (ఎఫెసీ 4:26, 27).

**xii)** **నకిలీలు:** "నేను దేవుని వలె ఉంటాను" అని సాతాను చెప్పినప్పుడు, దేవునివలె ఆరాధించబడాలని కోరుకున్నాడని అర్థం. కాబట్టి అతడు మరోపోటి మతాన్ని, దేవుడు చేసే సమస్త విషయాల అనుకరణను నకిలీల రూపం చూడగలం.

- సాతానుకు సింహాసనముంది (ప్రకటన 2:13)
- సాతానుకు దయ్యపు సిద్ధాంతాలు ఉన్నాయి (1 తిమో 4:1)
- సాతానుకు సమాజ మందిరం ఉంది (ప్రక 2:9, 3:9)
- సాతానుకు దయ్యపు పాత్ర, దయ్యాల భోజనపు బల్ల ఉన్నాయి (1 కొరింథీ 10:21)
- సాతానుకు, దయ్యాలలో నకిలీ సహవాసం ఉంది (1 కొరింథీ 10:20).
- సాతాను తానే వెలుగుదూత అవతారమెత్తాడు (2 కొరింథీ 11:14)
- సాతానుకు పరిచారకులున్నారు, వారు నీతి పరిచారకులుగా చెలామణి అవుతున్నారు (2 కొరింథీ 11:15)
- సాతానుకు అబద్ధ అపొస్తలులు (2 కొరింథీ 11:13), అబద్ధ ప్రవక్తలు (2 పే 2:1) ఉన్నారు
- సాతానుకు రాజ్య ముంది (మత్త 12:26)
- సాతాను నకిలీ అద్భుతాలు, సూచక క్రియలు, ఆశ్చర్య కార్యాలను చేస్తాడు (ప్రక 16:14).
- సాతానుకు వేశ్య సంఘం, బబులోనుమర్మం, నకిలీ క్రీస్తు ప్రభువు వున్నాయి (ప్రకటన 17:5)
- సాతాను మరియు అతని దయ్యాలు ఆరాధింపబడాలని కోరుకుంటారు (1 కొరింథీ 10:20; మత్తయి 4:8-10, ప్రకటన 9:20).
- సాతానుడు పరిశుద్ధ తత్వానికి నకిలీ తత్వాన్ని కలిగి వున్నాడు - సాతాను, అంత్యక్రీస్తు, అబద్ధ ప్రవక్తలు.
- పరిశుద్ధాత్ముడు జీవించినట్లే మానవ శరీరాలలో జీవించాలని సాతానుడు కోరుతున్నాడు (యోహాను 13:27; 1 కొరింథీ 6:19)
- దేవుని నామం విశ్వాసుల నొసటి మీద ఎలాగు ముద్రించబడిందో అలాగే సాతానుడు తన అనుచరుల నొసటి మీద తన నామాన్ని ముద్రిస్తాడు (ప్రక 13:16, 7:1-3).
- విశ్వాసులు చిలకరింపు ద్వారా బాప్తిస్మము ఇచ్చే నకిలీ బాప్తిస్మమును కలిగి వున్నాడు ముంచడం ద్వారా కాక.
- సాతాను నిజమైన ఆత్మ నింపుదలకు బదులు నకిలీ బాషలు మాట్లాడడం, పిచ్చిచేష్టలను కలిగివున్నాడు.



- శ్రమల ద్వారా రక్షణకు బోధించే నకిలీ సువార్తను కలిగివున్నారు. క్రీస్తునందు విశ్వాసమే రక్షించును అనే సత్యసువార్తకు బదులు తప్పుడు సిద్ధాంతాలను బోధించే తప్పుడు సంఘాలన్నిటిలో అతడు కలిగివున్నాడు. నిజమైన బైబిలును విశ్వసించే సంఘాలకు నకిలీ - 6000 సంవత్సరాల క్రితం దేవుడు ఆరు రోజుల్లో సృష్టించాడు అను దానికి విరుద్ధంగా కోట్లాది సంవత్సరాలుగా పరిణామం చెందుతుందనే నకిలీ వాదాన్ని తీసికొచ్చాడు.

**సాతాను మీద మనం ఎలాగు విజయం పొందగలం?మనం తప్పక చేయవలసిన వేవనగా :**

1) క్రీస్తును రక్షకునిగా స్వీకరించాలి. క్రీస్తులోనే విడుదల కొరకైన శక్తి, స్థానం ఉన్నాయి.

2) పాపాలను దేవునితో ఒప్పుకొనాలి. తాంత్రిక ఆచారాలను పాటించడం దేవునికి వ్యతిరేకమైన తిరుగుబాటు అని ఒక వ్యక్తి భావించాలి. సాతానుతో జతకట్టే పాపం (1 యోహాను 1:9) కుటుంబ తాంత్రిక ఆచారాలను పాటించే అలవాటును కూడా ఒప్పుకోవాలి (దాని 9:4-6 నెహెమ్యా 1:5-6)

3) తాంత్రిక వస్తువులను, పుస్తకాలను, సంగీతాన్ని, విగ్రహాలను తీసిపడేయాలి. దేవుని దృష్టికి అనుకూలంగా నడిచిన ఆసారాజు అన్యదేవతల బలిపీఠములను పడగొట్టి దేవతాస్తంభములను కొట్టి వేయించి వారి పితరుల దేవుడైన యెహోవాను ఆశ్రయించుటకును, ధర్మశాస్త్రమును బట్టియు విధిని బట్టియు క్రియలు జరిగించుటకును యూదావారికి ఆజ్ఞాపించినా అతని యేలుబడి యందు రాజ్యము నెమ్మదిగా ఉండెను 2 దిన 14:3-5,ఎఫెసులో విశ్వసించిన వారు (మాంత్రిక విద్యను అభ్యసించువారు అనేకులు) తమ పుస్తకములు తెచ్చి అందరి యెదుట వాటిని కాల్చివేసిరి (అ.కా 19:17-20). తాంత్రిక ప్రతిమలు దయ్యములచే ప్రేరేపితమైన శాపాన్ని వాటి మీద కలిగివుంటాయి. అవి సాతాను ప్రభావానికి తలుపు తెరచుతాయి. తాంత్రిక కంబంధశాల వ్యక్తులతో స్నేహం మానుకోవాలి ఎందుకంటే నిన్ను వెనక్కు లాగుటకు వారు ప్రయత్నిస్తారు.

4) దేవునికి సమర్పించుకోవాలి, అపవాదిని ఎదురించాలి. అప్పుడు వాడు నీ నుండి పారిపోవును (యాకో 4:7). తాంత్రిక విద్యనుండి విడుదల కోరుతూ ఆయన నామంలో ప్రార్థించిన వారికి క్షమాపణ, విడుదలను క్రీస్తు వాగ్దానం చేస్తున్నాడు. క్రీస్తులో మనస్థానం, అధికారాన్ని బట్టి ధైర్యంగా ఉండుము.

5) క్రైస్తవ జీవితాన్ని, సువార్త ప్రదర్శనను అలవరచుకోవాలి. దేవుని సేవించడంలో తలమునకలై ఉండుము. దేవునికి మనమేమి చేయకుండా ఉంటే సాతాను గొప్ప అవకాశాన్ని కలిగివుంటాడు. దావీదు యుద్ధం చేయుటలో నిమగ్నుడై ఉండాల్సింది పోయి శోధనకు గురి అయ్యాడు (2 సమూ 11:1,2). మనం అనుదినం పరిశుద్ధాత్మతో నింపబడాలి. ఎలా?

ఎ) అనుదినం దేవుని వాక్యాన్ని చదవడం ద్వారా అభివృద్ధికి, సాతానుకు వ్యతిరేకంగా రక్షణను పొందుతాం (1 పేతురు 2:2).

బి) మనం అడుగుతూ, పొందుతూ ఉండగా ప్రార్థన దేవుని ఉద్దేశాన్ని నెరవేర్చుతుంది.

సి) మనం దేవుని గురించి నేర్చుకుంటుండగా దేవుని స్తుతించుచుండగా, ఒకరినొకరు ప్రోత్సహించుకొనుచుండగా క్రైస్తవ సహవాసం సంఘంలో ప్రోత్సాహాన్ని, స్థిరత్వాన్ని తెస్తుంది.

డి) రక్షింపబడనివారితో సువార్తను పంచుకోవడం వలన మన విశ్వాసం బలపరచబడుతుంది, జ్ఞానం పెరుగుతుంది, అదే సమయంలో సాతానుకు వ్యతిరేకంగా క్రియాశీలక పోరాటంగా కొనసాగుతుంది. దేవుని పనిని నిస్వార్థంగా చేయుట సాతాను ఓటమికి సహాయపడుతుంది.

"మరణము వరకు తమ ప్రాణములను ప్రేమించిన వారు కారు'' (ప్రకటన 12:11).

ఇ) దేవుని సర్వాంగ కవచాన్ని ధరించవలెను (ఎఫెసీ 6:10,18). వీటిని మనం చేసినప్పుడు, దేవుని శక్తితో సాతానును ఎదురించి ప్రజల జీవితాలలో అతని పట్టును విడిపిస్తాం(2కొరి 3,4).

## 20 ప్రశ్నార్థకమైన నాలుగు అంశాలు

### 1) ఇంట్లో టెలివిజన్

ప్రశ్న : ఇంటిలో పిల్లలను టి.వి. చూచుటకు తల్లిదండ్రులు అనుమతిస్తే వచ్చే పర్యవసానాలేవి?

**జవాబు :** " నా యింట యధార్థ హృదయముతో నడుచుకొందును. నాకన్నుల యెదుట నేను ఏదుష్కార్యమును ఉంచుకొనను. భక్తిమార్గము తొలగినవారి క్రియలు నాకు అసహ్యములు అవినాకు అంటనియ్యను'' (కీర్తనలు101:2,3). తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పుడు, చెడ్డ బైబిలుకు విరుద్ధమైన విషయాలను టి.విలో చూచుటకు అనుమతిస్తే, ఈ క్రింది చెడ్డపర్యవసానాలు తమ బిడ్డలలోకి ప్రవేశిస్తాయి.

i) **కీడును సహించే అలవాటు ఏర్పడుతుంది తరచుగా మంచిగా అనిపిస్తుంది.** "పులిసిన పిండి కొంచెమైనను ముద్దంతయు పులియజేయును'' (1 కొరింథీ 5:6; గలతీ 5:9).

ii) **కీడుపట్ల వారి నిరోధకాన్ని తగ్గిస్తుంది.** అబద్ధమాడుట, దొంగతనాలు, మోసంచేయుట, తిరుగుబాటు చేయుట వంటి పాపాలపట్ల నవ్వుకొనేలా చేయుట ద్వారా, "బుద్ధిహీనుల తలంపు సంతోషించువారి మధ్యనుండును'' (ప్రసంగి 7:4).

iii) **లోకాన్ని, తప్పుడు విలువలను నిరంతరం అందుబాటులో ఉంచుతుంది.** "లోకమునైనను లోకములో ఉన్న వాటినైనను ప్రేమింపకుడి'' (1 యోహాను 2:15).

iv) **అనైతిక మితిదూరం తనానికి వారిని గురిచేస్తూ మనస్సాక్షిని బలహీనపరచుచు, వాతవేయును.** "నీవు విశ్వాసమును మంచి మనస్సాక్షియు కలిగినవాడవై... ఈ మంచి పోరాటము పోరాడవలనని వాటిని బట్టి యీ ఆజ్ఞను నీకు అప్పగించుచున్నాను. అట్టి మనస్సాక్షిని కొందరు త్రోసివేసి విశ్వాసవిషయమై ఓడ బద్దలైపోయిన వారివలె చెడియున్నారు''(1 తిమో 1:18,19) వారి మనస్సును వారి మనస్సాక్షియు అపవిత్ర పరచబడి యున్నవి (తీతు 1:15).

v) **నీ ఇంట్లోకి ఎన్నడు అనుమతించని దుష్టని వైపు చూచేలా, వాడితో సంబంధం కలిగి ఉండేలా చేస్తుంది.** "మూర్ఖుల సహవాసము చేయువాడు చెడిపోవును'' (సామె 13:20).

vi) **ఎంతో సమయాన్ని వృధా చేస్తుంది:** బైబిలు అధ్యయనానికి, ఆత్మల సంపాదనకు, శిష్యులను తయారు చేయుటకు ఇంటిపనుల్లో తల్లిదండ్రులకు సహాయపడుటకు చదువుటకు లేదా పనిచేయుట లాంటి ఉపయోగకరమైన పనులకు సమయాన్ని వినియోగించవచ్చును. దినములు చెడ్డవి కనుక మీరు సమయమును పోనియ్యక సద్వినియోగము చేసికొనుడి (ఎఫెసీ 5:16).

vii) **వారి మనస్సాక్షిని, లేఖనాలను హెచ్చరికలను లెక్కచేయకుండ చేసి వారి సృజనాత్మకతను బలహీన పరుస్తుంది.** "ఆత్మను ఆర్పకుడి'' (1 థెస్స 5:19).

viii) **అంతిమంగా వారిని దేవునికి శత్రువులుగా మార్చును:** "యెవడు ఈ లోకముతో స్నేహము చేయగోరునో వాడు దేవునికి శత్రువగును'' (యాకోబు 4:4).

### 2) "క్రైస్తవ" లేదా లోకసంబంధమైన రాక్ సంగీతం

ప్రశ్న : రాక్ సంగీతాన్ని వినుటకు తమ పిల్లలకు తల్లిదండ్రులు అనుమతిస్తే కలుగబోయే పర్యవసానాలేవి?

**జవాబు :** " బుద్ధిహీనుల పాటలు వినుటకంటె జ్ఞానుల గద్దింపు వినుట మేలు'' (ప్రసంగి 7:5). " ఒకనినొకడు



కీర్తనలతోను సంగీతముతోను ఆత్మసంబంధమైన పాటలతోను హెచ్చరించును, మీ హృదయములలో ప్రభువును గూర్చి, పాడుచు కీర్తించుడి'' (ఎఫెసీ 5:19). "యెహోవాను గూర్చి కీర్తన పాడుడి. ఆయన తన మహాత్మ్యమును వెల్లడిపరచెను'' (యెషయా 12:5). రాక్ సంగీతాన్ని వినుటకు మీ పిల్లలకు అనుమతినిస్తే ఈ క్రింది పర్యవసానాలు కలుగుతాయి.

i) **ఈ లోకాత్మతో వారిని కట్టడిచేస్తాయి.** "దేవుని వలన మనకు దయచేయబడిన వాటిని తెలిసికొనుటకై మనము లౌకికాత్మను కాక దేవుని యొద్దనుండి వచ్చు ఆత్మను పొందియున్నాము'' (1 కొరింథి 2:12).

ii) ఈలోక సంబంధమైన సంగీతాన్ని వ్యతిరేకించకుండా వారి **మనస్సాక్షి సున్నితత్వాన్ని మందం చేస్తుంది.** "ఆత్మను ఆర్పకుడి'' (1 థెస్స 5:19).
"శరీరము ఆత్మకును ఆత్మ శరీరమునకు విరోధముగా అపేక్షించును. ఇవి యొకదానికొకటి విరోధముగా అపేక్షించును. ఇవి యొకదానికొకటి వ్యతిరేకముగా ఉన్నవి గనుక మీరేవిచేయ నిచ్ఛయింతురో వాటిని చేయకుందురు'' (గలతీ 5:17).

iii) వారు దేవుని లెక్కచేయని మరియు దుర్మార్గులను, జారులను హీరోలుగా ప్రశంసించుదురు. ప్రశంసించడంలో గొప్పవరవడి అనుకరణ. యువకులు తమ అభిమాన రాక్స్టార్ హీరోల బొమ్మలు గల టి-షర్ట్‌ను ధరించడం మనం చూస్తాం. "అన్యజనులతో సహవాసము చేసి వారి క్రియలు (ఉదా: రాక్ సంగీతం) నేర్చుకొనిరి వారి విగ్రహములకు (రాక్‌స్టార్ ప్రతిమలు) పూజచేసిరి అవివారికి ఉరి ఆమెను'' (కీర్తన 106:35-36).

iv) "నీకు ఇష్టమైనది చేయుము, నిన్నునీవు తృప్తిపరచుకొనుము'' అనే తప్పుడు మత వేదాంతాన్ని అంగీకరించినవారు. "అనేకులు క్రీస్తు సిలువకు శత్రువులుగా నడుచుకొనుచున్నారు; వీరిని గూర్చి మీతో అనేక పర్యాయములు చెప్పి యిప్పుడును ఏడ్చుచు చెప్పుచున్నాను... నాశనమే వారి అంతము... భూ సంబంధమైన వాటియందే మనస్సు నుంచుచున్నారు'' (ఫిలి 3:18,19).

v) ఇతర విషయములో వరు లోకపరమైన దోపిడీలకు గురి అయ్యే అవకాశం ఎక్కువ గలవారు (ఉదా॥ రాక్ సంగీతం మత్తుమందులకు జారత్వానికి, తిరుగుబాటుకు, మద్యానికి, అనైతికత మున్నగు దుర్వ్యసనాలకు దగ్గర సంబంధాన్ని కలిగివుంది).

vi) క్రీస్తు కొరకు జీవించుట కంటే రాక్ సంగీతానికి ఎక్కువ ప్రాధాన్యత నిస్తారు. విశేషంగా, రాక్ సంగీతానికి దూరమైన క్రైస్తవులు పడిపోయేలా చేస్తారు.

### 3) మద్యం

ప్రశ్న : తల్లిదండ్రులు వారి ఇండ్లలోకి మద్యాన్ని అనుమతించుట ద్వారా జరిగే పర్యవసానాలు ఏవి?

**జవాబు :** ప్రతి మద్యపానం సామాజిక పానంతో ఆరంభమవుతుంది.

i) లక్షలాది **మందికి మరణాన్ని, నాశనాన్ని, ఇబ్బందిని** తెచ్చే ఉత్పత్తికి నీవు అనుమతించుచున్నావని ఇది సూచిస్తుంది. "ఎవరికి శ్రమ? ఎవరికి దుఃఖము? ఎవరికి జగడములు? ఎవరికి చింత? ఎవరికి హేతువులేని గాయములు? ఎవరికి మంద దృష్టి? ద్రాక్షారసముతో ప్రొద్దుపుచ్చువారికే గదా. కలిపిన ద్రాక్షారసము రుచిచూడ చేరువారికేగదా?'' (సామెతలు 23:29-30).

ii) అనేకులు మద్యపానానికి **బానిసలగునట్లు దుర్వ్యసనపరులుగాను, బందీలుగాను** చేస్తుంది. "నేనెప్పుడు నిద్ర మేల్కొందును? మరల దానిని వెదకుదును'' (సామెతలు 23:35). "నేను దేనిచేతను లోపరచుకొనబడనొల్లను'' (1 కొరింథీ 6:12).

**iii)** ద్రాక్షారసము వైపు చూడకుము అనే **దేవుని ఆజ్ఞను ధిక్కరిస్తుంది.** "త్రాగుటకు రుచిగా నుండగను దానివైపు చూడకుము. పిమ్మట అది సర్పము వలె కరచును, కట్లపాములె కాటువేయును" (సామె 23:31,32).

**iv)** **బలహీనుడైన సహోదరుడు** త్రొట్రిల్లి, పాపం చేసేలా చేస్తుంది. " మాంసము తినుటగాని, ద్రాక్షారసము త్రాగుటగాని, నీ సహోదరుని కష్టము కలుగజేయునది మరేదియుగాని, మానివేయుట మంచిది" (రోమా 14:21).

**v)** మద్యంత్రాగుట ఫరవాలేదని నీ వనుకుంటే అది నీ పిల్లలకు **చెడ్డ మాదిరికాగలదు**. నీ మాదిరిని అనుసరించి వారు మద్యషాపుకు వెళ్లి, వారి జీవితాలను పాడుచేసే దుష్టలను కలుసుకుంటారు.

**vi)** మద్యం **ప్రజలనైతిక ప్రమాణాలను, నిరోధకాలను** తగ్గిస్తుంది. "విపరీతమైనవి నీ కన్నులకు కనబడును. నీవు వెఱ్ఱిమాటలు పలుకుదువు" (సామెతలు 23:33).

**vii)** పరిశుద్ధాత్మ నింపుదలకు **సాతాను నకిలీ ప్రత్యామ్నాయం** మద్యం. " మద్యముతో మత్తులైయుండకుడి, దానిలో దుర్వ్యాపారము కలదు. అయితే ఆత్మపూర్ణులైయుండుడి" ( ఎఫెసీ 5:18).

**4) నీలిచిత్రాలు మరియు అశ్లీల సాహిత్యం**

**ప్రశ్న:** ఇంటి దగ్గర తమ పిల్లలు నీలిచిత్రాలను చూచుటకు తల్లిదండ్రులకు అనుమతినిస్తే పర్యవసానాలు ఏమి?

**జవాబు : i)** నీ మాదిరిని అనుసరించి **జారత్వాన్ని ఇతరులకు బోధిస్తుంది.**

**ii)** **స్త్రీ నగ్నత్వాన్ని** చూడకూడదనే దేవుని హెచ్చరికను **లెక్కచేయకపోవడం ఫరవాలేదని** పిల్లలకు బోధిస్తుంది. "స్త్రీ మానాచ్ఛాదనమును తీయకూడదు.... అది దుష్కామ ప్రవర్తన" (లేవీ 18:17).

**iii)** మన ఆధ్యాత్మిక ఇంద్రియాలకు మందము కలిగి, పరిశుద్ధాత్మను దుఃఖపరచును "శరీరము ఆత్మకును ఆత్మ శరీరమునకును విరోధముగా అపేక్షించును" (గలతీ 5:17).

**iv)** సుఖించడమే జీవిత లక్ష్యం అని చెప్పే **మానవతావాదానికి ఇది ఊతమునిస్తుంది.** 'దేవునికంటె సుఖానుభవము నెక్కువగా ప్రేమించువారు" (2 తిమో 3:4).

**v)** సమాజములో ఇది **నేర ప్రవృత్తిని, దుష్టత్వాన్ని అధికం చేస్తుంది:** "వేశ్య లోతైన గొయ్యి పరస్త్రీ యిరుకైన గుంట...అది బహుమందిని విశ్వాసఘాతకులనుగా చేయును" (సామె 23:27,8).

**vi)** ఇది **మానసిక వ్యభిచారము**, వివాహాన్ని బలహీనపరుస్తుంది. "ఒక స్త్రీని మోహపుచూపుతో చూచు ప్రతివాడు అప్పుడే తన హృదయమందు ఆమెతో వ్యభిచారము చేసిన వాడగును" (మత్తయి 5:28)

**vii)** ఇతర అవసరాలుగల ప్రజలుగాక స్త్రీలు కేవలం లైంగిక వస్తువులుగానే చూసేలా నిన్ను చేస్తూ, **అవాస్తవమైన ఊహలోనికి నిన్ను పంపిస్తుంది.** "వ్యభిచారిణిని చూచి ఆశించుచు పాపము మానలేని కన్నులు గలవారు. . . " (2 పేతురు 2:14).

**viii)** నీలి చిత్రాలను చూడడం **ఒక వ్యసనంగా** మారుతుంది. దానియక చూడకుండ ఉండలేని విధంగా అది **మనుష్యులను బంధిస్తుంది.** "వ్యభిచారిణి చూచి ఆశించుచు పాపము మానలేని కన్నులు గలిగారు. .." (2 పేతురు 2:14)



**ix)** నీలి చిత్రాలను చూడడం వలన **మనస్సాక్షి దోషభారం** కలిగి వుంటుంది -"అట్టివారి మనస్సాక్షి కూడ సాక్ష్య మిచ్చుచుండగను, వారి తలంపులు ఒకదానిమీద ఒకటి తప్ప మోపుచు లేక తప్పులేదని చెప్పుచుండగను. . . (రోమా 2:15).

**x)** సమాజంలో, ఇంటిలో నీలి చిత్రాలు చూడడం వలన **నైతిక ప్రమాణాలు పడిపోతాయి.**

**xi)** వ్యభిచరించేలా నీలి చిత్రాలు **మనుష్యులను శోధిస్తాయి.** "జారత్వము జరిగించువాడు కేవలము బుద్ధి శూన్యుడు. ఆ కార్యము చేయువాడు స్వనాశనమును కోరువాడే" (సామెత 6:32).

**xii)** **వాటిని నిర్మించే నిర్మాతలకు ఆర్థిక సహాయం చేస్తూ/ప్రోత్సహిస్తూ అలాగే కొనసాగించేలా,** జీవితాలను పాడుచేసుకునేలా చేస్తుంది.

**వివాహానికి ముందు సెక్స్ ఎందుకు వద్దు?**

**i)** **వివాహానికి ముందు సెక్స్‌లో పాల్గొంటే ఇతర సంబంధాలు అభివృద్ధి చెందకుండ చేస్తుంది.** నమ్మకం, యధార్థత, గౌరవం, అవగాహన, గట్టి స్నేహం, ఆధ్యాత్మిక అన్యోన్యతలు అభివృద్ధి చెందుటకు కొంత సమయం, కృషి అవసరమవుతాయి.

**ii)** **సంబంధం లోనికి సెక్స్ భయాన్ని, దోష భయాన్ని చొప్పిస్తుంది** (హెబ్రీ 13:4). మనుష్యులు సమర్పణ లేకుండానే లైంగిక సుఖాన్ని కోరుకుంటారు.

**iii)** **సెక్స్ అపనమ్మకానికి, అగౌరవానికి పునాదినేస్తుంది.**

**iv)** **ఇంతకు ముందు భాగస్వామితో ప్రస్తుతం భాగస్వామిని పోల్చి చూసేలా చేస్తుంది.**

**v)** **నీవు ప్రేమలో పడ్డావని కామం మోసం చేస్తుంది.** ఇతర చెడు లక్షణాలను చూడనీయదు నిన్ను.

**vi)** **వాస్తవాలు నీకు విరుద్ధంగా ఉన్నాయి.** వివాహానికి ముందే సెక్స్‌లో పాల్గొంటే, వివాహానికి ముందే సంబంధం తెగిపోయే వీలుంది.

## 21. క్రీస్తు న్యాయ పీఠం - నీ ప్రవర్తనను అది ఎలాగు మార్చును?

**బైబిలు పఠనం:** 2 కొరింథీ 5:10; రోమా 14: 10-12; 1 కొరింథీ 3:10-15; కొలొ 3:23-25.

**ఉద్దేశము:** ఇప్పుడు క్రీస్తు న్యాయపీఠం మన ప్రవర్తనను మార్చేలా అనుమతించడం.

**పరిచయం:** సంఘం ఎత్తబడిన తరువాత, రక్షింపబడినప్పటినుండి ప్రతి క్రైస్తవుడు ఎలాగు జీవించాడో దేవునికి లెక్క చెప్పాల్సి ఉంది. మన క్రైస్తవ జీవితాలు ప్రదర్శింపబడతాయి. ఇది మన రక్షణను నిర్ణయించదు గాని, మనం పరలోకం వెళ్ళినప్పుడు మనం **పొందబోయే బహుమానాలను** నిర్ణయిస్తుంది.

"భూమి మీద మీ కొరకు ధనమును కూర్చుకొనవద్దు; . . . పరలోకమందు మీ కొరకు ధనమును కూర్చుకొనుడి" (మత్తయి 6:19, 20).

క్రీస్తు న్యాయపీఠం ఎలాంటి స్థలమంటే;

1) **సమీక్షించేది** - రక్షింపబడినప్పటి నుండి మరణించేంత వరకు మన జీవిత సమీక్ష చేసేది. నీవు క్రీస్తుకొరకు లేదా ఇతరుల కొరకు లేదా స్వార్థం కొరకు జీవించావా అని చూపిస్తుంది.

**ప్రశ్న:** క్రీస్తు రాకడలో, నేను స్నేహితునికి వ్యతిరేకంగా, నాలో ద్వేషం ఉంటుందా?

**ప్రశ్న:** యేసుక్రీస్తు పట్ల, బైబిలుపట్ల, స్థానిక సంఘం పట్ల నా ప్రేమను పోగొట్టుకున్నానా?

**ప్రశ్న:** ఒకవేళ క్రీస్తు ఈ రోజు వస్తే, 1 థెస్స 5:1, 11-22లో వున్న 19 ఆజ్ఞలలో ఎన్నింటికి నేను లోబడుతున్నాను? "కాబట్టి చిన్న పిల్లలారా, ఆయన ప్రత్యక్ష మగునప్పుడు ఆయన రాకడయందు

మనము ఆయన యెదుట సిగ్గుపడక ధైర్యము కలిగి యుండునట్లు మీరాయనయందు నిలిచియుండుడి'' (1 యోహాను 2:28).

ఇదెలా వుంటుందంటే రక్షింపబడినప్పుడు దేవుడు మనకు పరలోకంలో స్థలాన్ని ఇచ్చునట్లు (క్రీస్తులో రక్షణ పునాది (3:11), అయితే రక్షింపబడిన తరువాత మనం మన క్రియల ద్వారా గృహాన్ని నిర్మిస్తాం. (12వ)

2) **బహుమానం** -క్రీస్తు న్యాయపీఠాన్ని గ్రీకు భాషలో "బెమటోస్ టూ క్రిస్టోస్'' (2 కొరింథీ 5:10)ను బీమాపీఠంగా పిలుస్తారు.

i) బీమాపీఠం యొక్క **అర్థం:** ఒలంపిక్ మైదానం మధ్యలో న్యాయమూర్తి కూర్చుండుటకు అనువుగా ఎత్తుగా ఏర్పాటు చేయబడిన భాగము. పోటీ జరిగిన తరువాత న్యాయమూర్తి నుండి తమ బహుమతులను పొందుటకు విజేతలు బీమా పీఠం ముందు కూడుకుంటారు.

ఇది శిక్షించే పీఠం కాదు, బహుమతులను అందించే పీఠం. పరుగుపందెంలో ఓడిపోవడం వలన శిక్ష విధింపబడదు కాని బహుమతి ఉండదు. క్రైస్తవ జీవితం ఒక పందెం మరియు దైవిక అంపైర్ ప్రతి పోటీని గమనిస్తున్నాడు. సంఘం ఎత్తబడిన తరువాత సంఘ యుగం అంతం తరువాత, బీమాపీఠం యెదుట ప్రతి క్రైస్తవుని క్రీస్తు సమకూర్చి, మన జీవితాలను పరీక్షించి, ప్రతి ఒక్కరికి తగిన బహుమతి ఇస్తాడు.

ii) బీమాపీఠంయొక్క **వాస్తవాలు:** "ఎందుకనగా తాను జరిగించిన క్రియల చొప్పున అవి మంచివైనను సరే చెడ్డవైనను సరే, దేహముతో జరిగించిన వాటి ఫలమును ప్రతివాడును పొందునట్లు మన మందరమును క్రీస్తు న్యాయ పీఠము ఎదుట ప్రత్యక్షము కావలయును'' (2 కొరింథీ 5:10).

iii) బీమాపీఠం యొక్క **ఉద్దేశము:** పరలోకంలో ఒకడు ప్రవేశిస్తాడా లేదా అని నిర్ణయించుటకు కాదు. - రక్షణ తరువాత లేదా ముందు విశ్వాసులను వారు చేసిన పాపాలకై శిక్షించుటకు కాదు (కీర్తనలు 103:10-12; యెషయా 38:17; 44:22; మీకా 7:19; హెబ్రీ 8:12).

- మనం రక్షింపబడినప్పటి నుండి మన సామర్థ్యాలను, అవకాశాలను, బాధ్యతలను మనమేవిధంగా వాడుకున్నామో యేసుక్రీస్తుకు లెక్క జెప్పుట.

కాబట్టి:

ఎ) గతంలో, దేవుడు పాపులమైన మనతో వ్యవహరించాడు (ఎఫెసీ 2:1-3; రోమా 5:6-8)

బి) ప్రస్తుతం, దేవుడు మనలను కుమారులుగా వ్యవహరిస్తున్నాడు (రోమా 8:14; 1 యోహాను 3:1,2; హెబ్రీ 12:5-11).

సి) భవిష్యత్తులో, దేవుడు మనలను (బీమా పీఠం యెదుట) గృహ నిర్వాహకులుగావ్యవహరిస్తాడు (1 కొరింథీ 3:11-15).

iv) బీమా పీఠం యెదుట **పరీక్షింపబడేవి:**

రక్షణ సమయంలో, క్రీస్తు మన పునాది ఆయెను (1 కొరింథీ 3:11)

రక్షణ అనంతరం, పునాది మీద నిర్మించాలి (1 కొరింథీ 3:12-15).

దేవుడు విశ్వాసుల క్రియలను రెండు గుంపులుగా విభజిస్తాడు:

ఎ) **అక్షయమైన, నిత్యమైన విలువ గలవి:**



- బంగారం - విశ్వాస పరీక్ష - (1 పేతురు 1:7)
- వెండి - పొందిన జ్ఞానం, దేవుని దయ (సామె 2:4; 3:14; 8:10; 22:1; మలాకీ 3:3)
- ప్రశస్తమైన రాయి - క్రీస్తు కొరకు సంపాదించిన ఆత్మలు (మలాకీ 3:16, 17.

బి) **క్షయమైన, వ్యర్థ ప్రయాసాలు, నిత్యత్వపు విలువ లేనివి** కొయ్యకాలు, గడ్డి, కట్టెలు (1 కొరింథీ 3:12-15).

**ప్రశ్నలు:** క్రీస్తు బీమాపీఠం యెదుట ఏ క్రియలకు మనం బహుమతి పొందుతాం?

1) ఇతర విశ్వాసులను మనం ఎంత బాగా చూసుకుంటున్నాం? (హెబ్రీ 6:10; మత్త10:41,42)
2) మనం ఎంత బాగా అధికారానికి లోబడుచున్నాం, ఇతరుల మీద అధికారాన్ని చెలాయిస్తున్నాం. (హెబ్రీ 13:17; యాకోబు 3:1)
3) దేవుడిచ్చిన సామర్థ్యాలను మనమెంత బాగా వాడుకుంటున్నాం (1 పేతురు 4:10; లూకా 19:11-26; మత్తయి 25:14-29).
4) మనం డబ్బును ఎంత బాగా వాడుతున్నాం (1 తిమో 6:17-19).
5) యేసు కొరకు ఎంత శ్రమపడుచున్నావు (మత్త 5:11-12, 10:29, 30; 1 పేతురు 4:12, 13;2 కొరింథీ4:17; రోమా 8:18).
6) సమయాన్ని మనమెలా వాడుచున్నాం (ఎఫెసీ 5:16; కొలొ 4:5; 1 పేతురు 1:17).
7) దేవుడు మన కొరకు ఎంపిక చేసిన ఒక నిర్దిష్టమైన పందెంలో ఎలా పరుగెత్తుచున్నాం (ఫిలి 2:16; 3:13, 14 1 కొరింథీ 9:24).
8) పాత స్వభావాన్ని ఎంత బాగా మనం నియంత్రించుచున్నాం (1 కొరింథీ 9:25-27)
9) ఎంతమందికి సాక్ష్యమిచ్చి, క్రీస్తు కొరకు సంపాదించాం(సామె11:30;1థెస్స 2:19, 20; దాని12:3).
10) శోధనలకు, పరీక్షలకు ఎంత బాగా స్పందిస్తున్నాం (ప్రకటన 2:10; యాకోబు 1:2, 3).
11) క్రీస్తు రాకడ సిద్ధాంతాన్ని ఎంతగా మనం ప్రేమిస్తున్నాం (2 తిమో 4:8)
12) దేవుని వాక్యంపట్ల, దేవుని మందను కాయుటలో మనం ఎంత నమ్మకంగా ఉన్నాం (1 పేతురు 5:2-4).

v) బీమా తీర్పుయొక్క **ఫలితాలు:**

ఎ) కొందరు బహుమానాలను పొందుతారు (1 కొరింథీ 3:14) ఐదు కిరీటాలను క్రీస్తును మహిమ పరచుటకు మనం పొందవచ్చును.

బి) కొందరికి నష్టం కలుగును (1 కొరింథీ 3:15)

vi) బహుమానాన్ని పొందుతామా లేదా అని **ఏది నిర్ణయిస్తుంది?**

ఎ) నాణ్యత: ". . . వాని వాని పని ఎట్టిదో . . ." (1 కొరింథీ 3:11-15) (విశేషంగా 13వ) నీకు లారీ నిండ గడ్డి కావాలా లేదా చేతినిండ బంగారం కావాలా?

బి) ఉద్దేశం: "నీవు నన్ను ఎందుకు సేవించావు?'' అని యేసు అడుగవచ్చు. మనుష్యుల కొరకా (మత్తయి 6:1, 2, 5) లేదా క్రీస్తు కొరకు నీకున్న ప్రేమను బట్టా? (2 కొరింథీ 5:14, 15)

- ఇతరులపట్ల ప్రేమతోనా (2 కొరింథీ 5:11)
- మన క్రియలు తీర్పు తీర్చబడతాయి (2 కొరింథీ 5:10)

సి) మనం చేయుటకు ప్రయత్నించిన వాటికి కూడా బహుమానాన్ని పొందుతాం (మత్త 25:21)ఎవరినైనా

సంఘానికి ఆహ్వానించావా? ఎలా రక్షింపబడాలో ఎవరికైనా చెప్పావా? మనం విధేయులంగా మరియు నమ్మకంగా ఉండాలని దేవుడు మనలను పిలుస్తున్నాడు.

3) **పునః సమీక్ష:** నా జీవిత కృషిని తిరిగి విలువ కట్టుట. నాకు ప్రాముఖ్యమైనవి, పెద్దవి అని తోచిన అనేక సంగతులు పరలోకంలో చిన్నవిగాను, పనికిరానివిగాను అనిపించవచ్చును. ఉదా: 2 కాసులు ఇచ్చిన విధవరాలు ధనవంతుని కన్న ఎక్కువ ఇచ్చింది. నీకు తలాంతులున్నవి. నీ తలాంతులను వ్యర్థపరచకుండా వాడాలని దేవుడు కోరుచున్నాడు.

4) **గుర్తింపు** = ఇక్కడ అనామకులైన అనేకులు పరలోకంలో గొప్ప వారిగా పరిగణించబడతారు. ఇక్కడ గొప్పవారుగా భావించబడినవారు పరలోకంలో అనామకులై ఉంటారు. నిత్యత్వంలో లాజరు మరియు ధనవంతుల స్థాయి పరలోకంలో తారుమారయ్యాయి.

5) **చింతిస్తాం** = వృథాయైన వాడుకోని అవకాశాలను బట్టి చింతిస్తాం. నీవు క్రీస్తులో నిలిచివుండకపోతే నీవు సిగ్గుపడతావు (1 యోహాను 2:28). "మేము మీ మధ్యను నెరవేర్చిన కార్యములను చెడగొట్టుకొనక మీరు సంపూర్ణ ఫలము పొందునట్లు జాగ్రత్తగా చూచుకొనుడి" (2 యోహాను 8వ). "ఎవడును నీ కిరీటము నపహరింపకుండునట్లు నీకు కలిగిన దానిని గట్టిగా పట్టుకొనుము" (ప్రకటన 3:11).

క్రీస్తు న్యాయపీఠం యెదుట లోక మనస్సు గలిగి, సోమరులైన స్వార్థ క్రైస్తవులు చాలా విచారిస్తారు.

6) కొందరు గొప్ప బహుమతులను పొందినప్పుడు **సంతోషించుట** (1 థెస్స 2:19, 20). "మనుష్య కుమారుడు తన తండ్రి మహిమ గలవాడై తన దూతలతో కూడ రాబోవుచున్నాడు. అప్పుడాయన ఎవని క్రియల చొప్పున వానికి ఫలమిచ్చును" (మత్తయి 16:27). "ఇదిగో త్వరగా వచ్చుచున్నాను. వాని వాని క్రియల చొప్పున ప్రతి వానికిచ్చుటకు నేను సిద్ధపరచిన జీతము నా యొద్ద ఉన్నది" (ప్రకటన 22:12).

**సవాలు:**

ఎ) క్రైస్తవుడా: నీవు క్రీస్తు కొరకు జీవించుచున్నావా? ఈ రోజు నీవు క్రీస్తును చూడవలసివస్తే సిగ్గుపడాల్సిన పాపం గాని కోపంగాని నీ జీవితంలో ఉందా? దేవునితో నీవు సమాధాన పడాలనుకుంటే నీచేతిని పైకెత్తుము?

బి) నశించినవారు: నీవు రక్షింపబడ్డావనే నిశ్చయత నీకు లేకపోవచ్చును. నీవు పరలోకం వెళ్తావనే నిశ్చయత లేకపోవచ్చును. క్రీస్తు నిరీక్షకుడు, స్నేహితుడు అనే నిశ్చయత నీకు లేకపోవచ్చు. నరకం తప్ప మరే బహుమానం నీకు దొరకదు. ఎందుకంటే పాపం వలన వచ్చు జీతం మరణం. నీవు రక్షింపబడుటకు ఇష్టపడితే నీ చేతిని పైకెత్తి ఆహ్వానాన్ని అందుకొని, నీవు ఎలాగు రక్షింపబడగలవో చూచుటకు ముందుకు రమ్ము.1కొరింథీ 3:14-17లో మూడు రకాల కట్టువారు కలరు:

**i)** తెలివిగల కట్టువాడు (3:14) = ధ్యయనం చేస్తూ, ఆత్మలను సంపాదిస్తూ, ఆత్మచే నింపబడిన క్రైస్తవుడు.

**ii)** లోక సంబంధమైన కట్టువాడు (3:15) = శరీర సంబంధమైన క్రైస్తవుడు

**iii)** దుష్టుడైన కట్టువాడు (3:17) = రక్షింపబడని వాడు.

ప్రశ్న: నీవు ఏ గ్రూపుకు చెందిన వాడవు/దానవు?



## 22. దేవుని చిత్తాన్ని ఎలా కనుక్కోగలం - మార్గదర్శకత్వం

**బైబిలు పఠనం:** 1 థెస్స 5:12-23

**ఉద్దేశం:** క్రైస్తవులంగా మనం మన చిత్తాన్ని త్యజించి మన జీవిత కాలమంతటిలో దేవుని చిత్తాన్ని నెరవేర్చుటకే సమర్పించుకోవాలి. అనుదిన నిర్ణయాలలో దేవుని చిత్తాన్ని ఎలా కనుక్కోగలం అని ప్రతి క్రైస్తవుడు ఎదుర్కొనే సమస్య. తన జీవితం కొరకు దేవుని చిత్తాన్ని ఎల్లప్పుడు యేసుక్రీస్తు నెరవేర్చాడు.

"చేయుటకు నీవు నాకిచ్చిన పని నేను సంపూర్ణముగా నెరవేర్చి భూమి మీద నిన్ను మహిమపరచితిని" (యోహాను 17:4). "నీ చిత్తము నెరవేర్చుటకు ఇదిగో నేను వచ్చియున్నాను" (హెబ్రీ 10:9). ఈ భూమి మీద ఒక నిర్దిష్టమైన పనిని నెరవేర్చుటకు పంపబడినట్లు, ప్రతి క్రైస్తవునికి కూడా ఒక నిర్దిష్టమైన పని అప్పగించబడింది. మన జీవితానికి దేవుని ప్రణాళిక ఏమిటో కనుగొని, లోబడుట మన కర్తవ్యం.

**1)** ప్రతి జీవితానికి దేవునికి ఒక ప్రణాళిక ఉన్నది:

1) ఈ ప్రణాళిక **మనకున్న తలంతులకు**, వ్యక్తిత్వానికి, అవసరాలకు, సామర్థ్యానికి, పరిస్థితులకు అణుకువగా ఉంటుంది. "మరియు వాటియందు మనము నడుచుకొనవలెనని దేవుడు ముందుగా సిద్ధపరచిన సత్ క్రియలు చేయుటకై, మనము క్రీస్తు యేసునందు ఎ సృష్టింపబడినవారమై **ఆయన చేసిన పనియై యున్నాము**" (ఎఫెసీ 2:10).

2) మనలో ప్రతి ఒక్కరికి **వేరు వేరు ప్రణాళిక ఉంది.** "నా పరుగు కడముట్టించితిని" (2 తిమో 4:7). "మన యెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదము" (హెబ్రీ 12:2). "దేవుడు తన చిత్తము తెలిసికొనుటకును . . . నిన్ను నియమించివున్నాడు" (అ. కా 22:14).
మనకు, పౌలుకు దేవుని చిత్తమును తెలిసికొనుటకు నియమించి వున్నాడు." "నీవు నడవవలసిన మార్గమును నీకు బోధించెదను. నీ మీద దృష్టియుంచి నీకు ఆలోచన చెప్పెదను" (కీర్తన 32:8).

3) దేవుని ప్రణాళిక **సవివరంగా**, దశల వారిగా ఉంటుంది (కీర్త 7:23). దేవుడు ఎల్లప్పుడు దూరంగా వున్న భవిష్యత్తును బయలు పరచాడు. గాని దశల వారిగా, రోజువారిగా బయలు పరచును.

4) దేవుని ప్రణాళిక **నిరంతరమైనది** - "యెహోవా నిన్ను నిత్యము నడిపించును" (యెషయా 58:11).

5) దేవుని ప్రణాళిక **నిర్దిష్టమైనది, ఖచ్చితమైనది.** "ఇదే త్రోవ దీనిలో నడువుడి అని నీ వెనుక నుండి యొక శబ్దము నీ చెవులకు వినబడును" (యెషయా 30:21). దేవుడు వాక్కు ద్వారా పరిశుద్ధాత్మచే నడిపించును.

6) ఆయన ప్రణాళికను అనుదినం **విచారించి,** వివరంగా తెలిసికోవాలి అని దేవుడు కోరుకుంటాడు. "నేను నడువవలసిన మార్గము నాకు తెలియజేయుము" (కీర్తన 143:8).

7) నీ కొరకైన దేవుని చిత్తం **ఎల్లప్పుడు సంపూర్ణమైనది, అనుకూలమైనది మరియు ఉత్తమమైనది.** "ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు. . . (రోమా 12:2).

**11.** దేవుని ప్రణాళికను మనం పోగొట్టుకోవచ్చును.

విచారం ఏమంటే, మన స్వచిత్తానే నెరవేర్చుకోవాలనే స్వార్థపూరిత ఆలోచనతో, "మీరు పరిశుద్ధులగుటయే, అనగా మీరు జారత్వమునకు దూరముగా ఉండుటయే దేవుని చిత్తము" (1 థెస్స 4:3). దేవుడు పరిశుద్ధుడు గనుక మనము కూడా పరిశుద్ధులై ఉండాలి.

**111**. దేవుని సంకల్పం ఎల్లప్పుడు కొన్ని లక్షణాలను కలిగి వుంటుంది

1) పాపాల నుండి వేరుపడి **పరిశుద్ధత కొరకు పరిశుద్ధీకరించబడాలి**. మొండి తనంలో దేవుని ప్రణాళికను పోగొట్టుకునే అవకాశం వుంది.
2) **విన్నపము**, ప్రార్ధనలు, కృతజ్ఞతలు చెల్లించుట "యెడతెగక ప్రార్థన చేయుడి"(1 థెస్స 5:17).
3) **ఆత్మచే నింపబడుట** - "ఆత్మను ఆర్పకుడి" (1 థెస్స 5:19).
4) దేవుని వాక్యానికి **లోబడుట** - "ప్రవచించుటను నిర్లక్ష్యము చేయకుడి" (1 థెస్స 5:20)
5) ఎల్లప్పుడు **కృతజ్ఞతలు తెలుపుట** - "ప్రతి విషయమునందును కృతజ్ఞతా స్తుతులు చెల్లించుడి" (1 థెస్స 5:18) ఈలాగు చేయుట యేసుక్రీస్తునందు మీ విషయములో దేవుని చిత్తము"
6) లైంగికంగా **పవిత్రంగా ఉండుట** -"జారత్వమునకు దూరముగా ఉండుటయే దేవుని చిత్తము" (1థెస్స 4:3)
7) **మత్తులై ఉండకూడదు** - "గనుక మత్తులమై ఉండక. . . (1 థెస్స 5:8).
8) **శాంతియుతంగా ఉండుట:** "ఒకనినొకడు ఆదరించుకొనుడి" (1 థెస్స 4:18). ఒకనితో నొకడు సమాధానముగా ఉండుడి" (1 థెస్స 5:13).
9) **శ్రమ పడుట:** "మనము శ్రమను అనుభవించవలసి యున్నదని మీతో ముందుగా చెప్పితిమి గదా" (1 థెస్స 3:4).
10) **సమర్పితులై ఉండుట** - "దేవునికి తగినట్టుగా మీరు నడుచుకొనవలెను" (1 థెస్స 2:12).
11) **యుక్త ప్రవర్తన కలిగి వుండుట** - "మీరిట్లు యుక్త ప్రవర్తన గలవారై అజ్ఞానముగా మాటలాడు మూర్ఖుల నోరు మూయుట దేవుని చిత్తము" (1 పేతురు 2:15).
12) **రక్షింపబడుట** - ". . . యెవడును నశింపవలెనని యిచ్ఛయింపక, అందరు మారుమనస్సు పొందవలెనని కోరుచున్నాడు" (2 పేతురు 3:9).

**1V. మార్గదర్శకత్వం విధానాలు:**

ప్రశ్న: ఏ పరిస్థితిలోనైనా మన జీవితం పట్ల దేవుని చిత్తాన్ని ఎలాగు కనుక్కోగలము? వెదకు వారికి ఆయన తన చిత్తాన్ని ఏవిధంగా బయలు పరచును?

ఆయన విధానాలేవనగా;

1) **బైబిలు:** అడుగుము. "ఈ ప్రశ్నకు సంబంధించిన ఏ బైబిలు వచనాలను నేను అన్వయించుకోవలసి వుంది?" దేవునికి సంబంధించిన వచనాన్ని నీ మనస్సులోకి తెచ్చులాగున నీ మనస్సును దేవుని వాక్యంతో నింపుకొనుము. దేవుని చిత్తం బైబిలుకు విరుద్ధంగా ఉండదు.
2) **పరిస్థితులు: తెరచిన, మూసిన తలుపులు.** దేవుడు పరిస్థితుల ద్వారా ఒక ద్వారాన్ని మూసి మరో ద్వారాన్ని తెరచుతాడు. "కార్యానుకూలమైన మంచి సమయము నాకు ప్రాప్తించి యున్నది" (1 కొరింథీ 16:9). "ఇదిగో తలుపు యెదుట తీసియుంచి యున్నాను" (ప్రకటన 3:8).

   క్రైస్తవునికి ఏదీ ప్రమాదవశాత్తు జరుగదు. ప్రతిదీ దేవునిచే సంకల్పించబడిందే. ఆయన నడిపింపులో మార్గదర్శకాలే పరిస్థితులని మనం అంగీకరిస్తాం. వాహనం నడిపేటప్పుడు ఆకుపచ్చలైట్ ఎంత ప్రాముఖ్యమైనదో ఎర్రని లైట్‌కూడా అంతే ప్రాముఖ్యమైనది. ఆగుమని సూచన కనబడగానే ఆగిపోయి, దేవుని కొరకు ఓపికతో కనిపెట్టాలి.

3) **ప్రార్థనం:** "దేవుని అడుగనందున మీకేమియు దొరకదు" (యాకోబు 4:2).

   **i)** దేని విషయమై చింతించకుడి,
   **ii)** అన్ని విషయాలలో ప్రార్థించుడి, ప్రార్థన విజ్ఞాపనలు చేయుడి
   **iii)** గత, ప్రస్తుతపు ఆశీర్వాదాలన్నింటికై కృతజ్ఞతలు చెల్లించుడి
   **iv)** మీ విన్నపములు దేవునికి తెలియ జేయుడి
   **v)** ఫలితం: "అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము యేసుక్రీస్తు వలన మీ హృదయములకును, మీ తలంపులకును కావలియుండును"(ఫిలి4:6-7).



4) **దేవుని సమాధానము:** చర్య తీసికొనే ముందు దేవుని సమాధానాన్ని వెదకాలి. దేవుని సమాధానాన్ని ఎలా పొందగలం?

**i)** దేవుని ఆత్మచే నింపబడితే, అప్పుడు ఆత్మ ఫలమైన ప్రేమ, ఆనందం, సమాధానాన్ని ప్రదర్శిస్తాము.
**ii)** క్రీస్తుతో నిమగ్నమై ఉండాలి - "ఆయన మన సమాధానమై ఉన్నాడు" (ఎఫెసీ 2:14).
**iii)** ". . . . దీర్ఘ శాంతముతో కూడిన సంపూర్ణ వినయముతోను సాత్వికముతోను నడుచుకొనవలెను" (ఎఫెసీ 4:3).
**iv)** లోకానికి సిలువ వేయబడి, క్రీస్తులో మహిమ పరచబడాలి. "మరి దేనియందును అతిశయించుట నాకు దూరమవునుగాక; దానివలన నాకు లోకమును లోకమునకు నేనును సిలువ వేయబడి యున్నాము . . . ఈ పద్ధతి చొప్పున నడుచుకొను వారందరికి,.. సమాధానము కృపయు కలుగును గాక." (గలతీ 6:14, 16).
**v)** సమాధాన సువార్తను ప్రకటించాలి - "పాదములకు సమాధాన సువార్తవలననైన సిద్ధమనస్సును జోడు తొడుగుకొని నిలువబడుడి" (ఎఫెసీ 6:15).
**vi)** ప్రార్థన: "సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానాన్ని" తెస్తుంది (ఫిలి 4:6, 7).
**vii)** ఏవి సత్యమైనవో, ఏవి మాన్యమైనవో, ఏవి న్యాయమైనవో, ఏవి పవిత్రమైనవో, ఏవి రమ్యమైనవో, ఏవి ఖ్యాతిగలవో, వాటి మీద ధ్యానముంచుకొనుడి. అప్పుడు సమాధానకర్తయగు దేవుడు మీకు తోడైయుండును (ఫిలి 4:8, 9).
**viii)** సంతుష్టి చెంది యుండుడి - "నేనే స్థితిలో ఉన్నను ఆ స్థితిలో సంతృప్తి కలిగి యుండ నేర్చుకొనియున్నాను" (ఫిలి. 4:11).
**ix)** "జాలిగల మనస్సును, దయాళుత్వమును, వినయమును, సాత్వికమును, దీర్ఘ శాంతమును ధరించుకొనుడి... ఒకరినొకడు క్షమించుడి... వీటన్నిటిపైన సంపూర్ణతకు అనుబంధమైన ప్రేమను ధరించుకొనుడి... కృతజ్ఞులై యుండుడి - "క్రీస్తు అనుగ్రహించు సమాధానము మీ హృదయములలో ఏలుచుండ నియ్యుడి" (కొలొ 3:12-15). పాస్టర్ ప్రభువులో నడుచుచుండగా, సంఘ సభ్యులందరు ఆయనకు లోబడినచో సంఘంలో సమాధానం ఉంటుంది.
**x)** "శక్యమైతే మీ చేతనైనంత మట్టుకు సమస్త మనుష్యులతో సమాధానముగా ఉండుడి" (రోమా 12:18).
**xii)** ప్రజలతో పోట్లాడవద్దు (ప్రకటన 6:4)

5) **మంచి సలహాదారులు** - "ఆలోచన కర్తలు అనేకులుండుట రక్షణ కరము" (సామె 11:14, 24:6).

**V. దేవుని చిత్తాన్ని కనుగొనుటకు అడగాల్సిన ప్రశ్నలు:**

ప్రశ్న 1: దేవుని సేవకు ఇది అభ్యంతరం కలుగ జేస్తుందా? భారంగా ఉంటుందా? (హెబ్రీ 12:1)

ప్రశ్న 2: నా జీవితానికైన దేవుని సంకల్పాన్ని ఇది నెరవేర్చునా?

ప్రశ్న 3: అవిశ్వాసితో విజ్జోడుకై చూస్తున్నానా? (2 కొరింథీ 6:14-18). అవిశ్వాసి లక్ష్యం తమ కోసం డబ్బు సంపాదించుకొనుట. నీ లక్ష్యం దేవుని సేవించుట. వ్యాపార సంబంధంలోగాని అవిశ్వాసితో వివాహానికిగాని జత చేయబడకుము. నీవు నష్టపోతావు, పోరాటం జరుగుతుంది.

ప్రశ్న 4: అవిశ్వాసులు లేదా దేవుని ఎరుగని ప్రజల సలహాలను వింటున్నానా?(కీర్తనలు 1:1).

ప్రశ్న 5: ఎవరైన నాకు అబద్ధం చెబుతున్నారా? వారిని నేను నమ్మవచ్చునా? నాకేమి తెలుస్తుంది? వారి గురించి నాకెంత బాగా తెలుసు? వారి రంగాలలో ఎన్ని సంవత్సరాల అనుభవాన్ని గడించారు?

ప్రశ్న 6: ఈ చర్య భవిష్యత్‌లో ఎలాంటి సమస్యలకు దారితీస్తుంది? (ఉదా: నా ప్రాజెక్టును ఎవరు ఆపగలరు, లేదా డబ్బును లాగగలరు?

ప్రశ్న 7: నేను ఇప్పుడే ఎందుకు నిర్ణయం తీసికోవాలి? అది నిన్ను బంధిస్తే, వాస్తవాలను సేకరించిన తరువాత ఒక వారం రోజులు ఆగి, వాస్తవాలను సమీకరించుకొని, మరియు సమాచారాన్ని సేకరించి, మరింత మందిని అడిగి నిర్ణయం తీసికోవచ్చును. నీ నిర్ణయాన్ని వెంటనే ప్రకటించకుండా వేచి వుండుము. వ్యవహారాన్ని బంధించేదిగా గాక స్వేచ్ఛగా ఉండేలా ఉంచుకొనుము.

ప్రశ్న 8: వారు నన్ను గాయపరచేలా ఈ నిర్ణయం ఇతరులతో బంధించేదిగా ఉందా? ఉదా: వారు నాకు కీడుతలపెట్టవచ్చును లేదా డబ్బు గుంజవచ్చును నన్ను బలవంతం చేయవచ్చును.

ప్రశ్న 9: వారి ప్రయోజనాల నిమిత్తం నిర్ణయం తీసుకోమని ప్రజలు నన్ను వత్తిడికి గురిచేస్తున్నారా? ఎందుకు?

ప్రశ్న 10: ఇది నా కోరిక స్వరమా, లేదా దేవుడు నన్ను చేయమని కోరేదేనా?

ప్రశ్న 11: మరేమైన వేరే దారులు ఉన్నాయా?

ప్రశ్న 12: ఈ విషయాన్ని నిష్ణాతులైన మరో ముగ్గురి వ్యక్తులతో చర్చించానా?

ప్రశ్న 13: సందేహపడితే, **దాని జోలికి పోవద్దు!!!** దేవుని మీద కని పెట్టుము. నీకు మరో మంచి అవకాశం త్వరలోనే రావొచ్చును.

## 23. ఆత్మతో నింపబడుడి

__బైబిలు పఠన :__ ఎఫెసీ 5:18

పరిశుద్ధాత్మతో నింపబడుట అనగా అర్థమేమి? షరతులేవి?

పరిశుద్ధాత్మతో నింపబడుట ఆధ్యాత్మిక జీవితానుభూతికి మూలం.

పరిశుద్ధాత్మ శక్తిద్వారా అనుదినం విజయదినం కాగలదు.

క్రీస్తును రక్షకునిగా స్వీకరించినప్పుడు, పరిశుద్ధాత్ముడు నీలో నివాసం చేయుటకు వస్తాడు.

ప్రతి క్రైస్తవుడు సంతృప్తికరమైన, ఆనందంతో నిండిన జీవితాన్ని జీవించుటకు పరిశుద్ధాత్ముడు సాధ్యపరుస్తాడు.

### 1. __పరిశుద్ధాత్మని గూర్చిన వాస్తవాలు:__

పరిశుద్ధాత్ముడు దేవుడు. "ప్రభువే ఆత్మ" (2 కొరింథీ 3:17).

పరిశుద్ధాత్ముడు మాట్లాడుతాడు. ఆత్మ **చెప్పుచున్న** మాట వినుము (ప్రకటన 2:7,11,17,29;3:6,13,22).

పరిశుద్ధాత్ముడు క్రైస్తవ జీవితాన్ని జీవించుటకు శక్తినిస్తాడు (గలతీ 5:22, 23).

పరిశుద్ధాత్ముడు క్రీస్తు కొరకు సాక్ష్యమిచ్చుటకు శక్తినిస్తాడు (అ. కా 1:8).

పరిశుద్ధాత్ముడు ఇతర ఆత్మల కంటె బలమైనవాడు (1 యోహాను 4:1-4).

పరిశుద్ధాత్ముడు ఆదరణ కర్త (యోహా 14:26, 15:26; 16:7 విలాప 1:16).

పరిశుద్ధాత్ముడు బైబిలు గ్రంథ కర్త (2 పేతు 1:21).

పరిశుద్ధాత్ముడు సాతాను పూర్తి శక్తిని అదుపులో పెట్టి పరిమితిని విధిస్తాడు (2 థెస్స 2:7-14).



పరిశుద్ధాత్ముడు పాపమును, నీతిని మరియు తీర్పును గూర్చియు ఒప్పింప చేస్తాడు (యోహా 16:8-11).
పరిశుద్ధాత్ముడు స్థానిక సంఘాన్ని కడతాడు. పరిశుద్ధాత్ముడు యేసుక్రీస్తును నడిపించాడు, అభిషేకించాడు, బలపరచాడు, లేపాడు (రోమా 8:11). విశ్వాసి జీవితంలో పరిశుద్ధాత్ముడు ఐదు పరిచర్యలను కలిగి వున్నాడు:

1) ఆయన మనలో నూతనత్వాన్ని కలిగిస్తాడు - "ఒకడు నీతిమూలముగాను జన్మించి తేనేగాని.. " (యోహా 3:5)
2) ఆయన మనకు బాప్తిస్మమిస్తాడు - "మనమందరము ఒక్క శరీరములోనికి ఒక్క ఆత్మయందే బాప్తిస్మము పొందితిమి" (1 కొరింథీ 12:13).
3) ఆయన మనలో నివాసం చేస్తాడు - "దేవుని ఆత్మ మీలో నివసించుచున్నాడనియు మీరెరుగరా?" (1 కొరింథీ 3:16).
4) ఆయన మనలను ముద్రిస్తాడు: "ఆయన మనకు ముద్రవేసి, మన హృదయములలో మనకు ఆత్మ అను సంచకరువును అనుగ్రహించి యున్నాడు" (2 కొరింథీ 1:22).
5) ఆయన మనలను నింపుతాడు - "ఆత్మపూర్ణులై యుండుడి" (ఎఫెసీ 5:19).

మన జీవితాలలో పరిశుద్ధాత్ముడు ఈ క్రింది విషయాలను చేస్తాడు:

1) మనకొరకు ప్రార్థిస్తాడు. ". . . డచ్చరింప శక్యముకాని మూలుగులతో ఆ ఆత్మ తానే మన పక్షముగా విజ్ఞాపనము చేయుచున్నాడు" (రోమా 8:26).
2) బోధిస్తాడు. "దేవుని ఆత్మచేత ఎందరు నడిపింపబడుదురో వారందరు దేవుని కుమారులై యుందురు" (రోమా 8:14)
3) నడిపిస్తాడు. ఆయన ఇచ్చిన అభిషేకము బోధించును (1 యోహాను 2:27).
4) ఆత్మల సంపాదనకు శక్తినిస్తాడు: . . ." పరిశుద్ధాత్ముడు మీ మీదికి వచ్చినప్పుడు మీరు శక్తినొందెదరు" (అ. కా. 1:8)
5) మనకు, మన ద్వారా క్రీస్తు ప్రేమను పంచుతాడు - ". . . పరిశుద్ధాత్మ ద్వారా దేవుని ప్రేమ మన హృదయములలో కుమ్మరింపబడియున్నది" (రోమా 5:5).
6) స్వేచ్ఛనిస్తాడు : "ప్రభువు యొక్క ఆత్మ ఎక్కడ ఉండునో అక్కడ స్వాతంత్ర్యము ఉండును" (2 కొరింథీ 3:17).
7) క్రీస్తు సారూప్యంలోనికి మారుస్తాడు -"ఆత్మచేత ఆ పోలికగానే మార్చబడుచున్నాము" (2కొరింథీ 3:18)
8) నూతన స్వభావాన్ని బలపరుస్తాడు "మీరు అంతరంగ పురుషునియందు శక్తి కలిగి ఆయన ఆత్మవలన బలపరచబడునట్లుగా . . . (ఎఫెసీ 3:15).
9) బైబిలు సత్యాలను మనకు బయలుపరుస్తాడు: "మనకైతే దేవుడు వాటిని తన ఆత్మ వలన బయలుపరచియున్నాడు" (1 కొరింథీ 2:10).
10) రక్షణను, సేవను నిశ్చయపరుస్తాడు: "ఆత్మతానే మన ఆత్మతో కూడ సాక్ష్యమిచ్చుచున్నాడు" (రోమా 8:16).
11) అనువైన విషయాలతో మన నోటిని నింపుతాడు: "చెప్పువాడు పరిశుద్ధాత్మయే గాని మీరు కాదు" (మార్కు 13:11)
12) వ్యక్తిగత విశ్వాసులకు పరిశుద్ధాత్ముడు వరాలను ఇస్తాడు:

**ఏడు తాత్కాలిక వరాలు. క్రీ. శ. 96లో అవి అంతరించాయి.**

1) అపొస్తలులు 2) ప్రవక్తలు 3) అద్భుతాలు 4) స్వస్థతలు 5) భాషలు 6) జ్ఞానవాక్కు 7) భాషల వివరణ.


**పదకొండు శాశ్వత వరాలు:**

1) జ్ఞానము 2) వివరించే ఆత్మలు 3) ఇచ్చుట 4) హెచ్చరికలు 5) పరిచర్య
6) కరుణ 7) పరిపాలన 8) విశ్వాసము 9) బోధ 10) సార్వాత్రీకరణ
11) కాపరి/బోధకుడు.

**13) పరిశుద్ధాత్ముడు మనకు:**

1) **రక్షింపబడుచున్న ఆత్మలు అను పంటను ఇస్తాడు** - "నిత్య జీవార్థమైన ఫలము సమకూర్చుకొనుచున్నాడు" యోహాను (4:35, 36)

2) **క్రీస్తు సారూప్యాన్ని ఇస్తాడు.** "ఆత్మ ఫలమేమనగా, ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము" (గలతీ 5:22, 23).




## 11. *3 రకాల మనుష్యులు*

1) **రక్షింపబడని వ్యక్తి క్రీస్తు లేనివాడు:**
   ఎ) యేసు అతని జీవితానికి బయట ఉన్నాడు
   బి) స్వార్థం సింహాసనం మీద ఉంటుంది
   సి) ఈ వ్యక్తి తీర్పుకు గురిఅవుతాడు

**2) ఆత్మ పూర్ణుడైన క్రైస్తవుడు:**
   ఎ) యేసు ఈ వ్యక్తిలో జీవిస్తాడు
   బి) క్రీస్తు సింహాసనం మీద ఉండి, ఈ వ్యక్తి జీవితాన్ని నియంత్రిస్తాడు
   సి) ఈ క్రైస్తవుడు క్రీస్తును సేవించుటకు జీవిస్తాడు

**3) స్వార్థాపేక్షగల క్రైస్తవుడు** - శరీర సంబంధి (1 కొరింథీ 3:1-3):
   ఎ) యేసుక్రీస్తు ఇంకా రక్షకుడే, ఈయన అతని జీవితంలో ఉన్నాడు.
   బి) స్వార్థం సింహాసనం మీద వుండి, అతని జీవితాన్ని నియంత్రిస్తున్నాడు.
   సి) పరిశుద్ధాత్ముడు ఆ వ్యక్తి జీవితం మీద పూర్తి నియంత్రణ కలిగి లేడు. దేవుని సంతోషపరచుట కంటే ఇలాంటి వ్యక్తి తన స్వకీయేచ్ఛలనే తీర్చుకొనుటకు ఎక్కువ ప్రాధాన్యత నిస్తాడు. ఈ వ్యక్తి తన పంతమే నెగ్గాలని కోరుకునే పసి పిల్లను పోలినవాడు.

స్వార్థాపేక్షగల క్రైస్తవుని లక్షణాలు:

తరచుగా: ఇతడు దేవుని పూర్తిగా నమ్మడు - దేవుని వాక్యానికి లోబడడు
- ప్రార్థన జీవితాన్ని కలిగి వుండడు - పాపపు ఆలోచనలను కలిగి ఉంటాడు
- బైబిలు పట్ల అంత ఆసక్తి కనబరచడు - ఇతరులు క్రీస్తు నొద్దకు వచ్చుటకు సహాయపడడు
అతడు - దోష భావంలో నిండి వుండవచ్చును - అసూయ చెంద వుండవచ్చును
- చింతించ వచ్చును - నిరుత్సాహానికి గురి కావొచ్చును
- ఇతరులను కఠినంగా విమర్శించ వచ్చును - కోప్పడవచ్చును.

ప్రశ్న: నీవు ఎలాంటి వ్యక్తివి?

## 111. **పరిశుద్ధాత్మ నింపుదల** మరియు ఆధ్యాత్మిక పరిపక్వత తులనాత్మక అధ్యయనం:

"మన ప్రభువును రక్షకుడునైన యేసుక్రీస్తు అనుగ్రహించు కృపయందును జ్ఞానమందును అభివృద్ధి పొందుడి" (2 పేతురు 3:18) అని క్రైస్తవుడు ప్రోత్సహించబడుచున్నాడు. **ఇది క్రమమైన అభివృద్ధి.** ఆధ్యాత్మిక పరిపక్వతకు ఇది అదనం. అయినప్పటికీ, షరతులను పాటించుట ద్వారా ఏ క్రైస్తవుడైన పరిశుద్ధాత్మచే నింపబడవచ్చును. నూతన విశ్వాసి ఆత్మచే నింపబడవచ్చును గాని అపరిపక్వత కలవాడు. పరిపక్వత చెందిన విశ్వాసి ఆత్మ పూర్ణుడు కాకపోవచ్చును. **దేవునికి సమర్పించుకున్న క్రైస్తవుడు మాత్రమే** పరిశుద్ధాత్మచే నింపబడతాడు. ఇక్కడ పరిశుద్ధాత్ముడు ప్రజలలో ఎలాంటి ఆటంకము లేకుండా స్వేచ్ఛగా పనిచేస్తాడు. ఆత్మచే నింపబడుట అనగా **పరిశుద్ధాత్ముడు** మనలను ఎక్కువగా పొందాడు అని అర్థం. "మనం ఎక్కువ పరిశుద్ధాత్మను పొందాము" అని కాదు ఎందుకంటే రక్షింపబడినప్పుడే పరిశుద్ధాత్ముని మొత్తంగా పొందాము.

**పాత నిబంధనలో పరిశుద్ధాత్మ నింపుదల** ఒక ప్రత్యేకమైన ఉద్దేశం కొరకు తాత్కాలిక మైనది, **క్రొత్త నిబంధనలో** సమర్పితులైన విశ్వాసులందరి విశ్వానుభూతి పరిశుద్ధాత్ముడు.

## 1V. ఆత్మచే నింపబడాలి అనే ఆజ్ఞ.

"మద్యముతో మత్తులై యుండకుడి, దానిలో దుర్వ్యాపారము కలదు; అయితే ఆత్మ పూర్ణులై యుండుడి" (ఎఫెసీ 5:18). గ్రీకు భాషలో ఆత్మ పూర్ణులై యుండుడి 'ప్లూరెస్తే' అనగా **పరిశుద్ధాత్మచే నిరంతరం నింపబడుతూ ఉండుడి అని అర్థం.**

ఎ) **క్షణక్షణం సంబంధాన్ని** కలిగి వుండుటే ఆత్మచే **నింపబడుట,** అయితే పాపం వలన సంబంధానికి ఆటంకం కలుగవచ్చును.

బి) **పరిశుద్ధాత్మలో బాప్తిస్మము,** 1 కొరింథీ 12:13, ఒక్కోసారి జరిగిన క్రియ అనే భావంతో వాడబడింది. నూతనీకరణ, నివాసం, ముద్ర, పరిశుద్ధ బాప్తిస్మము రక్షణ సమయంలోనే ఒక్కసారి జరిగిపోతాయి. పరిశుద్ధాత్మచే ("ప్లేరో") నింపబడుట అనేది:

1) **గ్లాసును నీటితో నింపుట లాంటిది**

2) **నౌకను గాలిలో నింపి** తీరానికి చేరుట లాంటిది. దేవునిచే మన క్రైస్తవ జీవితంలో ముందుకు సాగిపోవుట లాంటిది ఆత్మచే నింపబడుట. బైబిలు రచయితలు "ఆత్మచే కదిలింపబడ్డారు"

3) **మాంసంలోకి ఉప్పువెళ్ళి క్రుళ్లిపోకుండా** చేసిన రీతిగా ఉంటుంది. మనం చెప్పేది ఆలోచించేది, చేసేది దేవుని సన్నిధిని ప్రతిబింబింపజేసేలా పరిశుద్ధాత్ముడు మన జీవితంలోకి చొచ్చుకొని వెళ్లాలని దేవుడు కోరుతున్నాడు.

4) **పూర్తి నియంత్రణ.** ఉదా: దుఃఖంతో నిండి వున్న వ్యక్తి తన ఆధీనంలో ఉండడు (యోహాను 16:6) గాని దుఃఖం అతని నియంత్రిస్తుంది. అలాగే భయంతో నిండివున్న వ్యక్తి (లూకా 6:11). విశ్వాసంతో నిండివున్న వ్యక్తి (అ. కా. 6:5) లేదా సాతానుచే నిండివున్న వ్యక్తి (అ. కా. 5:3). ఇక ఏమాత్రం తన ఆధీనంలో ఉండడు. గాని తనను స్వాధీనపరచుకున్న దానిచే నియంత్రించబడతాడు. పరిశుద్ధాత్మ పూర్ణులమైనప్పుడు మనం కోరికలకు, ప్రమాణాలకు, ఉద్దేశాలకు, లోక భయాలకు అతీతులమైపోతాం. పరిశుద్ధాత్మ పూర్ణులమైనప్పుడు దేవుని చిత్తం కాని ప్రతిదీ రెండవ శ్రేణి ప్రాధాన్యతను పొందుతుంది.

### 5) పరిశుద్ధాత్మచే ఎలా నింపబడాలి?

నీ జీవితం దేవుని ఆత్మచే నిర్దేశింపబడాలి, జీవించుటకు శక్తి నివ్వాలి అని **కోరుకుంటే:**

1) పరిశుద్ధాత్మచే నింపబడాలని నీవు **కోరుకోవాలి.** "నీతికొరకు ఆకలిదప్పుగలవారు ధన్యులు; వారు తృప్తి పరచబడుదురు" (మత్తయి 5:6).

2) **నీ పాపాలను ఒప్పుకోవాలి.** నీవు పాపం చేశావని దేవునితో ఒప్పుకొనుము. నీ కొరకు క్రీస్తు

మరణించాడని అందుచే క్షమించబడ్డావని దేవునికి వందనాలు చెల్లించు. పాపం నుండి వైదొలగి దేవునికి లోబడుటకు ఎంచుకొనుము (1 యోహాను 1:9).

3) నీ జీవితం యొక్క **సింహాసనాన్ని యేసుక్రీస్తుకు ఇమ్ము**. "మిమ్మును మీరే దేవునికి అప్పగించుకొనుము" (రోమా 6:13). ఆత్మ పూర్ణుడవైన జీవించుటకు నీవు చేసే ప్రతిదీ యేసుక్రీస్తు ఆధీనంలో ఉండునట్లు నీవు ఇష్టపడాలి. ఉదా: డబ్బు, సమయం, పని, కుటుంబం, స్నేహితులతో సంబంధాలు.

4) **ప్రార్థనలో ఆత్మ నింపుదలకై అడిగినప్పుడు మనం నింపబడతాము.**
దేవునితో ఇప్పుడే చెప్పుము: ప్రభువైన యేసు నేను ఇంతవరకు నా జీవితాన్ని నియంత్రించుచుంటిని. ఇది పాపము నీతో నేను ఏకీభవిస్తున్నాను. నేను నీకు అప్పగించుకొనుచుండగా దయచేసి నా జీవితాన్ని నియంత్రించుము. నేను నీకు విధేయుడనుకావాలనుకుంటున్నాను. నన్ను క్షమించినందుకు వందనాలు. నీ పరిశుద్ధాత్మచే నింపగలవని నేను నిన్ను నమ్ముతున్నాను. నీవు వాగ్దానం చేసినట్లే నింపుతున్నందుకు వందనాలు".

5) **నింపబడుతూనే ఉండు**. పాపం ద్వారా, ఆలోచనలో దేవునికి అవిధేయత చూపుట ద్వారా లేదా మాట ద్వారా లేదా చర్య ద్వారా నీ జీవితాన్ని నీ ఆధీనంలోకి తీసుకున్న ప్రతిసారి ఆధ్యాత్మికంగా శ్వాస పీల్చుము:

**i) ఉచ్ఛ్వాస:** నీ పాపాన్ని ఒప్పుకొనుము (1 యోహాను 1:9). క్షమాపణకై దేవునికి వందనాలు చెల్లించు. పాపం నుండి వైదొలగు.

**ii) నిశ్వాస:** యేసుక్రీస్తును నీ జీవితంలో సింహాసనాన్ని అధిరోహించమని అడుగుము (అప్పగించుకొనుము - రోమా 6:13). నిన్ను మళ్లీ నింపునట్లు పరిశుద్ధాత్మను నమ్ముము (ఎఫెసీ 5:18). ఆజ్ఞను (యోహాను 5:14, 15) జ్ఞాపకం చేసికొనుము.

గమనిక: పాపాన్ని నీకు పరిశుద్ధాత్ముడు చూపించిన ప్రతిసారి ఆధ్యాత్మిక నుండి తేల్చుకొనుము అప్పుడు దేవుని మహిమపరచే ఆనందభరితమైన, విజయముపైన జీవితాన్ని కలిగి వుంటావు. నీ జీవితాన్ని పరిశుద్ధాత్ముడు నియంత్రిస్తూనే ఉండనిమ్ము.

6) **దేవుని వాక్కుచే నింపబడుము.** "క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింపనియ్యుడి" (కొలొ 3:16). అప్పుడు దేవుని ఆలోచనలు మన ఆలోచనలైపోతాయి (ఎఫెసీ 5:18, 19).

7) **ఆత్మను ఆర్పకుడి** (1 థెస్స 5:19). పరిశుద్ధాత్మ చిత్తాన్ని అణచివేయవొద్దు, నిరోధించవద్దు, వ్యతిరేకించవద్దు, ఘర్షణకు గురిచేయవద్దు. పరిశుద్ధాత్మకు 'లేదు' అని చెప్పకుము. ఒక పని చేయుటకు పరిశుద్ధాత్ముడు నివసిస్తూ వుంటే దానిమీద నీళ్లు చల్లకూడదు (ఆర్పకూడదు) దేవుని చిత్తాన్ని నెరవేర్చుటే జీవిత నియమంగా పెట్టుకొనుము. ఆర్పుట అనగా పరిశుద్ధాత్మ నడిపింపును తిరస్కరించుట. పరిశుద్ధాత్మకు అప్పగించుకొనుటలో.

**i)** దేవుని వాక్యం యొక్క సరళమైన బోధకు లోబడుట
**ii)** పరిశుద్ధాత్మ నడిపింపుకు విధేయత చూపుట ఉదా: ఆత్మల సంపాదన, బైబిలు పఠనం, ప్రార్థన.
**iii)** దేవుని క్రియలను విశ్వాసంతో అంగీకరించుట ఉదా: శ్రమలు (లూకా 22:42) ఇమిడి వున్నవి.

8) **ఆత్మను దుఃఖపరచకుడి** (ఎఫెసీ 4:35). మన జీవితంలో పాపం పరిశుద్ధాత్మను దుఃఖపరుస్తుంది మరియు అందులో:

**i)** ఆత్మను ఆర్పుట - పరిశుద్ధాత్మ నడిపింపును తిరస్కరించుట, అతని చిత్తాన్ని నిరోధించుట
**ii)** దేవునితో సహవాసాన్ని పోగొట్టుకొనుట
**iii)** ఆత్మ ఫలాన్ని పోగొట్టుకొనుట ఇమిడి వున్నవి.

**అప్పుడు ఆ వ్యక్తి మీదికి ఆధ్యాత్మిక అంధకారం దిగి వస్తుంది.** ఆత్మ తీర్పుకు మరియు ఒప్పుదలకు క్రైస్తవునికి సమయమియ్యబడును. దీనిని అశ్రద్ధచేస్తే, దేవుడు కలుగజేసికొని పరీక్షల ద్వారా క్రైస్తవుని శిక్షిస్తాడు.

9) **ఆత్మానుసారముగా నడుచుకొనుడి**, అప్పుడు మీరు శరీరేచ్ఛలను నెరవేర్చరు (గలతీ 5:16) అనగా మనలో నివాసం చేసే పరిశుద్ధాత్మ సన్నిధి, శక్తిచే అనుదినం నడుచుకొనుట. ఇందులో,

**i) పాప** స్వభావానికి మనం చనిపోయామని **భావించాలి.** క్రీస్తు మరణం పాపదోష భారానికి మాత్రమే ప్రాయశ్చిత్తం చేయదుగాని పాపబంధకం నుండి కూడా విడుదల చేస్తుంది. ఎలా?

- మన ప్రాచీన పురుషుడు **క్రీస్తుతో కూడ చనిపోయాడని** మనకు తెలుసు (రోమా 6:6)
- ప్రాచీన పురుషుని ద్వారా విడవబడిన **పాప అలవాటు క్రమానికి** మనం మరణించామని భావించుము. క్రీస్తు కొరకు సజీవులమని భావించుము (రోమా 6:11).
- మనం దేవునికి అప్పగించుకొనుచుండగా, మరణం నుండి సజీవులైన వారందరు (పునరుత్థాన బలంతో జీవించుచున్నవారు) మన అవయవములను దేవుని నీతిని నెరవేర్చు పరికరాలుగా అప్పగించినప్పుడు (రోమా 6:13). పాప స్వభావానికి మరణించాము అని భావించుము.

**ii)** క్రీస్తు మనలను ప్రేమించినట్లుగా ఒకరినొకరు ప్రేమించుకుందాం (యోహాను 13:34)
**iii)** పతి ఆలోచన క్రీస్తుకు లోబడేలా చేయాలి (2 కొరింథీ 10:5)
**iv)** అందరి యెడల దీర్ఘశాంతం గలవారమై ఉండాలి (1 థెస్స. 5:14).
**v)** మేలైన దానినే ఎల్లప్పుడు అనుసరించుము (1 థెస్స 5:14, 15).
**vi)** యొకనినొకడు ఆదరించి యొకనినొకడు క్షేమాభివృద్ధి కలుగజేయుడి (1 థెస్స 5:11).
**vii)** మీలో ప్రయాసపడుచు ప్రభువునందు మీకు పైవారై యుండి మీకు బుద్ధి చెప్పువారిని మన్ననచేసి, వారి పనిని బట్టి వారిని ప్రేమతో మిక్కిలి ఘనముగా ఎంచుడి (1 థెస్స 5:12, 13)
**viii)** ఒకనితో నొకడు సమాధానముగా ఉండుడి (1 థెస్స 5:13)
**ix)** అక్రమముగా నడుచు వారికి బుద్ధి చెప్పుడి (5:14)
**x)** ఎవడును కీడునకు ప్రతికీడు ఎవనికైనను చేయకుండ చూచుకొనుడి. . . మేలైన దానిని అనుసరించి నడుచుకొనుడి (1 థెస్స 5:15).
**xi)** ఎల్లప్పుడును సంతోషముగా ఉండుడి (5:16)
**xii)** యెడతెగక ప్రార్థన చేయుడి (5:17)
**xiii)** ప్రతి విషయమునందును కృతజ్ఞతా స్తుతులు చెల్లించుడి (5:18)
**xiv)** ఆత్మను అర్పకుడి (ఆత్మను అణచకూడదు) ఘర్షణ పడకూడదు (5:19)
**xv)** ప్రవచించుటను నిర్లక్ష్యము చేయకుడి (5:20)
**xvi)** సమస్తమును పరీక్షించుడి (5:21)
**xvii)** మేలైన దానిని చేపట్టుడి (5:22)
**xviii)** ప్రతివిధమైన కీడునకును దూరముగా ఉండుడి (5:22)
**xix)** మా కొరకు, ఒకరినొకరు ప్రార్థించుడి (5:25)
**xx)** సహోదరులందరికిని వందనములు చెప్పుడి (5:26)

ప్రశ్న: మనం తప్పక చేయవలసిన, కృషి సలపవలసిన వాటిని గురించి ప్రకటించుట తప్పా?
జవాబు: కాదు, మనం నిరంతరం క్రీస్తుకు అప్పగించుకొనుట వలన మనం చేస్తాము.
". . . సమస్తాన్ని **చేయుడి**" (ఫిలి 2:13, 14)
"నా యెడల మీ ఉపచర్యలో వున్న కొదువను తీర్చుటకై అతడు తన ప్రాణమునైనను లక్ష్యపెట్టక క్రీస్తు యొక్క **పని** నిమిత్తము చావునకు సిద్ధమై యుండెను"(ఫిలి 2:30). నేను **ఆశగలవాడనై** ప్రకటించితిని (రోమా 15:20). కిరీటము కొరకు **పోరాడాలి** (2 తిమో 2:5).

ప్రశ్న: ఆత్మలను సంపాదించాలని నాకనిపించకపోతే, దోష భారంతో, తప్పుచేస్తున్నామనే భావన ఉంటే ఏమి చేయాలి?
జవాబు: ఏదో చేయాలి అని నీకనిపిస్తే, ఇప్పుడు పడుకొనుటకు, ఫోనులో మాట్లాడుటకు, బైబిలు అధ్యయనానికి వెళ్లుటకు, ఆత్మల సంపాదనకు ఇది సమయమా అని సమీక్షించుకొనుము.
దేవుని చిత్తాన్ని చేయాలని నాకనిపించుట లేదు (ఇది పాపం, అవిధేయత)
నేను దేవునితో ఒప్పుకొనిన సహవాసాన్ని పునరుద్ధరించుకోవాలి. ఆ తరువాత ఆత్మచే నింపబడాలి. అప్పుడు నేను పరిశుద్ధాత్మ శక్తితో దేవునికి అప్పగించుకొని దేవుని చిత్తాన్ని చేయాలి.

## V1. పరిశుద్ధాత్మచే నింపబడిన తరువాత కలిగే ఫలితాలు.

యేసు క్రీస్తులో నీవు ఇలాగే ఎదుగుతూ ఉంటే, దేవుడు నీ జీవితాన్ని మార్చుతూనే ఉంటాడు.
నీ జీవితాన్ని అనుదినం పరిశుద్ధాత్ముడు నడిపిస్తూ, నియంత్రిస్తూ వుంటే;

1) నీ జీవితం ఆత్మ ఫలాన్ని అధికంగా చూపిస్తుంది. (గలతీ 5:22, 23)
2) నీ ప్రార్థన ఎక్కువ ప్రభావం కలిగి ఉంటుంది. (యాకోబు 5:16)
3) బైబిలు పట్ల నీ అవగాహన అధికమవుతుంది (2 తిమో 3:16, 17). పరిశుద్ధాత్మని బోధన తప్పు సిద్ధాంతాలకు వ్యతిరేకంగా హెచ్చరిస్తుంది
4) సాక్ష్యమిచ్చుటకు గొప్ప శక్తిని పొందుతావు (అ. కా 1:8)
5) శోధనను, పాపాన్ని ఓడించుటకు విజయవంతమైన జీవితాన్ని జీవించుటకు గొప్ప బలాన్ని పొందుతావు (1 కొరింథీ 10:13).
6) జీవిత సమస్యలకు బైబిలు సత్యాలను అన్వయించుకునేలా నడిపింపబడతావు. స్వయం కృతార్థపు సమస్యలు లేకుండా ఉంటావు.
7) కృతజ్ఞతాస్తుతులతో నీవు దేవుని ఆరాధిస్తావు. దేవునితో సహవాసం గలిగి జీవించుట ద్వారా కలిగే ఫలం అది.

ముగింపు: విశ్వాసం ద్వారానే క్రైస్తవుడు ఆత్మాపూర్ణమైన జీవితాన్ని జీవించగలడు. నీవు పరిశుద్ధాత్మచే నింపబడ్డావా?



# 24. కృపలో ఎదుగుము

"మన ప్రభువును రక్షకుడునైన యేసుక్రీస్తు అనుగ్రహించు కృపయందును జ్ఞానమందును అభివృద్ధి పొందుడి" (2 పేతురు 3:18).

ఉద్దేశము: కృపలో ఎలా ఎదగాలో, ప్రభువునందు బలవంతులుగా ఎలా ఉండాలో, వెనుకంజవేయకుండా ఎలా ఉండాలో కొన్ని సాధారణ సూచనలను యువ క్రైస్తవులకు ఇచ్చుట.

పరిచయము: క్రైస్తవునిగా ఎదగాలంటే, ఒకడు తప్పక చేయవలసినవేవనగా;

ఎ) బైబిలును అధ్యయనం చేసి, విధేయుడవు కావాలి; ప్రార్థించాలి, దేవునికి లోబడాలి, సంఘానికి హాజరవ్వాలి, ఆత్మలను సంపాదించాలి.
బి) ఆధ్యాత్మిక కృపలను, మెరుగైన క్రీస్తులాంటి జీవన శైలిని అలవరచుకోవాలి.
మన జీవితాలలో పరిశుద్ధాత్ముడు పెంపొందించాలనుకుంటున్న కొన్ని విషయాలను చూద్దాం. ఆయన స్వరాన్ని వింటున్నామో లేదో, ఆయన స్వరాన్ని అనుసరించి నడుచుకుంటున్నామో లేదో పరీక్షించుకుందాం.

## I. "కృపలో ఎదుగుట" నిర్వచించబడింది.

కృప రెండు భావాలతో వాడబడింది:

ఎ) దేవునిలో - అనర్హుడు పొందే దేవుని దయ.
బి) మానవునిలో - అది పరిశుద్ధత.
కాబట్టి, కృపలో ఎదుగుట అనగా పరిశుద్ధతలో ఎదుగుట అని అర్థం. దేవుని వలె మారుట. దేవుడు ఏ విధంగా సూత్రాలను అనుసరించి నడుచుకుంటాడో అవే సూత్రాలతో మన ప్రవర్తనను నియంత్రించుకొనుట. దేవుడు తనకు తాను మహిమ పరచుకొని, విశ్వాన్ని పరిశుద్ధతతోను, సంతోషంతోను నింపాలని ఇష్టపడుతున్నాడు. కృపలో ఎదుగుట అనగా మెల్లమెల్లగా పాపాన్ని వదలిపెట్టుట కాదు కాని, రక్షణ పొందినప్పుడే పూర్తిగా పాపాన్న విడిచిపెట్టాలి.

## II. కృపలో ఏ విధంగా ఎదగాలి!

1) రక్షింపబడి, యేసుక్రీస్తును పూర్ణ హృదయముతోను, ఆత్మతోను, బలముతో, మనస్సుతోను ప్రేమించాలి (మత్త 22:35-40).
2) తెలిసిన ప్రతి పాపాన్ని బట్టి పశ్చాత్తాపపడాలి.
3) మనమేమై ఉన్నామో, మనకేదై వున్నదో, మన కోరిక, ప్రేమ సమస్తాన్ని దేవునికి అర్పించుకోవాలి, ప్రతిష్ఠించుకోవాలి.
4) బైబిలు మరియు పరిశుద్ధాత్మ నడిపింపు ద్వారా దేవుని మార్గాలను గురించి మరింతగా తెలిసికోవాలనే ప్రగాఢమైన అభిలాషను కలిగి వుండాలి.
5) మన బాధ్యతను గురించిన నిశ్చయత మరియు దేవుని చిత్తాన్ని గురించి మనలో దినం దినం అభివృద్ధి చెందుచున్న జ్ఞానానికి తగినట్టుగా నడుచుకోవాలి (యోహాను 14:15)
6) ఆయన మనలో ఎందుకు అలా వ్యవహరిస్తున్నాడో అర్థం అయినా, కాకపోయినా దేవుని వ్యక్తిత్వంలో అధిగమవుచున్న ధైర్యంతో కూడిన నమ్మకం వలన వెలుగులోను, చీకటిలోను ఆయనను నమ్మాలి. . . (యోహాను 10:27 - గొర్రెలవలె).
7) క్రీస్తుతో వ్యక్తిగతంగా లోతైన అవగాహనను కలిగివుండాలి (యోహాను 14:21). ఆయనను ప్రేమించి, లోబడువారికి తనకు తాను ప్రత్యక్షపరచుకుంటానని క్రీస్తు వాగ్దానం చేశాడు.

8) సుళువుగా చిక్కులు పెట్టె ప్రతి పాపం విషయంలో కనిపెట్టుకొని ఉండుము (హెబ్రీ 12:1). ఒక్కసారి శోధనకు చెవియొగ్గితే, మరోసారి చెవియొగ్గుట తేలికే.

9) గర్వము - ఇతరులకంటె నీవు గొప్పవాడివని అనుకోవద్దు. "తాను నిలుచుచున్నానని తలంచుకొనువాడు పడకుండునట్లు జాగ్రత్తగా చూచుకొనవలెను" (1 కొరింథీ 10:12).

10) పనివారితో, ఇరుగుపొరుగుతో, ప్రభుత్వంతో, సంఘటనలతో కోప్పడకూడదు, ఘర్షణకు దిగకూడదు."సమస్తమైన ద్వేషము, కోపము, క్రోధము, అల్లరి, దూషణ, సకలమైన దుష్టత్వము మీరు విసర్జించుడి'' (ఎఫెసీ 4:31).

11) స్వార్థం - స్వార్థపు ఉద్దేశాలతో పనిచేయకుము. దేవుడు ఏమి కోరుకుంటున్నాడో దానిని గురించి ముందుగా ఆలోచించుము, ఆ తరువాత ఇతరులపట్ల శ్రద్ధను కనబరచుము.

12) సోమరితనం, నిద్రబోతుతనం - చేయుటకు పనే లేదన్నట్లుగా ఎంతమంది క్రైస్తవ యువకులు సోమరితనంచే పనిచేయకుండా, తప్పిపోవుచున్నారు? (సామెతలు 6:6-11).

13) ఈర్ష్య - సంపదలోను, ప్రభావంలోను, తలాంతులలోను, ప్రభువు పనిలోను ఇతరులు నీకంటె ముందుకు సాగిపోవుట నీవు చూచినప్పుడు, నీ భావాలను పరీక్షించుకొనుము, అని నీకు సంతోషాన్ని కలిగిస్తున్నాయా? ఒకవేళ బాధ కలిగిస్తే, జాగ్రత్త!

14) అపవిత్ర ఆలోచనలు: నీ కన్నులలోను, చెవులలోను, పంచేంద్రియాలలోను నిబంధన చేసికొనుము లేదా అవి శోధనలకు, పాపానికి ద్వారాలు కాగలవు. అపాయంలో వున్నట్లు నీవు కనుగొంటే, వెంటనే నీ ఆలోచనలను దారి మళ్లించి, మరో విషయాన్ని గురించి ఆలోచించుము, ఎలాగంటే లేఖనాల గురించి, ప్రజల అవసరతను గురించి, క్రీస్తు మాదిరిని గురించి.

15) ప్రార్థన, బైబిలు పఠనం లాంటి రహస్య విధులను నెరవేర్చుటలోను ఇతరులు ఏమనుకున్నా సత్యానికి విధేయత చూపుటలోను దృఢ సంకల్పంలోను, గుణ శీలంలోను చెక్కు చెదరకుండా ఉండుము (1 కొరింథీ 15:58).

16) గాయాలతో కూడ ఓపిక కలిగి వుండుట సాత్వికమా. దూషింపబడినప్పుడు, తిరిగి దూషింపకూడదు, శ్రమలకు గురైనప్పుడు బెదరింపకూడదు (1 పేతురు 2:23).

## III. కృపలో ఎదుగుతున్నాను అనుటకు ఋజువులు:

కృపలో ఎదుగుచున్నప్పుడు క్రైస్తవుడు ఎలా ఉంటాడు?

1) అది సరైనది గనుక అతడు చేస్తాడు. అంతేగాని భావాలను అనుసరించి కాదు. ఉదా: ప్రార్థించాలని అనిపించదు. కాని ఎలాగైతే చేస్తున్నాను; చర్చికి వెళ్లాలని అనిపించదు కాని ఎలాగో అలాగు వెళ్తాను.

2) దేవుని పట్ల అధికమైన ప్రేమ. దేవుని ఆజ్ఞలన్నింటి పట్ల అధికమగుచున్న వ్యక్తి. "ప్రభువా, ఏమి చేయాలని నీవు కోరుతున్నావు'' ( అ. కా 9:6)

'యెహోవా యందలి భయము జ్ఞానమునకు మూలము'' (కీర్తనలు 111:10, సామెతలు 9:10).

3) మనుష్యుల పట్ల అధిక ప్రేమ దైవత్వంలో క్రైస్తవులు ఎదుగుచున్న కొద్ది, లోకమంత దేవుని వైపు మారాలి అనే కోరిక అధికమవుతుంది. పాపంలో మనుషులు పడిపోయి వున్న భయంకరమైన పరిస్థితిని చూచి హృదయం బ్రద్దలవుతూ ఉంటుంది. (1 సమూ 17:45-47).

4) వారు అధిక దీనత్వాన్ని, తగ్గింపును కలిగి వుంటారు ( యాకోబు 4:10; 1పేతురు 5:5,6; యెష 66:2).

5) పాపాన్ని ద్వేషించుకోవడం అధికమవుతుంది. పాపంతో రాజీపడుటకు అసలు



ఇష్టముండదు."యెహోవాను ప్రేమించువారలారా, చెడు తనమును అసహ్యించుకొనుడి'' (కీర్తనలు 97:10).

